www.manatelangana.news

Mana Telangana

మన తెలంగాణ

...అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం


హైదరాబాద్ | సంపుటి 6 | సంచిక: 256 | బుధవారం | 7 మార్చి, 2018

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

పేజీలు: 12 + టాబ్లాయిడ్ | వెల రూ. 5.00

కనీస మట్టాలు కాపాడండి

- శ్రీశైలం, నాగార్జున సాగర్‌లలో కనీస నీటి మట్టాలను అతిక్రమించవద్దు
- వాటాల మేరకు నీటి విడుదల వివరాలు తెలియజేయాలి
- ఒప్పందం ప్రకారం శ్రీశైలంలో 834, సాగర్‌లో 520 అడుగులు ఉండేలా చూడాలి
- రెండు రాష్ట్రాలకు కృష్ణాబోర్డు లేఖ



మన తెలంగాణ / హైదరాబాద్ : ఈ నెల చివరి వరకు కృష్ణా జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల ఇంజినీర్ ఇన్ చీఫ్‌లకు బోర్డు సభ్య కార్యదర్శి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 2వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో జరిగిన నిర్ణయం మేరకు, రెండు రాష్ట్రాల నుంచి వ్యక్తమైన ఏకాభిప్రాయం మేరకు ఈ ఉత్తర్వులను తు.చ. తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులలో కనీస నీటిమట్టం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటూనే ఆ ప్రాజెక్టుల నుంచి ఆయా రాష్ట్రాల అవసరాలకు విడుదలవుతున్న, చేరుతున్న నీటి వివరాలను తప్పకుండా బోర్డుకు పంపించాలని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల తరువాయి 11లో

ఐదు కిలోల నగల భారీ చోరీ

- హైదరాబాద్ చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధి పేట్లబురుజులో బంగారు నగల తయారీ కేంద్రంలోకి చొరబడిన 12 మంది దొంగలు
- తుపాకులు గురిపెట్టి 21 మంది పనివారిని, మరొకరిని బంధించి మిట్టమధ్యాహ్నం 12 గంటలకు చోరీ
- సిసి కెమెరాలను కూడా తీసుకువెళ్లిన దుండగులు

మన తెలంగాణ/ చార్మినార్: సాయుధ పోలీసుల (సిఎఆర్) ప్రధాన కార్యాలయానికి కూతవేటు దూరంలో ముఖానికి ముసుగు వేసుకొని వచ్చిన 12 మంది అగంతకులు బంగారు నగల తయారీ కేంద్రంలోకి చొరబడి కత్తులు, తుపాకులతో బెదిరించి ఐదు కిలలో బంగారు నగలను దోచుకొని వెళ్ళారు. ఈ ఘటన చార్మినార్ పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం తీవ్ర కలకలం రేపింది. బాధితుల, పోలీసుల కథనం ప్రకారం... బెంగాల్‌కు చెందిన సాహెబ్‌దాస్, దీపాంకర్, వారి బంధువులు, ఇరువురు కలిసి గత కొన్నేళ్లుగా పేట్లబుర్జు షేక్ అలీ తబేలా ప్రాంతంలోని ఒక ఇంట్లో బంగారు నగల తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. పై అంతస్థులలో నివాసముంటూ కింద ఉన్న గదులలో నగల తయారీ కేంద్రం కొనసాగిస్తున్నారు. కాగా, మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో సుమారు 12 మంది అగంతకులు ముఖానికి ముసుగు ధరించి నగల తయారీ కేంద్రంలోకి చొరబడ్డారు. ఆ సమయంలో తరువాయి 11లో





నగల తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పోలీసులు, ఘటన గురించి వివరిస్తున్న కార్మికుడు

హస్తిన వ్యూహం

- ఢిల్లీకి సీనియర్లు
- రాష్ట్రానికి యువ రక్తం
- జాతీయ ఫ్రంట్ నేపథ్యంలో టిఆర్ఎస్ ప్లాన్
- 'కేంద్రానికి కెసిఆర్, రాష్ట్రానికి కెటిఆర్'!

మన తెలంగాణ / హైదరాబాద్ : జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేయాలని భావిస్తున్న సిఎం కెసిఆర్ దానికి తగినట్లుగానే పార్టీని బలోపేతం చేయడంపై కూడా దృష్టి సారించారు. బలమైన ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఆవిర్భవించడానికి వేస్తున్న అడుగులు విజయవంతం కావడంతో పాటు రాష్ట్రంలోని ఒక్క లోక్‌సభ స్థానాన్ని కూడా చేజార్చుకోకుండా అన్నింటినీ గెల్చుకునే వ్యూహరచనలో నిమగ్నమయ్యారు. గత ఏడాది కాలంగా ఒక్కటి మినహా మిగిలిన 16 లోక్‌సభ స్థానాలూ టిఆర్ఎస్‌వేనని చెబుతూ వస్తున్న కెసిఆర్ రాజకీయ పరిణామాలు ఏ రూపు తీసుకున్నా గెలుపు మాత్రం తథ్యమనే ప్రాతిపదికగా రానున్న ఎన్నికల్లో టిక్కెట్లపై కూడా ఇప్పటికే ఒక అంచనాకు వచ్చినట్లు తెలిసింది. కచ్చితమైన విజయం అని నమ్మకం కలిగిన సీనియర్ నేతలందరినీ ఈసారి లోక్‌సభ బరిలో పెట్టి యువకులను, వారసులను అసెంబ్లీకి పంపాలని భావిస్తున్నట్లు తెలిసింది. గత ఎన్నికల్లో తెలంగాణ సెంటిమెంట్‌తో అప్పుడే రాజకీయాల్లోకి వచ్చినవారు ఎంపిలుగా గెలిచినప్పటికీ ఈసారి మాత్రం వారిని కొనసాగించడానికి బదులు సీనియర్లను నిలబెట్టాలనుకుంటున్నారు. జాతీయ రాజకీయాల్లో తరువాయి 11లో



రైతు బాంధవుడు కెసిఆర్



- నాలుగేళ్లలోనే హామీలు అన్నీ అమలు
- కోదాడ నుంచి టిఆర్ఎస్ జైత్రయాత్ర
- బస్సుయాత్ర పేరుతో మోసం చేసేందుకు వస్తున్నారు : కోదాడలో మంత్రి కెటిఆర్

మన తెలంగాణ/ కోదాడ : పేదలు, రైతుల కన్నీళ్ళు తూడ్చటమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే అగ్రభాగాన నిలిచి ప్రజల అభివృద్ధికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కృషి చేస్తున్నారని రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖమంత్రి కెటి రామారావు తరువాయి 11లో

షిల్లాంగ్ లోయలో పడ్డ హైదరాబాద్ వాసుల కారు

3లో

- బ్యాంకు మేనేజరు, ముగ్గురు ఇంజినీరింగ్ విద్యార్థులు దుర్మరణం



ప్రతిపక్షాలకు 13న సోనియా విందు

- బిజెపి వ్యతిరేక పార్టీలన్నింటినీ ఏకం చేసే వ్యూహం
- మమత, తదితర ప్రముఖులు హాజరయ్యే అవకాశం

10లో

ప్రియురాలి హత్య, పూడ్చివేత

11

యాదాద్రి జిల్లా భుజులాపురంలో ఘాతుకం

గుజరాత్‌లో ట్రక్కు ప్రమాదం


10

30 మంది దుర్మరణం

కుంచెపోటు



అక్కడ విగ్రహం కూల్చినంత తేలిక కాదేమో ఇక్కడి నుంచి తొలగించటం!





విద్యాహక్కు చట్టం అమలు తీరుపై హైకోర్టు ఆగ్రహం



మన తెలంగాణ/ హైదరాబాద్: పేద విద్యార్థులకు కూడా ప్రైవేటు పాఠశాలల్లో విద్య అందించాలన్న ప్రధాన లక్ష్యంతో రూపొందించిన విద్యాహక్కు చట్ట నిబంధనను తెలంగాణ, ఎపిల్లో అమలు పర్చకపోవడంపై హైకోర్టు మండిపడింది. చట్టాన్ని ఎందుకు అమలు చేయలేకపోయారో వివరణ ఇవ్వాలని ఎపి/టిఎస్ ప్రభుత్వాలను తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథన్, న్యాయమూర్తి కె.విజయలక్ష్మి లతో కూడిన డివిజన్ బెంచ్ నోటీసులు జారీ చేసింది. రెండు రాష్ట్రాల విద్యా శాఖ కార్యదర్శులు/కమిషనర్లు, కేంద్ర మానవ వనరుల శాఖ కార్యదర్శిలకు బెంచ్ మంగళవారం నోటీసులిచ్చింది. విద్యా హక్కు చట్టం అమలు చేయడం లేదని న్యాయశాస్త్ర విద్యార్థి తాండవ యోగేష్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని బెంచ్ విచారించింది. ఈ చట్టం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వనపర్తి జిల్లా ఆత్మకూరు నుంచి నుంచి తిప్పారెడ్డి రాసిన లేఖను కూడా హైకోర్టు పిల్‌గా పరిగణించి రెండు వ్యాజ్యాలపై బెంచ్ విచారణ చేపట్టింది. విద్యా హక్కు చట్టం వచ్చి పదేళ్లు అయినా నేటికి అమలు ఎందుకు చేయడం లేదని బెంచ్ ఎపి, తెలంగాణలను బెంచ్ ఆదేశించింది. ప్రైవేటు బడుల్లో పేదలకు 25 శాతం సీట్లు ఇవ్వాలనే చట్ట నిబంధన అమలు జరగడం లేదు. ప్రైవేటు పాఠశాలల్లో వసూలు చేసే ఫీజులుపూర్తి వివరాలేవీ కూడా విద్యాధికారి దగ్గర పొందుపర్చలేదు.

రైతు బీమా@ 500కోట్లు

- రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా
- ప్రభుత్వానికి బడ్జెట్ ప్రతిపాదన పంపిన వ్యవసాయ శాఖ



మన తెలంగాణ/హైదరాబాద్ : రానున్న ఆర్థిక సంవత్సరం నుంచి రైతులకు బీమా పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ బడ్జెట్‌లో రూ.500 కోట్లు ప్రతిపాదించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ ఆర్థికశాఖకు తుది ప్రతిపాదనలు పంపింది. రైతులు అనారోగ్యానికి గురైనా, అకాలమరణం చెందినా రూ. 5 లక్షల వరకు వ్యక్తిగత ప్రమాద బీమా వర్తించే విధంగా రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. ఇటీవల కరీంనగర్‌లో జరిగిన రైతు సమన్వయ సమితుల ప్రాంతీయ అవగాహన సదస్సులో ప్రతి రైతుకు బీమా పథకాన్ని వర్తింపజేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులు బడ్జెట్‌లో కేటాయింపులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది. భూ రికార్డుల ప్రక్షాళనలో తేలిన వివరాల ఆధారంగా రాష్ట్రంలోని 72 లక్షల మందికి పైగా రైతులకు బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించనుంది. ప్రస్తుతం రూ. 500 కోట్లు ప్రతిపాదించినప్పటికీ ఏమైనా ఎక్కువైతే ఇతర సర్దుబాట్ల ద్వారాఆ మొత్తాన్ని చెల్లించనున్నట్లు సచివాలయ వర్గాలు పేర్కొన్నాయి. రైతు బీమా పథకాన్ని రైతు సమన్వయ సమితుల ఆధ్వర్యంలో చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలను రూపొందించనుంది. అయితే ఇప్పటికే కేంద్రం పంటల బీమాలో భాగంగా యూనిఫైడ్ ప్యాకెజ్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను అమలు చేస్తోంది. దీనిద్వారా రైతులకు పంటల బీమాతో పాటు, వ్యక్తిగత ప్రమాద బీమా, వ్యవసాయ యంత్రాల బీమా కూడా వర్తిస్తోంది. కేంద్రం రైతు బీమాకు కొంత మొత్తం చెల్లిస్తోందని, దానికి దీనిని అనుసంధానించనున్నట్లు ఆ శాఖవర్గాలు తెలిపాయి.

మొత్తం రూ.15 వేల కోట్లు ?: వ్యవసాయ శాఖ మొత్తంగా రూ. 15 వేల కోట్ల వరకు కేటాయింపుల ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది. ఇందులో పెట్టుబడి పథకంకు అధిక మొత్తంలో కేటాయింపులు ఉన్నాయి. కేంద్రం ప్రభుత్వం నుంచి రూ. 775 కోట్లు కేటాయింపులు రానున్నాయి. వడ్డీ లేని, పావలా వడ్డీ రుణాలకు రూ. 500 కోట్లు, పంటల బీమాకు రూ. 210 కోట్లు, రైతు వేదికల నిర్మాణానికి రూ.200 కోట్లు, యాంత్రీకరణకు రూ. 500 కోట్లు ఇతరములు ఉన్నాయి.

రైతు ఆత్మహత్యాలకు పరిహారం ఎత్తివేత?

రైతు బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకోస్తే ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించేది ఉండదని అధికారవర్గా లు సూచనప్రాయంగా పేర్కొన్నాయి. ప్రభుత్వమే బీమా ప్రీమియం మొత్తం చెల్లిస్తున్నందున ఏదైనా ప్రమాదం వస్తే పరిహారం కూడా అంతేస్థాయిలో ఇప్పించే విధంగా రైతు బీమా అమలు ఉండనున్నందున ఈ నిర్ణయం తీసుకునే యోచనలో ఉందని తెలిసింది.



లైఫ్ సైన్సెస్ రంగం మరింత వృద్ధి

- విజన్ 2030 పేరుతో ప్రణాళిక : మంత్రి కెటిఆర్

మన తెలంగాణ/హైదరాబాద్ : తెలంగాణను జీవశాస్త్ర (లైఫ్ సైన్సెస్) రంగంలో మరింత ముందుకు తీసుకుపోతామని మంత్రి కె.టి. రామారావు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ రంగంలో విజన్ 2030 పేరుతో ఒక ప్రణాళికను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ అడ్వయిజరీ కమిటీతో మంగళవారం హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో ఈ మేరకు కెటిఆర్ సమావేశమయ్యారు.కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్రానికి ఈ రంగంలో ఉన్న అవకాశాలు, అభివృద్ధిపై మంత్రికి వివరాలు అందించారు. అంతర్జాతీయస్థాయిలో ఉన్న ఇక్కడి మౌలిక వసతులు పరిశ్రమకు మరింత వృద్ధిని అందిస్తాయన్నారు. ఈ నేపథ్యంలో పరిశ్రమ కోసం ఉండాల్సిన విజన్‌పై కెటిఆర్‌తో వారు చర్చించారు. లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత వృద్ధి సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపైన మంత్రితో చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం ఫార్మా రంగాన్ని ఒక ప్రాధాన్యత రంగంగా ఎంచుకుని పరిశ్రమ వృద్ధికి అనేక ప్రణాళికలు రచిస్తున్నదని మంత్రి వారికి తెలిపారు. ముఖ్యంగా ఈ అంశంలో హైదరాబాద్ ఫార్మాసిటి ఒకమైలు రాయిగా నిలుస్తుందన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలోని పరిశోధనలకు ఊతం ఇచ్చేందుకు టి హబ్ లాంటి ఇంక్యుబేటర్‌ను జీనోమ్ వ్యాలీలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఫార్మా కంపెనీలు విద్యాసంస్థలు, సిసిఎంబి వంటి పరిశోధన సంస్థల మధ్య మరింత సమన్వయాన్ని పెంచేందుకు రిచ్ ప్రయత్నిస్తుందన్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగంలో పరిశోధనలు చేసే స్టార్ట్ అప్స్‌లకు ప్రోత్సాహం అందించేందుకు ఒక ఫండ్ ఏర్పాటు చేస్తామన్నారు.

రానున్న బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనున్నట్లు అడ్వయిజరీ కమిటికీ కెటిఆర్ తెలిపారు. లైఫ్ సైన్సెస్ రంగంలోని కంపెనీల భాగస్వామ్యంతో పాఠశాల స్థాయి నుంచే నైపుణ్య శిక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఫార్మా రంగంలో మరిన్ని పెట్టుబడులు వచ్చేలా ప్రభుత్వం ఒక ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బాడీని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ నెలలోనే హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా సదస్సులో రాష్ట్ర లైఫ్ సైన్సెస్ రంగాన్ని ఎలా అభివృద్ధి పరచాలనే అంశంపైన జరిగిన చర్చలు, సలహాల మేరకు మంగళవారం ఈ సమావేశంలో చర్చించినట్లు కెటిఆర్ వెల్లడించారు. రానున్న సంవత్సరాల్లో తెలంగాణ లైఫ్ సైన్సెస్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంతో పాటు అంతర్జాతీయ కంపెనీలను రాష్ట్రానికి వచ్చేలా చూస్తామన్నారు.

థర్డ్ ఫ్రంట్ ఓ డ్రామా




- బిజెపితో కేసిఆర్ కుమ్మక్కు
- 2019లో కాంగ్రెస్‌దే అధికారం : పిసిసి చీఫ్ ఉత్తమ్

మన తెలంగాణ/నిర్మల్: రాబోయే 2019 ఎన్నికల్లో టిఆర్‌ఎస్ ఓడిపోతుందనే భయంతో కెసిఆర్ థర్డ్ ఫ్రంట్ డ్రామా మొదలు పెట్టాడని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉత్తం కుమార్‌రెడ్డి ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర మంగళవారం నిర్మల్‌కు చేరింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలను వాస్తవ విషయాల నుండి పక్కతోవ పట్టించి రాజకీయ లబ్ది పొందేందుకే కొత్తగా ఢిల్లీ రాజకీయాలను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఏ ఒక్క పార్టీ కూడా ఆయన బూటకపు ఫ్రంట్‌కు మద్దతు ఇవ్వకపోయినప్పటికీ తప్పుడు ప్రకటన చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి అభూత ప్రకటనలకు కొన్ని ప్రధాన పత్రికలు సహకరించడం శోచనీయమన్నారు. పత్రికలు, ఛానళ్ళు తప్పుడు వార్తలు అందిస్తుండడం బాధాకరమన్నారు. జాతీయ పత్రికలు భిన్నంగా రాస్తున్నప్పటికీ రాష్ట్రంలోని పత్రికలు మాత్రం కేసీఆర్ తప్పుడు ప్రకటనలకు మద్దతునిచ్చే రీతిలో రాయడం బాధిస్తోందన్నారు. కాగా కెసిఆర్, మోడీతోను, బిజెపితోనూ అంతర్గతంగా కుమ్మక్కయ్యారని, రహస్య అవగాహన మేరకే కొత్త డ్రామా తెరపైకి తెచ్చాడని మండిపడ్డారు. 2019లో జరిగే ఎన్నికల్లో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌దే విజయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తామని హామీనిచ్చారు. నిరుద్యోగులకు 3వేల రూపాయల చొప్పున భృతి అందిస్తామన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని అమలుచేస్తామని ప్రకటించారు. అలాగే నష్టపోయిన పంటలకు భీమా ప్రీమియంను సైతం ప్రభుత్వం చెల్లించే విధంగా నిర్ణయం తీసుకుంటామన్నారు.

ఆకట్టుకున్న రేవంత్‌రెడ్డి ప్రసంగం : బహిరంగసభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యులందరినీ ఆనందపర్చడమే కెసిఆర్ ఎజెండాగా మారిందని ధ్వజమెత్తారు. రాజ్యసభ సీటును తోడల్లుడు కొడుకు సంతోష్‌రావుకు కట్టబెట్టి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరుల కుటుంబాలను కించపర్చారని మండిపడ్డారు. టిపిసిసి అధ్యక్షులు ఉత్తం కుమార్‌రెడ్డి, జానారెడ్డి, షబ్బీర్‌అలీ,సబితా ఇంద్రారెడ్డి, వీహెచ్ హన్మంత్‌రావు,శ్రీధర్ బాబు, దానం నాగేందర్,మల్లు రవి,అజారుద్దీన్, ఆకుల లలిత, రాంమోహన్‌రెడ్డి, రాంచదందర్‌రెడ్డి, బలరాం నాయక్, భార్గవ్‌దేశ్‌పాండే, ఆత్రం సక్కు, హరినాయక్,అనిల్‌జాద్,రాంరావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రలో కనిపించని కుంటియా



మన తెలంగాణ/హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బస్సు యాత్రలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ డాక్టర్ రామచంద్ర కుంటియా కనిపించకపోవడంపై ఆ పార్టీ నాయకుల్లోచర్చనీయాంశంగా మారింది. ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమైన చేవెళ్ళలో, మరుసటి రోజు జరిగిన యాత్రలో తప్ప ఆయన ఆ తరువాత పాల్గొనలేదు. తొలిరోజునే ఆయనను వేదిక మీదకు ఆహ్వానించినప్పుడు పైన కూర్చున్న నాయకుల్లో ఒక్కరు కూడా లేచి కుర్చీ ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలిసింది. వెంటనే వేదిక దిగి కింద ఉన్న మీడియా గ్యాలరీలో కూర్చున్నారు. తరువాత నాయకులు వచ్చి బతిమిలాడి పైకి తీసుకువెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. తరువాత కూడా తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో చిన్నబుచ్చుకున్నట్లు తెలిసింది.. బస్సు యాత్ర ప్రారంభమైన మరుసటి రోజు జరిగిన సభలో మాట్లాడి వెంటనే ఢిల్లీకి వెనుదిరిగి వెళ్ళిపోయారు. అయితే, ఇటీవల సిడబ్ల్యుసి రద్దు చేసిన వేసిన స్టీరింగ్ కమిటీలో సభ్యులుగా నియమితులైనందునే కుంటియా యాత్ర నుండి మధ్యలో ఢిల్లీకి వెళ్ళాల్సి వచ్చిందని పిసిసి వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 16 నుండి ఢిల్లీలో జరిగే ఎఐసిసి ప్లీనరీ సందర్భంగా వేసిన డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యుడుగా కూడా ఉన్నందున యాత్రలో పాల్గొనలేకపోతున్నారని పేర్కొన్నారు. వాస్తవానికి కుంటియా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల బస్సు యాత్రలో పాల్గొంటారని గతంలో ప్రకటించారు. యాత్ర ఖరారయ్యే నాటికే ఎఐసిసి ప్లీనరీ ఉంటుందని కూడా తెలుసు. కుంటియా రాకపోవడానికి కారణం అది కాదని, నాయకుల తీరు పట్ల మనస్థాపం చెందడమే కారణమని కొందరు నాయకులు చెబుతున్నారు.



నిఘా నీడలో పది పరీక్షలు

- రాష్ట్రవ్యాప్తంగా 431 కేంద్రాలలో సిసి కెమెరాలు
- రికార్డింగ్ పుటేజిని స్టోర్ చేయాలంటూ ఆదేశాలు

మనతెలంగాణ/హైదరాబాద్: పదవ తరగతి పరీక్షలు సిసి కెమెరాల నిఘాలో జరుగనున్నాయి. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ సారి రాష్ట్రవ్యాప్తంగా 431 పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటవుతున్నాయి. 2015–16 విద్యాసంవత్సరంలో విద్యాశాఖ అధికారులు ప్రయోగాత్మకంగా 15 కేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయగా, 2016–17 విద్యాసంవత్సరంలో 330 కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. మరో రెండేళ్లలో అన్ని పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

రికార్డింగ్ పుటేజ్ స్టోర్ చేయాల్సిందే : సిసి కెమెరాలు ఉన్న 431 పరీక్షా కేంద్రాలలో పరీక్షల నిర్వహణ దృశ్యాలు రికార్డ్ చేయడంతోపాటు వాటిని హార్ట్ డిస్కలలో స్టోర్ చేయాలని ప్రభుత్వం పరీక్షల విభాగం సంచాలకులుల బి.సుధాకర్, జిల్లా విద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఈ దృశ్యాలను స్టోర్ చేయాలని తెలిపారు. అవసరమైతే ఆ దృశ్యాలను న్యాయస్థానానికి సమర్పించాల్సి ఉంటుందని, కాబట్టి డిఇఒలు సిసి కెమెరాల రికార్డింగ్ స్టోరేజ్‌పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. మార్చి 15 నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,542 పరీక్షా కేంద్రాలలో 5,38,867 మంది విద్యార్థులు పరీక్షలకు రాయనున్నారు.

యూనిఫాంతో రావొద్దు : పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు యూనిఫాం లేకుండా పరీక్షలకు హాజరుకావాలి. యూనిఫాంతో వచ్చే విద్యార్థులను పరీక్షకు అనుమతించరు. అలాగే ఈ సారి నుంచి పదవ తరగతి పరీక్షల్లో సైతం 'నిమిషం' నిబంధనను అమలు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తే ఈ సారి నుంచే అమలులోకి వస్తుంది.

భారతీయ జూటా పార్టీ : కర్నె

మన తెలంగాణ/ హైదరాబాద్ : ఇచ్చిన హామీలకు ఎగనామం పెడుతున్న బిజెపి భారతీయ జూటా పార్టీగా మారిపోయిందని టిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కర్నె ప్రభాకర్ అన్నారు. టిఆర్‌ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాగా పనిచేస్తున్న బిజెపియేతర సిఎంలను బిజెపి బ్లాక్ మెయిల్ చేస్తోందని,ఆ రాజకీయాలు తెలంగాణ ముందు పనిచేయవన్నారు. మోడీ అచ్చే దిన్ అన్నారని, కానీ దేశానికి రాష్ట్రానికి చచ్చేదిన్ వచ్చాయని ఎద్దేవా చేశారు.ఫెడరల్ స్ఫూర్తిని మోడీ మంటగలిపారన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన వాటా పై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. బిజెపి క్షుద్ర రాజకీయాలు తెలంగాణలో నడవవన్నారు. అమిత్ షానే స్వయంగా అబద్దాలు చెప్పిన తీరును కెసిఆర్ ఇప్పటికే ఎండగట్టారని, అలాంటిది ప్రధాని మోడీ ని ఏదో అన్నట్టుగా బిజెపి చిల్లర రాజకీయం చేస్తోందన్నారు. గత నెల 26న కెసిఆర్ కరీంనగర్‌లో మాట్లాడితే పది రోజుల తర్వాత బిజెపి నేతలకు మెలకువ వచ్చి ప్రగతి భవన్ ముట్టడికి బయలుదేరి చిల్లర చేష్టలు చేశారని ఆరోపించారు.



జాతీయ ఐక్య కూటమి ఏర్పాటును స్వాగతిస్తున్నాం

మన తెలంగాణ/హైదరాబాద్ : ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో జాతీయ ఐక్య కూటమి ఏర్పాటును స్వాగతిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ జి.దేవిప్రసాద్‌రావు పేర్కొన్నారు. ఏడు దశాబ్దాలుగా దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్, బిజెపి పార్టీలు దేశ ప్రజల ఆంకాంక్షలకు అనుగుణంగా పని చేయడంలో విఫలం చెందాయన్నారు. రాజ్యాంగం కల్పించిన కనీస హామీలను కూడా అమలు చేయలేదన్నారు. గ్రామాలలో త్రాగునీరు, విద్యుత్, రవాణా లాంటి కనీస సౌకర్యాలు కలిగిచడంలో రెండు జాతీయ పార్టీలు విఫలం చెదడం వల్లనే కెసిఆర్ దేశ రాజకీయల వైపు దృష్టి సారించాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రాల అధికారాలను హస్తగతం చేసుకుని ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాలలో తన ఆధిపత్యాన్ని విస్తరింపచేయడానికి చేస్తున్న కుట్రల వల్ల అన్ని రాష్ట్రాలలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బిజెపి జాతీయ పార్టీలకు ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటు కోసం కెసిఆర్ అన్ని వర్గాలతో చర్చించారని, వారి నుంచి మంచి స్పందన కూడా వచ్చిందన్నారు. కెసిఆర్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని పేర్కొన్నారు. దేశ ప్రజల సమస్యల పరిష్కారంలో తెలంగాణ నాయకత్వం అగ్రభాగాన నలిబడడం అభినందనీయమన్నారు.

అమిత్‌షాతో లక్ష్మణ్, కిషన్‌రెడ్డి భేటీ

మన తెలంగాణ/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్‌షా ఢిల్లీలో మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, బిజెఎల్‌పి నేత జి. కిషన్ రెడ్డిలతో భేటీ అయ్యి వివరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవల ప్రధానిపై చేసిన వ్యాఖ్యలు, థర్డ్‌ఫ్రంట్ ఆలోచనలు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిసింది. కెసిఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై బిజెపి శ్రేణులు రాష్ట్రంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు, పార్టీ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించినట్లు సమాచారం. అయితే పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, త్వరలోనే రాష్ట్రంలో అమిత్‌షా పర్యటన తదితర అంశాలపై చర్చ జరిగినట్లు తెలిసింది.

కురమలకు కూడా సబ్సిడీ గొర్రెలు!



మన తెలంగాణ/హైదరాబాద్:తమ స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్వాల జిల్లాకు చెందిన కురుమ కులస్తులు మంగళవారం సచివాలయానికి తరలివచ్చి మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్, జూపల్లి కృష్ణారావులను కలసి తెలంగాణ ప్రభుత్వం గొల్ల, కురుమలకు సబ్సిడీపై అందజేస్తున్న గొర్రెలను తమకు కూడా ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం గొర్రెలను అందజేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ తాము కాంగ్రెస్ నాయకుల మాటలను విని గొర్రెలను తీసుకునేందుకు ఆసక్తి చూపలేదని, తమ తప్పిదాన్ని మన్నించి గొర్రెలను పంపిణీ చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కురువ కులస్తులకి గొర్రెలను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. గొర్రెల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇస్తామని ప్రకటించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసగిస్తున్నారన్నారు. బస్సు యాత్ర పేరుతో కాంగ్రెస్ కొత్త డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు.

పాత కేసులను తోడుతున్న సిఐడి



మన తెలంగాణ/హైదరాబాద్: సిఐడి విభాగంలో బడా కేసులను పక్కకు పెట్టడంపై ' మన తెలంగాణ' దిన పత్రికలో ఇటీవల 'సిఐడి'సిక్'' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి పోలీసు శాఖ స్పందించింది. డిజిపి మహేందర్‌రెడ్డి ఆదేశాల మేర కు సిఐడి విభాగంలో పేరుకుపోయిన బడా కేసులను తిరిగదోడేపనిలో అధికారులు నిమగ్నమై ఉన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కుంభకోణంపై 2014లో నమోదైన కేసుపై మరిన్ని వివరాలు కావాలంటూ సిఐడి అధికారులు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు లేఖలు రాశారు. కేసు నమోదు సమయంలో హడావిడి చేసిన సిఐడి అధికారులు ఆ తరువాత కేసు దర్యాప్తుపై దృష్టి సారించలేదు. దీంతో పాటు తెలంగాణ ఎంసెంట్ పరీక్ష పత్రం లీకేజీ, ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్‌ఎఫ్) కుంభకోణం, ఆరోగ్య శ్రీ కుంభకోణం, కమర్షియల్ ట్యాక్స్ కుంభకోణం లాంటి కేసులలో కూడా మొదట్లో హడావిడి చేసిన సిఐడి అధికారులు ఆ తరువాత చేతులు దులుపేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఇలాంటి కుంభకోణాల కేసులో సిఐడి అధికారులు ఏళ్లకుఏళ్లుగా దర్యాప్తు చేయకుండా ఉండిపోయారు. ఈ అంశాన్ని మన తెలంగాణ పత్రిక ''సిఐడి సిక్'' అనే శీర్షికతో ప్రచురించింది. దీంతో పోలీసు ఉన్నతాధికారులు కదిలారు. సిఐడిలో పెండింగ్‌లో ఉన్న బడా కేసుల ఫైళ్లను డిజిపి తెప్పించుకుని వాటి దర్యాప్తు తీరుతెన్నులను సిఐడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే ముందుగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జరిగిన వందలాది కోట్ల రూపాయల కుంభకోణంపై సిఐడి అధికారులు తిరిగి దృష్టి సారించారు. ఈ కేసులో నిందితులను గుర్తించి అరెస్టులు చేసేందుకు సిఐడి పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు అందించాలంటూ సిఐడి అధికారులు మంగళవారం విజిలెన్స్ అధికారులను కోరారు. వారం రోజుల్లో ఈ కుంభకోణానికి సంబంధించిన పూర్తి వివరాలు, సాక్ష్యాలను విజిలెన్స్ అధికారులు సిఐడి అధికారులకు అందించే అవకాశాలు ఉన్నాయి. వారి నివేదిక అందిన వెంటనే సిఐడి పోలీసులు అరెస్టుల పర్వం మొదలు పెడుతారని తెలుస్తుంది.

రెటినా వ్యాధులపై అవగాహన

మన తెలంగాణ/ హైదరాబాద్: దేశంలో దీర్ఘకాలిక అంధత్వానికి రేటినా వ్యాధులే కారణమని భారత విటిరో రెటినా సొసైటి స్పష్టం చేసింది. ఈ విషయాన్ని దేశంలోని రెటినాలజిస్టులే వెల్లడించారని సొసైటీ ప్రతినిధులు డాక్టర్ రాజా నారాయణ్, డాక్టర్ రాజారెడ్డిలు వెల్లడించారు. మంగళవారం నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రెటినా వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల ఎక్కువ మంది చూపును కోల్పోతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశంలో ప్రజలకు కంటి వ్యాధులు, దాని దుష్పరిణాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం నింపాల్సి ఉందన్నారు. ఇందు కోసం తమ సంస్థ ప్రత్యేకమైన కృషి చేస్తుందని చెప్పారు. వయస్సు సంబంధిత మచ్చల క్షిణత (ఏజ్ రిలేటెడ్ మాక్యూలర్ డిజనరేషన్ ఎఎండి) వల్ల ప్రపంచంలో 7.8 శాతం అంధత్వానికి కారణమవుతుందన్నారు. మధుమోహం వాపుతో కూడిన మచ్చల (డయాబెటిక్ మాక్యూలర్ ఎడెమో డిఎంఇ) వల్ల చూపు కోల్పోవడం చాలా సాధారణమన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై పారిశ్రామికవేత్తలతో సమావేశం

మన తెలంగాణ/హైదరాబాద్: వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సాహించేందుకు పారిశ్రామికవేత్తాలతో సమావేశం కావాలని నిర్ణయించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపై క్యాబినెట్ సబ్ కమిటి మంగళవారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సందర్భంగా ఆగ్రో ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు విధివిధానాలపై చర్చించారు. అనంతరం మంత్రి పోచారం మీడియాతో మాట్లాడుతూ ప్రాంతాలకు అనుగుణంగా పండే పంటల విస్తీర్ణం, ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిశ్రమలు, నూతనంగా అవసరమయ్యే పరిశ్రమలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి. పార్థసారధి జిల్లాల వారిగా పంటల బై ప్రొడకట్స్‌పై కూడా సమాచారం సేకరిస్తారన్నారు. పండించిన పంటకు మంచి ధర వచ్చే విధంగా ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్స్‌తో ఇతర ప్రాంతాలకు, దేశాలకు ఎగుమతులు చేసి రైతులకు మంచి ధరలు వచ్చే విధంగా విధానాలను రూపొందిస్తామన్నారు. ఈ నెల 15వ తేదీన మరోసారి సమావేశమై విధి విధానాలు ఖరారు చేసి సిఎం కెసిఆర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు చెప్పారు.

'ఫ్రంట్'కు సమన్వయ కమిటీ

- సాయంగా 'వ్యూహాత్మక' విభాగం
- సమర్థులకే కమిటీలో చోటు
- బడ్జెట్ సమావేశాలనంతరం కార్యాచరణ



మన తెలంగాణ /హైదరాబాద్ : జాతీయ రాజకీయాలపై దృష్టి సారించిన సిఎం కెసిఆర్ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల అనంతరం కార్యాచరణను ముమ్మరం చేయనున్నారు. ఇప్పటికే వివిధ ప్రాంతీయ పార్టీలతో ఫోన్‌ల ద్వారా సంప్రదింపులు జరుపుతుండగా త్వరలోనే ఆయా రంగాల నిపుణులు, పదవీ విరమణ చేసిన అధికారులు, సంఘాల ప్రతినిధులు తదితరులతో ముఖాముఖి చర్చలు జరపనున్నారు. ఇందుకోసం పన్నెండు మంది లేదా పదిహేను మందితో ఒక సమన్వయ కమిటీని, దానికి సహాయకారిగా ఉండేందుకు 'థర్డ్‌పార్టీ వ్యూహాత్మక విభాగం' సేవలను కూడా వినియోగించుకోనున్నట్లు తెలిసింది. రాజకీయాలపై తగిన అనుభవం ఉన్న, సన్నిహితంగా ఉండే విశ్వాసపాత్రులకు సమన్వయ కమిటీలో స్థానం కల్పించనున్నారు. అప్పజెప్పిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలిగే సామర్థ్యం ఉన్నవారికి ఈ కమిటీలో చోటు కల్పించాలని భావిస్తున్నారు. ఈ కమిటీలోని ప్రతి ఒక్కరికీ ఒక్కో రకమైన బాధ్యత ఉంటుంది. ఆర్థిక లావాదేవీలు, సభలు సమావేశాలకు రవాణా ఏర్పాట్లు, స్థానికంగా బహిరంగసభల నిర్వహణ, మీడియా సంస్థలతో సమన్వయం, వివిధ ప్రాంతీయ పార్టీల నేతలతో సంబంధాలను ఏర్పాటు చేయడం... ఇలా ఒక్కో సభ్యుడికి ఒక్కో రకమైన బాధ్యత ఉంటుంది. 'ఫ్రంట్ కార్యాచరణలో భాగంగా ఏదేని నగరంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయాలనుకున్నా, ఆ రాష్ట్రానికి చెందిన పార్టీల నేతలతో సమావేశాలు నిర్వహించాలనుకున్నా ఈ సమన్వయ సమితికి సహాయకారిగా ఒక థర్డ్ పార్టీ ఏజెన్సీని కూడా నియమించుకోనున్నారు. షెడ్యూలు ప్రకారం నిర్దిష్టంగా ఒక నగరంలో జరిగే పార్టీ నేతల సమావేశానికి వారం పది రోజుల ముందే ఈ థర్డ్ పార్టీ ఏజెన్సీ అక్కడకు చేరుకుని ఆ పార్టీల నేతలను సంప్రదించి కెసిఆర్ సమావేశం గురించి వివరించి సమయాన్ని ఖరారు చేస్తుంది. పార్టీలో ప్రోటోకాల్ ప్రకారం ఎవరెవరితో సంప్రదింపులు జరపాలనే అంశం మొదలు సమావేశానికి తగిన ప్రాతిపదిక వరకు ఈ ఏజెన్సీ ముందస్తు ఏర్పాట్లు చేస్తుంది. దీనికి తోడు ఒక్కో రాష్ట్రంలో నిర్దిష్టంగా ఉండే ప్రత్యేకతలు, వివాదాలు, సమస్యలు తదితరాలపై కూడా తగిన సమాచారాన్ని సమన్వయ కమిటీకి అందజేస్తుంది. 'ఫ్రంట్ నేతగా కెసిఆర్ నుంచి సమన్వయ సమితికి, అక్కడి నుంచి ఏజెన్సీకి లింకు ఉంటుంది. ప్రస్తుతానికి ఈ తరహా వ్యవస్థపై కసరత్తు జరుగుతోంది. ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఉత్తరప్రదేశ్, బీహార్ ఎన్నికలతో పాటు ఎన్‌డిఎ కూటమికి 2014లో వ్యూహాత్మక సహకారం ఇచ్చిన ప్రశాంత్ కిశోర్‌లాంటి వ్యక్తుల్ని థర్డ్ పార్టీ ఏజెన్సీగా నియమించుకోవాలని కెసిఆర్ భావిస్తున్నట్లు తెలిసింది. ఈ యాంత్రాంగంపై స్పష్టమైన నిర్ణయం జరిగిన తర్వాత తొలుత ఢిల్లీలో, ఆ తర్వాత కోల్‌కతా, ముంబాయి, చెన్నయ్, బెంగుళూరు తదితర నగరాల్లో సమావేశాలను నిర్వహించాలని భావిస్తున్నారు. బడ్జెట్ సమావేశాలు పూర్తికాగానే ఢిల్లీ, రాష్ట్రాల పర్యటనలో కెసిఆర్ బిజీగా గడపనున్నారు. సమన్వయ సమితిలో సంతోష్‌తో పాటు టిఆర్‌ఎస్ కేంద్ర కార్యాలయంలో పనిచేస్తున్న ఒకరిని కూడా నియమించాలనుకుంటున్నట్లు తెలిసింది. కేంద్ర సర్వీసులో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం, సీనియర్ అధికారులతో, పదవీ విరమణ చేసిన అధికారులతో సంప్రదింపులు జరిపి ఫ్రంట్ ఆవశ్యకతను వివరించి దీనికి అనుగుణంగా ఎజెండా రూపకల్పనకు అవసరమైన అంశాలను చర్చించే బాధ్యతలను చూడడానికి కూడా సీనియర్ ఐఎఎస్ అధికారి లాంటి ఒకరిని సమన్వయ కమిటీలో నియమించాలనుకుంటున్నట్లు సమాచారం. పాత్రికేయ రంగంలోని సీనియర్ సంపాదకులతో సమావేశాలను నిర్వహించడానికి జాతీయ స్థాయి అనుభవం కలిగిన ఒక వ్యక్తిని కూడా ఈ కమిటీలో నియమించనున్నట్లు తెలిసింది. ఫ్రంట్‌పై తీవ్ర స్థాయిలో కసరత్తు చేస్తున్న కెసిఆర్ దానికి అనుబంధంగా ఉండే యంత్రాంగంపై కూడా దృష్టి సారించినందున ఒక్కొక్కటి తెరపైకి వస్తున్నాయి. వీటికి మెరుగులు దిద్ది తుది నిర్ణయం తీసుకోడానికి మరి కొంత సమయం పట్టే అవకాశం ఉందని తెలిసింది.

'పెట్టుబడి' చెక్కులు

- మూడు దఫాలుగా పంపిణీ
- రైతు ఖాతా డిజిటలైజేషన్ నత్తగా సాగడమే కారణం?
- 6 బ్యాంకులకు ముద్రణ బాధ్యతలు
- ఏ బ్యాంకులోనైనా చెల్లుబాటు అయ్యేలా ఆర్డర్ చెక్కులు



మన తెలంగాణ/హైదరాబాద్ : వ్యవసాయ పెట్టుబడి పథకం కింద ఎకరాకు రూ.4వేల చొప్పున ఇవ్వనున్న చెక్కులను ప్రభుత్వం మూడు దఫాలుగా పంపిణీ చేయనున్నట్లు సమాచారం. మొత్తంగా 45 రోజులలో ఈ ప్రక్రియను ముగించాలని ప్రభుత్వం భావిస్తోంది. రెవిన్యూ శాఖ నుంచి భూ రికార్డుల వివరాల ఆధారంగా చెక్కుల ముద్రణ జరగనుంది. ప్రస్తుతం రెవిన్యూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ ముమ్మరంగా నడుస్తోంది. రాష్ట్రంలో మొత్తం 72 లక్షల రైతు ఖాతాలకు తాసీల్దార్ల డిజిటల్ సిగ్నేచర్ ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది. అయితే ప్రభుత్వ వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం ఫిబ్రవరి 28వ తేది వరకు 4.33 లక్షల ఖాతాలకు మాత్రమే డిజిటల్ సిగ్నేచర్ పూర్తయింది. ఈ లెక్కన మొత్తం ఖాతాలు డిజిటల్ అయ్యేందుకు ఇంకా నెల కంటే ఎక్కువ సమయమే పట్టవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. మొత్తం 72 లక్షల ఖాతాలకు డిజిటల్ సిగ్నేచర్ పూర్తయిన తర్వాతనే చెక్కుల ముద్రణ ప్రారంభిస్తే అనుకున్న సమయానికి అందించలేమని భావించిన ప్రభుత్వం డిజిటలైజేషన్ పూర్తయిన ఖాతాల వివరాలను ఎప్పటికప్పుడు రెవిన్యూ శాఖ నుంచి తెప్పించుకుని చెక్కులను ముద్రించాలని నిర్ణయించింది. ఏప్రిల్ 20వ తేదీ నుంచి చెక్కుల పంపిణీ ఉంటుందని ఇటీవల సిఎం కె. చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. మొత్తంగా 6 బ్యాంకులకు చెక్కుల ముద్రణ బాధ్యతలను అప్పగించారు. ఇందులో అత్యధికంగా ఎస్‌బిఐ ముద్రించనున్నట్లు తెలిసింది. మండలాల వారీగా బ్యాంకులకు చెక్కుల ముద్రణ బాధ్యతలను అప్పగించారు. ప్రభుత్వం పెట్టుబడి కింద పంపిణీ చేసే ఈ చెక్కులు 'ఆర్డర్' చెక్కుల రూపంలో ఉండనున్నాయి. సాధారణంగా కంపెనీలు, వాణిజ్యవేత్తలు వ్యాపారాల కోసం ఆర్డర్ చెక్కులను ఉపయోగించుకుంటారు. ఆర్డర్ చెక్కులుంటే బ్యాంకులో జమ చేసిన వెంటనే నగదు తీసుకోవచ్చు లేదా నేరుగా ఖాతాలోకి జమ చేసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. ఎవరి పేరు మీద చెక్కు వస్తుందో వారికే బ్యాంకులు నగదును చెల్లిస్తాయి. అలాగే ఆర్డర్ చెక్కుల కాలపరిమితి 90 రోజులు మాత్రమే ఉండనుంది. ఏ బ్యాంకు ముద్రించినా ఆ చెక్కును ఏ బ్యాంకులోనైనా జమ చేసి నగదు తీసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించనుంది. అయితే అధికారులు చెబుతున్న దాని ప్రకారం పెట్టుబడి చెక్కు తీసుకునే ప్రతి రైతుకు ఏదో ఒక బ్యాంకులో ఖాతా తప్పకుండా ఉండాలి.

వారం రోజుల్లో పాస్‌బుక్ టెండర్లు ఖరారు

మన తెలంగాణ/ హైదరాబాద్ : పట్టాదారు పాస్‌బుక్‌ల ముద్రణకు ప్రైవేటు ప్రింటింగ్ ప్రెస్‌ల నుంచి టెండర్లను ఆహ్వానించిన టిఎస్‌టిఎస్ వారం రోజుల్లో ఖరారు చేయనుంది. సోమవారంతో ముగిసిన టెండర్ల దాఖలు ప్రక్రియలో ఎనిమిది ప్రైవేటు ముద్రణా సంస్థలు దరఖాస్తులు సమర్పించాయని, వీటిని పరిశీలించి మూడు దశల్లో అర్హతలను నిర్ణయించి తక్కువ ధరకే ముద్రించడానికి ముందుకొచ్చే సంస్థను ఎంపిక చేస్తామని టిఎస్‌టిఎస్ వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు దాఖలైన టెండర్లను ఉన్నతస్థాయి కమిటీకి పంపామని, శుక్రవారంకల్లా స్పష్టత వస్తుందని తెలిపాయి. ఉన్నతస్థాయి కమిటీలో ప్రధాన కార్యదర్శి, రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సిసిఎల్ఎ డైరెక్టర్, టిఎస్‌టిఎస్ మేనేజింగ్ డైరెక్టర్ తదితరులు ఉన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ముద్రాణా సంస్థలు టెండర్లను దాఖలు చేశాయని, అయితే టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొన్నట్లుగా భద్రతా ప్రమాణాలతో పాస్‌బుక్‌లను ముద్రించడానికి ఉన్న సాంకేతిక సామర్థ్యాన్ని ఈ మూడు నాలుగు రోజుల్లో విశ్లేషిస్తామని ఆ వర్గాలు తెలిపాయి. సోమవారంకల్లా ఏ ప్రింటింగ్ ప్రెస్‌కు ముద్రణ బాధ్యతలు ఇవ్వాలనేది తేలిపోతుందని, 2 నుంచి 5 స్థానాల్లో నిలిచిన ప్రింటింగ్ ప్రెస్‌లకు కూడా ముద్రణా బాధ్యతలను అప్పగిస్తామని పేర్కొన్నాయి. తక్కువ ధరతో ముందుకొచ్చిన ప్రెస్‌కు 50% పుస్తకాలను ముద్రించే బాధ్యతను ఇచ్చి రెండవ సంస్థ కు 20%, మూడు సంస్థలకు తలా 10% చొప్పున బాధ్యతలను అప్పగిస్తామని తెలిపాయి. కొన్ని భద్రతా ప్రమాణాలను పూర్తిగా ఎత్తివేయడంతో పాటు మరికొన్నింటి విషయంలో మార్పు లు చేసినట్లు తెలిపాయి. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా ముద్రించాలని సిఎం స్పష్టం చేసినందువల్ల కొంత ఆలస్యమైనా సామ ర్థ్యం ఉన్న ప్రింటింగ్ ప్రెస్‌ను ఎంపిక చేయాలనుకుంటున్నట్లు తెలిపాయి. టెండర్ ఖరారైన తర్వాత వీలైనంత త్వరగా ముద్రణ ప్రారంభమయ్యే విధంగా చొరవ తీసుకుంటామని తెలిపారు.

షిల్లాంగ్ లోయలోపడ్డ హైదరాబాద్ కారు

- నాలుగు రోజుల తరువాత గుర్తింపు
- సిండికేట్ బ్యాంక్ మేనేజర్, ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థుల దుర్మరణం
- నేడు నగరానికి రానున్న మృతదేహాలు

మన తెలంగాణ/హైదరాబాద్ : విహార పర్యటనకు వెళ్లిన హైదరాబాద్ వాసుల కారు షిల్లాంగ్ పర్వత ప్రాంతంలో లోయలో పడిపోయింది. సెల్ టవర్ సిగ్నల్ సహాయంతో నాలుగు రోజుల తరువాత ఈ విషయాన్ని గుర్తించిన ఆ రాష్ట్ర పోలీసులు మృతదేహాలను మంగళవారం వెలికితీశారు. మృతుల్లో హైదరాబాద్‌కు చెందిన సిండికేట్ బ్యాంక్ మేనేజర్, ఆయన కుమారుడితో పాటు మరో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు ఉన్నారు. వీరి మృతదేహాలు బుధవారం నగరానికి చేరుకోనున్నాయి.నగరంలోని సిండికేట్ బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తున్న భానుప్రకాష్ (50) ఏడాది క్రితం గౌహతికి బదిలీ కావడంతో భార్యను, చిన్నకుమారుడు సూర్య (16)ను తనవెంట తీసుకెళ్ళగా పెద్ద కుమారుడు కృష్ణవంశీ (21) విద్యాభ్యాసం నిమిత్తం నగరంలోని కాప్రాలో నానమ్మ దగ్గర ఉండి చదువుకుంటున్నాడు. తల్లిదండ్రులను చూడడం కోసం తన స్నేహితులైన అభిరామ్, ప్రతీక్ మిశ్రాలతో కలిసి గత నెల 25న గౌహతికి వెళ్ళి ఈ నెల 1వ తేదీ నుంచి పది రోజులపాటు షిల్లాంగ్‌లోని చైనా సరిహద్దు ప్రాంతంలో పర్యటన ఖరారు చేసుకున్నారు. అరుణాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతి తీసుకున్న భానుప్రకాశ్, తన కుమారుడితో పాటు అతని ఇద్దరు స్నేహితులను తీసుకుని కారులో వెళ్తుండగా ఈ నెల 3వ తేదీన అదుపు తప్పి 400 అడుగుల లోతులో షిల్లాంగ్ సమీపంలోని ఒక లోయలో పడిపోయింది. ఆ వెంటనే నలుగురి మొబైల్ ఫోన్లు మూగబోయాయి. దీంతో ఆందోళనపడిన సిండికేట్ బ్యాంకు ఉన్నతాధికారులు గౌహతి పోలీసులకు సమాచారం అందించి ఆచూకీ కోసం విజ్ఞప్తి చేశారు. చివరిసారిగా వారి మొబైల్ ఫోన్లకు వచ్చిన సిగ్నల్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు లోయలో నుంచి ఆ నలుగురి మృతదేహాలను మంగళవారం గుర్తించారు. దాదాపు ఎనిమిది గంటల పాటు శ్రమించిన ఆ నలుగురి మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. చిన్నకుమారుడికి వార్షిక పరీక్షలు ఉన్నందున తల్లి ఇంట్లోనే ఉండి చదివిస్తోందని కాప్రాలోని బంధువులు తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థి, తండ్రి, మరో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు చనిపోవడంతో నగరంలోని కాప్రా, ఇసిఐఎల్ ప్రాంతాల్లోని బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. నలుగురి మృతదేహాలను విమానంలో బుధవారం నగరానికి తరలించే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

రాష్ట్రం పరిధిలోనే డిజిపి నియామకం

- కొత్త చట్టం తీసుకురానున్న ప్రభుత్వం
- సుప్రీం మార్గదర్శకాలకు అనుగుణంగా ముసాయిదా బిల్లు

మన తెలంగాణ/హైదరాబాద్ : ఒక రాష్ట్ర డిజిపిగా ఎవర్ని నియమించాలనే అధికారం ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంది. అయితే ఈ విధానాన్ని మారుస్తూ 'హెడ్ ఆఫ్ ది పోలీస్ ఫోర్సెస్ యాక్ట్ 2018' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చట్టం చేయనుంది. డిజిపి నియామకంపై కేంద్రానికున్న అధికారాన్ని సవరించడంతో పాటు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను సడలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కొత్త చట్టం తీసుకొచ్చే దిశగా కసరత్తు ప్రారంభిం చింది. దీని ద్వారా డిజిపి నియామకాధికారం రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుంది. ఇప్పటికే ఈ ప్రతిపాదనలకు రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ అనుమతి లభించినట్లు తెలిసింది. న్యాయశాఖ ప్రస్తుతం ఈ చట్టానికి సంబంధించిన బిల్లుపై కసరత్తు చేసింది. త్వరలో జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లు చర్చకు రానుంది. ఇప్పటికే క్యాబినెట్‌కు నోట్ రూపంలో దీన్ని హోంశాఖ పంపినట్లు తెలిసింది. చర్చల అనంతరం క్యాబినెట్ ఆమోదం లభించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత దీనిపై ఒకటి రెండుసార్లు అధికారుల స్థాయిలో చర్చలు జరిగినా ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకోలేదు. కానీ ఎపి మా త్రం గతేడాది డిసెంబరులో ఈ తరహా చట్టాన్ని చేసింది. ఆంధ్రప్రదేశ్ పోలీ సు రిఫార్మ్స్ యాక్ట్‌ను సవరిస్తూ ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం డిజిపిని నియమించుకోవాలంటే కేంద్రానికి అర్హులైనవారి ప్రతిపాదిత జాబితాను పంపాల్సిన అవసరం లేదు. రాష్ట్ర ప్రభుత్వమే తన నియామక అధికారంతో కొత్త డిజిపిని నియమించుకోవచ్చు. అయితే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాత్రం రాష్ట్రాలు ఈ తరహాలో డిజిపిలను నియమించుకోవడం గతంలో సుప్రీంకోర్టు రూపొందించిన నిబంధనలకు విరుద్ధమైనదని, డిజిపి పోస్టులో నియమితులయ్యే వ్యక్తి కనీసంగా రెండేళ్ళపాటు ఆ పదవిలో కొనసాగేలా సర్వీసు ఉండి తీరాలని వ్యాఖ్యానించింది. ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకున్న తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు నిబంధనలను సైతం సడలించేలా ముసాయిదా బిల్లులో పేర్కొన్నట్లు తెలిసింది. గవర్నర్ ఆమోదంతో ఈ చట్టం అమలులోకి రానుంది.



గవర్నర్‌కు కొత్త బెంజ్ కారు

మన తెలంగాణ/హైదరాబాద్: గవర్నర్ నరసింహన్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని హంగులతో కూడిన అధునాతన మెర్సిడెజ్ బెంజ్ కారును సమకూర్చింది. ప్రస్తుతం ఉన్న కాన్వాయ్‌లో ఇకపైన ఈ కొత్త కారు ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. ప్రభుత్వ నిర్ణయానికి రాష్ట్ర ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. మెర్సిడెజ్ బెంజ్ ఎస్ 450 మోడల్ అనే కారును ఖరీదు చేయడానికి ఆర్థిక శాఖ రూ. 1,69,87,403ను మం జూరు చేసింది. రాజ్‌భవన్ నుంచి వచ్చిన ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖకు నివేదించింది. రోజువారీ అవసరాల నిమిత్తం ఈ ప్రతిపాదన సహేతుకంగానే ఉందని భావించిన జిఏడి విభాగం ఆమోదం తెలిపి ఆర్థికపరమైన అనుమతుల కోసం ఆ శాఖకు పంపింది. ఈ ప్రతిపాదనను పరిశీలించిన ఆర్థికశాఖలోని ఈబిఎస్ విభాగం ఈ కారు కొనుగోలుకు అవసరమైన డబ్బును విడుదల చేస్తూ జివో (నెం. 246)ను జారీచేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లోంచే ఈ నిధుల్ని విడుదల చేస్తున్నట్లు పేర్కొనింది. ఇప్పటికే ఈ కారును ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు సమాచారం. జిఏడి ముఖ్య కార్యదర్శి అర్వీందర్‌సింగ్‌కు ఈ కారు కొనుగోలు బాధ్యతలను అప్పజెప్పినట్లు సమాచారం. రవాణాశాఖ రిజిస్ట్రేషన్ లాంటి ప్రక్రియ పూర్తయిన తర్వాత ఈ కొత్త కారు రోడ్లపైకి రానుంది. వృద్ధాప్యంలోనూ నడివయసువారితో పోటీపడి పనిచేస్తున్న గవర్నర్ పర్యటనలు కూడా ఎక్కువగానే చేస్తూ ఉంటారని భావించిన ప్రభుత్వం ఈ కొత్త కారును సమకూర్చాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ప్రయాణంలో బడలిక లేకుండా ఉండేందుకుగాను ఈ నూతన మోడల్ కారును ఇవ్వడం సహేతుంగా ఉంటుందని స్వయంగా సిఎం కెసిఆర్ భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.


గగనతలంలో రంగుల హరివిల్లులే!

- రేపటి నుండి 'వింగ్స్ ఇండియా' ఏవియేషన్ ప్రదర్శన
- ప్రారంభించనున్న సిఎం కెసిఆర్, కేంద్ర మంత్రి అశోక గజపతి రాజు



మన తెలంగాణ/హైదరాబాద్ : విమాన విన్యాసాల ప్రదర్శన (ఏవియేషన్ షో)కు హైదరాబాద్ మరోమారు వేదిక అవుతోంది. 'వింగ్స్ ఇండియా 2018' పేరిట బేగంపేట విమానాశ్రయంలో ఈ నెల 8 నుండి 11వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఏర్పాటు చేస్తున్న ఈ ప్రదర్శన, సదస్సును కేంద్ర పౌర విమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వం, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్నాయి. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి పి. అశోక జగపతిరాజు, ముఖ్యమంత్రి కెసిఆర్ దీనిని ఈ నెల 8న లాంఛనంగా ప్రారంభించనున్నారు. 'ఇండియా గ్లోబల్ ఏవియేషన్ హబ్' అనే ఇతివృత్తంతో ఈ సారి 'వింగ్స్ ఇండియా ఏవియేషన్ షో' కొనసాగనుంది. సివిల్ ఏవియేషన్– టూరిజం రంగం, నైపుణ్యం, వైమానిక రంగ శిక్షణ, లాజిస్టిక్స్, కార్గో సేవలు, ఏయిర్ లైన్స్ సంస్థలు, ఇండస్ట్రి ప్రస్తుత పరిస్థితులు, ఈ రంగంలో ఉన్న అవకాశాలను ప్రత్యేక రౌండ్ టేబుల్ మీటింగ్ సమావేశాల ద్వారా చర్చించనున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చే వైమానిక సంస్థలకు తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర పౌర విమానయాన శాఖ అవార్డులను కూడా ప్రదానం చేయనుంది. ఈ నాలుగు రోజులు హైదరాబాద్ గగనతలంలో రంగులు విరజిమ్ముతూ ఆకాశమార్గాన వేసే హరివిల్లులు చూపరులను విశేషంగా ఆకర్షించనున్నాయి. ఎయిర్ షో సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో వివిధ మోడళ్ళ విమానాలను వీక్షించేందుకు వచ్చే సందర్శకుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. గతంలో మాదిరే ఈసారి కూడా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి విమానయాన సంస్థలు తమ ప్రత్యేక ఏయిర్ క్రాఫ్ట్‌లను ఈ ప్రదర్శనలో ఉంచనున్నాయి. బోయింగ్ 737 మాక్స్, 787 డ్రీమ్‌లైనర్, 777 ఎక్స్, స్పైస్ జెట్, ఖతార్ ఏయిర్ వేస్ విమానాలు ఈ ప్రదర్శనకు ప్రత్యేక ఆకర్షణగా నిలువ నున్నాయి.

"మంచి పనులు చేయడం ఒక అలవాటు గా మార్చుకుంటే విజయం కూడా ఒక అలవాటుగా మారుతుంది.
– థామస్ ఎడిసన్"



సంపాదకీయం

యు.పి.లో కొత్త పరిణామం

ఉత్తరప్రదేశ్ నుంచి లోక్‌సభకు జరిగే రెండు ఉప ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదిపార్టీ (ఎస్‌పి) అభ్యర్థులను బలపరచాలని బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) అధినాయకురాలు మాయావతి నిర్ణయించటం ఆ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త పరిణామం. రెండు పార్టీల మధ్య ప్రస్తుతం కుదిరిన అవగాహన రాజ్యసభ, శాసనమండలి, లోక్‌సభ ఉప ఎన్నికలకే పరిమితమైనప్పటికీ, ముఖ్యంగా ఉప ఎన్నికల పర్యవసానం 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి వ్యతిరేక కూటమికి లేదా సర్దుబాట్లకు బాటవేసే అవకాశం నిరాకరించలేనిది. యుపి ముఖ్యమంత్రి ఆదిత్యానాథ్, ఉప ముఖ్యమంత్రి మౌర్య రాజీనామా చేసిన గోరఖ్‌పూర్, ఫూల్పూర్ లోక్‌సభ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. కొద్దినెలల క్రితం రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకున్న బిజెపికి ఈ ఉప ఎన్నికలు గెలవటం ఏమంత కష్టం కాదు. అయినా వాటిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గోరఖ్‌నాథ్ సీటుకు సంబంధిత మఠాధిపతులే ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. కాని ఈ పర్యాయం వెలుపలి వ్యక్తిని అభ్యర్థిగా నిర్ణయించటమే ఇందుకు నిదర్శనం. మఠం భక్తులతోపాటు ఇతరుల ఓట్లను సంపాదించే ఉద్దేశంతో అభ్యర్థిని నిర్ణయించింది. పక్కనే ఉన్న రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల్లో ఉపఎన్నికల పరాజయాల దృష్ట్యా బిజెపి ఎక్కువ జాగ్రత్తలు తీసుకుంటుందనవచ్చు.

2014 లోక్‌సభ ఎన్నికల్లో త్రిముఖ పోటీలో బిజెపి దాని చిన్నపాటి మిత్రులు 80 లో 76సీట్లు ఊడ్చేశారు. రమారమీ 20శాతం పైగా ఓట్లు పొందిన బిఎస్‌పి 20సిట్టింగ్ సీట్లను కోల్పోగా, ఎస్‌పి, కాంగ్రెస్‌లు చెరి రెండు గెలిచాయి. ఓట్ల చీలిక బలమైన కూటమికి లాభించింది. అయితే బిజెపిని ఓడించాలన్నా లేక ఉధృతిని నిరోధించాలన్నా బద్ధశత్రువులుగా ఉన్న అఖిలేశ్ యాదవ్ సమాజ్‌వాది పార్టీ, మాయావతి బిఎస్‌పి కలయిక అనివార్యం. కొద్ది భౌగోళిక ప్రాంతానికే పరిమితమైన కాంగ్రెస్‌ను కలుపుకుంటే బీహార్ తరహా మహాకూటమి ఏర్పాటు సాధ్యం. జనాభాలో అత్యధికులుగా ఉన్న ఒబిసిలు, దళితులు ప్రధాన పునాదిగా ఉన్న ఎస్‌పి, బిఎస్‌పిలు సయోధ్యకు వస్తే బలమైన శక్తి కాగలుగుతాయి. అయితే ఒబిసిలు, దళితుల్లో అత్యంత వెనుకబడిన తరగతులను బిజెపి వ్యూహాత్మకంగా తనవైపుకు ఆకర్షించిన నేపథ్యంలో ఈ ఐక్యత మరింత అవసరం. లోక్‌సభ ఎన్నికల్లో మాయావతికి చెందిన జాతవ్‌ల పూర్తి మద్దతు మాత్రమే ఆమె పొందగలిగారు. పైగా గ్రామాల్లో వ్యవసాయదారులైన యాదవులకు, దళితులకు మధ్య ఘర్షణ ఉంది. అందువల్ల ఎస్‌పి, బిఎస్‌పి సఖ్యత సాధ్యం కాదనే వాదన ఉన్నప్పటికీ, అనుయాయుల్లో విశ్వాసం కలిగించగలిగితే ఏదైనా సాధ్యమే.


గతాన్ని పరిశీలించినపుడు మాయావతికి సైద్ధాంతిక పట్టింపులేమీ లేవు. ఆమె బిజెపి తోడ్పాటుతో, మరోసారి ఎస్‌పి తోడ్పాటుతో ముఖ్యమంత్రి అయినారు. 2007 అసెంబ్లీ ఎన్నికల్లో బ్రాహ్మణ తదితర అగ్రవర్ణాలను కూడా కూడదీసి ఏకపక్ష మెజారిటీతో ముఖ్యమంత్రి అయినారు. అంతేగాక ఎన్నికల ముందు పొత్తులకు ఆమె వ్యతిరేకి. వివిధ పార్టీల మధ్య ఓట్ల చీలిక తనకు మేలు చేస్తుందనే అంచనాయే అందుకు మూలం. అది ఆచరణలో ఫలితమిచ్చింది కూడా. అయితే ఇప్పుడు బిజెపి బలపడటంతో పరిస్థితి మారింది. ప్రధాన ప్రతిపక్షంతో సఖ్యత లేకుండా నెగ్గుకు రాగల పరిస్థితి ఆమెకు లేదు. గత సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం భవిష్యత్‌లో మాయావతితో కలిసి పనిచేసేందుకు అఖిలేశ్ యాదవ్ సుముఖత వ్యక్తం చేశారు. మాయావతి ఆలస్యంగా స్పందించింది. గోరఖ్‌పూర్, ఫూల్పూర్ ఉప ఎన్నికల్లో తాము పోటీ చేయనందున ఎస్‌పి అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు. ఆ రెండు పార్టీలు పొత్తు కాకపోయినా సీట్ల సర్దుబాటు చేసుకోగలిగినా ప్రభావం చూపగలుగుతాయి. 2019 ఎన్నికల్లో బిజెపిని ఐక్యంగా ఢీ కొనాలన్న ఇచ్ఛ బలంగా ఉంటే ప్రస్తుత సఖ్యతను ముందుకు తీసుకెళ్లాలి. రెండు పార్టీల కార్యకర్తల మధ్య సామరస్యం నెలకొల్పేందుకు ఇప్పటినుంచే ప్రయత్నించాలి. మరో నాలుగున్నర సంవత్సరాల వరకు రాష్ట్రంలో అధికారం సమస్యలేదు గనుక లోక్‌సభలో రెండు పార్టీలు నిర్ణయాత్మకంగా మారాలంటే సఖ్యతకు మించిన మార్గం లేదు.

ఆర్ట్ ఆఫ్ బ్లాక్ మెయిల్!

చూపు

ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురు శ్రీ శ్రీ శ్రీ రవిశంకర్ చివరకు బెదిరింపులకు దిగారు. కోర్టు బయట రాజీకి రాకపోతే రక్తపాతం తప్పదని అన్నారు. బాబరీమసీద్ వివాదంలో ఇప్పుడు కోర్టు విచారణ జరుపుతున్న నేపథ్యంలో తనకు తాను మధ్యవర్తిగా ప్రవేశించిన శ్రీశ్రీ రవిశంకర్ కోర్టు బయట రాజీకి రావాలని ఒత్తిడి తీసుకువస్తూ, బెదిరింపు వ్యాఖ్యలు చేయడం, కోర్టులో ఉన్న కేసు విషయంలో ఇలా మాట్లాడడం, అయినా ఆయనపై ఎలాంటి కేసు లేకపోవడం ఒక్క మోడీ భారతంలోనే సాధ్యం. శ్రీశ్రీరవిశంకర్ ఏం చెప్పాడో చూద్దాం. ఎన్డీటీవితో మాట్లాడుతూ ''ఒకవేళ కోర్టు ఇది బాబరీ మసీదే. దీన్ని బాబరీ మసీదుకే ఇచ్చేయాలని చెబితే, ఆ తీర్పును భారతదేశం అంత తేలిగ్గా స్వాగతిస్తుందని అనుకుంటున్నారా? సంతోషంగా ఒప్పుకుంటుందని అనుకుంటున్నారా? ఇది అధికసంఖ్యాక మతస్థులకు చేదుమాత్ర అయిపోతుంది. 500 సంవత్సరాల పోరాటంలో ఓడిపోయామని భావిస్తారు. కోర్టు తీర్పును అమలు చేయడం తేలికనుకుంటున్నారా? ఆ స్థలాన్ని వెనక్కి ఇవ్వడం సాధ్యమనుకుంటున్నారా? ఇదంతా రక్తపాతం లేకుండా జరుగుతుందా? అది పెద్ద సమస్య అవుతుంది. ఇది అందరికీ తెలుసు. వాస్తవాలను చూద్దాం. అక్కడ రాముడి విగ్రహాలను తరలించడం, అధిక సంఖ్యాక సముదాయాన్ని ఓడించడం జరిగిన తర్వాత మీరు శాంతియుతంగా ఉండలేరు.'' అన్నాడు. ఇది పచ్చి బెదిరింపు.

విచిత్రమేమంటే ఇదే ఇంటర్వ్యూలో ఆయన తమ సంస్థ వివిధ వర్గాల మధ్య అఖాతాన్ని పూడ్చడానికి పనిచేస్తుందని శాంతి జపం కూడా చేశాడు. శ్రీశ్రీ రవిశంకర్ అంతటితో ఆగలేదు. ఒకవేళ కోర్టు తీర్పు మందిరానికి అనుకూలంగా వస్తే ముస్లిములు ఉగ్రవాదం బాట పట్టవచ్చని అన్నాడు. ముస్లిములు ఓడిపోయామన్న బాధతో ఉగ్రవాదులైపోవచ్చన్నాడు. భారత న్యాయవ్యవస్థపై వారికి నమ్మకం పోవచ్చని చెప్పాడు. అందువల్ల కోర్టు బయట రాజీ ఒక్కటే మార్గమని, ఆ స్థలాన్ని వదిలేస్తే ముస్లిములకు 5 ఎకరాల స్థలం అయోధ్యో మరో చోట ఇస్తామని బేరం పెట్టాడు. ఇక్కడ రెండు విషయాలు దృష్టిలో ఉంచుకోవాలి. మొదటిది అయోధ్యలో రామజన్మభూమిగా ఇప్పుడు చెప్పబడుతున్న ప్రాంతంలోనే శ్రీరామచంద్రుడు జన్మించాడన్నది విశ్వాసంగా భావించినా సరే దానికి చారిత్రక పునాది, సాక్ష్యాధారాలు ఉండాలి. విశ్వాసం కూడా రాత్రికి రాత్రి తయారీ కాదు. చరిత్రలో ఈ విశ్వాసం ఉన్నట్లు నిరూపించినా, బాబరీ మసీదులో అర్ధరాత్రి దొంగచాటుగా విగ్రహాలను పెట్టిన 1949 డిసెంబరు 23కు ముందు ఈ విశ్వాసం చాలా కాలం నుంచి ఉందన్న విషయాన్ని నిరూపించినా చాలు. ఆ రోజున ఏం జరిగిందో కృష్ణ ఝా, ధీరేంద్ర ఝాలు రాసిన ''అయోధ్య ది డార్క్ నైట్'' పుస్తకం వివరంగా తెలియజేసింది. కోర్టులో సాక్ష్యాధారాలు చూపించి నిరూపిస్తే మందిరానికి అనుకూలంగానే తీర్పు వస్తుంది. అలా నిరూపించే అవకాశాలు కనబడలేదు కాబట్టే ఇంతకు ముందు హైకోర్టు భూమిపంపకం చేసే మధ్యవర్తి పాత్ర పోషించే ప్రయత్నం లాంటి తీర్పు ఇచ్చింది. కోర్టు తీర్పు ఏవిధంగా ఉన్నా సరే దానికి కట్టుబడతామని ఈ కేసులో ముస్లిం వర్గాలు అంటున్నాయి కాబట్టి శ్రీశ్రీ రవిశంకర్ చెప్పినట్లు ముస్లిములు బాధపడిపోయే ప్రసక్తి ఏమీ ఇక్కడ లేదు. ముస్లిములకు సంబంధించిన ప్రతి విషయానికి ఉగ్రవాదంతో ముడిపెట్టి ఉగ్రవాదులైపోతారంటూ శ్రీశ్రీ రవిశంకర్ చేసిన వ్యాఖ్య ఆయన మనస్తత్వంలోని చీకటిని తప్ప మరి దేనినీ సూచించదు. ఈ వైఖరిని ఏమనాలో అయోధ్య కేసులో మందిరం కోసం పోరాడుతున్న నిర్మోహి అఖాడా మహంత్ దీనేంద్ర దాస్ స్పష్టంగా



చెప్పారు. ''ఔర్ కితనా ఝూట్ బోలేంగే'' (ఇంకెన్ని అబద్ధాలు చెబుతావు) అంటూ ఈసడించారు. జనతాకా రిపోర్టర్ వెబ్ పత్రిక ఆయనతో శ్రీశ్రీ రవిశంకర్ ఎన్డీటీవీలో మాట్లాడిన విషయాల గురించి అడిగినప్పుడు మహంత్ దీనేంద్ర దాస్ ఈ మాటలన్నారు. అయోధ్య వివాదంలో మధ్యవర్తి పాత్ర పోషిస్తానంటూ వచ్చిన శ్రీశ్రీ రవిశంకర్ ను కలిసిన వాళ్ళు చాలా తక్కువమంది. ప్రత్యక్షంగా కేసు విషయంలో కోర్టులో పోరాడుతున్న వారెవ్వరూ వెళ్ళలేదు. కాని శ్రీ శ్రీ రవిశంకర్ ఎన్డీటీవీతో మాట్లాడుతూ ''నిర్మోహి అఖాడా మహంత్ బెంగుళూరు ఆశ్రమానికి వచ్చారు. ఈ వివాదంలో శాంతియుత పరిష్కారం కోరుతున్నామన్నారు. వారు మసీదు కోసం కొంత భూభాగం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. హిందూ సాధువులు ఈ ప్రతిపాదన చేస్తున్నారు. మసీదు కోసం భూమి ఇస్తామంటున్నారు. అలాంటప్పుడు ముస్లిములు ఆ మసీదు భూభాగాన్ని ఎందుకివ్వరాదు.'' అన్నాడు. నిర్మోహి అఖాడా మహంత్ మీ వద్దకు వచ్చారా, మీరే వెళ్ళారా అని ఎన్డీటీవీ జర్నలిస్టు గుచ్చిగుచ్చి అడిగితే అప్పుడు ''వాళ్ళే నా వద్దకు ముందు వచ్చారు. ఆ తర్వాత నేను వాళ్ళ వద్దకు వెళ్ళడం ప్రారంభించాను'' అన్నాడు. అంతేకాదు, ముస్లిం పర్సనల్ లా బోర్డు వంటి కొందరు కోర్టు బయట రాజీని వ్యతిరేకిస్తున్నారని అంటూ సుప్రీంకోర్టు ఈ విషయంలో తీర్పు చెబితే ఏం జరుగుతుందన్నది బెదిరింపులా చెప్పాడు. నిర్మోహి అఖాడా మహంత్ దీనేంద్రదాస్ ఈ మాటలను రబ్బిష్ అని కొట్టిపారేశారు. ''శాంతియుత పరిష్కారం మేము కోరుకుంటున్నాము. కాని అంతమాత్రాన మేము కోర్టు తీర్పుకు కట్టుబడి ఉండమని అర్థం కాదు. కోర్టు బయట పరిష్కారం సాధ్యం కాకపోతే కోర్టు తీర్పును వ్యతిరేకిస్తామని అర్థం కాదు. బాబరీ మస్జిద్ కట్టడం ఉన్నప్పుడు కూడా మేము ఈ సమస్యకు శాంతియుత పరిష్కారమే కోరుకుంటూ వస్తున్నాం. విశ్వహిందూ పరిషద్ తదితరులు ఆ కట్టడాన్ని 1992లో కూల్చివేశారు. అది మా తప్పు.'' అన్నారు. ఎన్డీటీవీలోనే కాదు ఇండియా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కూడా శ్రీశ్రీ రవిశంకర్ బెదిరింపులే చేశాడు. భారతదేశం సిరియాగా మారిపోతుందన్నాడు. అంటే బషారుల్ అసద్ వంటి నియంత పాలిస్తున్న సిరియాలో ఏం జరుగుతుందో అదే ఇక్కడ కూడా జరుగుతుందని ఆయన చెబుతున్నట్లు అర్థం చేసుకోవాలి. ఎన్డీటివితో మాట్లాడుతూ 5 ఎకరాల స్థలం ముస్లిములకు మసీదు కట్టుకోడానికి ఇస్తామని ఆయన చెప్పడం ముస్లిములకు మసీదు కట్టుకునే స్థలాలే లేవా? లేక శ్రీశ్రీ రవిశంకర్ ఇవ్వకపోతే స్థలం దొరకదా? కాని మహంత్ దీనేంద్ర దాస్ ఈ మాటలను కూడా ఖండిస్తూ జనతాకా రిపోర్టర్ ప్రతినిధితో స్పష్టంగా తాము అలాంటి మాటలేవీ చెప్పలేదన్నారు. అంతేకాదు, శ్రీశ్రీ రవిశంకర్ అబద్ధాలు చెబుతున్నాడని తీవ్రంగా ఆరోపించారు. ఇంకెన్ని అబద్ధాలు చెబుతావు శ్రీశ్రీ అని ఈసడిస్తూ, తాము రెండున్నరెకరాల భూమి ఈ ప్రాంతంలో మసీదుకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, ఇక్కడ అంతకు మించి భూమి కూడా లేదని, తాము శ్రీరామచంద్రుడి అడుగుజాడల్లో నడిచేవాళ్లమని, శ్రీరామచంద్రుడి భక్తులు రక్తపాతం గురించి ఎన్నడూ మాట్లాడరని చెప్పారు. మేము ఎల్లప్పుడు మత సామరస్యాన్ని కాపాడ్డానికే ప్రయత్నిస్తామని కూడా ఆయన చెప్పారు.

సుప్రీంకోర్టు బాబరీ మస్జిద్ వివాదంలో విచారణ కొనసాగిస్తున్నప్పుడు, కోర్టు విచారణలో ఉన్న కేసు విషయమై ఇలా కోర్టు బయట రాజీ తప్ప మరో మార్గం లేదు. సుప్రీంకోర్టు తీర్పు వల్ల రక్తపాతాలు జరిగిపోతాయి. దేశం సిరియాగా మారిపోతుందంటూ బెదిరింపు వ్యాఖ్యలు చేయడం కోర్టును అవమానపరచడం కాదా? దేశంలో న్యాయవ్యవస్థను అవమానపరచడం కాదా?

* సబ

ఇది వ్యూహాల విజయం



బి.నర్సన్
9440128169

చిన్న రాష్ట్రమైన త్రిపుర అసెంబ్లీ ఎన్నికలలో గెలుపొందినందుకు భారతీయ జనతాపార్టీ అంతగా సంబరపడడానికి ప్రధాన కారణం తమకు బద్ధశత్రువైన మార్క్సిజం ఆధ్వర్యంలో ఉన్న ప్రభుత్వాన్ని కూలదోయడమే.

దేశ జనాభాలో త్రిపుర జనసంఖ్య 0.3% మాత్రమే. 38.74 లక్షల జనాభాకు 60 అసెంబ్లీ స్థానాలు, 1 రాజ్యసభ, రెండు లోక్‌సభ స్థానాలున్నాయి. అయితే 25 ఏళ్ల సిపిఎం ప్రభుత్వాన్ని దింపడంలో హిందుత్వపార్టీ పిచ్చుకమీద బ్రహ్మాస్త్రంలా పన్నాగాలను సంధించింది. పార్టీ అధ్యక్షుడు అమిత్ షా, జాతీయ కార్యదర్శి రామ్ మాధవ్ తదితరులు వ్యూహకర్తలుగా త్రిపుర విజయానికి కావలసిన సరంజామాను సిద్ధం చేశారు. అందులో భాగంగానే 2017లోనే తృణమూల్ కాంగ్రెస్ పార్టీనుండి సందీప్ రాయ్ బర్మన్ మరో అయిదుగురు ఎమ్మెల్యేలు బిజెపిలో చేరారు. త్రిపురలో 8.53 లక్షల గిరిజన జనాభా ఉంది. మొత్తం జనాభాలో 31% గిరిజనులే. 2002లో ఏర్పడ్డ ఇండిజీనియస్ నేషనలిస్టు ఫ్రంట్ ఆఫ్ త్రిపుర ఆధ్వర్యంలో గిరిజనులు విడి రాష్ట్రంకోసం అనేక రకాలుగా పోరాటం చేస్తున్నారు. సిపిఎంకు వ్యతిరేకంగా గత ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి ఐఎన్‌ఎఫ్‌టి పోటీ చేసి కొన్ని స్థానాల్లో గెలుపొందేది. ఆ గిరిజన పార్టీ నాయకుడు బిజయ్ కుమార్ హ్రింగ్ కాల్ ఈసారి బిజెపితో జత కట్టాడు. విడి గిరిజన రాష్ట్ర సాధనకు బిజెపి ఏ హామీ ఈయకున్నా ప్రభుత్వంలో చేరవచ్చన్న ఆశతో ఆయన ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. 8 అసెంబ్లీ స్థానాలు గెలిచిన ఈ ఫ్రంట్ గిరిజనుడిని ముఖ్యమంత్రిని చేయాలని, ప్రధాన శాఖలు తమ సభ్యులకు ఈయాలని డిమాండ్ పెడుతున్నా బిజెపి నిర్ణయాలు మరోలా ఉంటున్నాయి. ఏడవ వేతన సవరణ సంఘం సిఫారసుల ప్రకారం జీతాలు పెంచుతామని ఎన్నిక ప్రచార వేదికలనుండి బిజెపి అగ్రనాయకులు హామీలు ఇచ్చారు. ఇలా సిపిఎంపై 5% ఓట్ల తేడాతో బిజెపి త్రిపురలో గెలుపొంది విచిత్ర వ్యూహాలతో రాష్ట్రాన్ని హస్త గతం చేసుకున్న బిజెపి ఆ విజయాన్ని మోడీ పాలనలో గొప్పదనంగా ప్రచారం చేస్తోంది.

నిజానికి 2014 సాధారణ ఎన్నికల్లో బిజెపి విజయమే వ్యూహాత్మకమైనది. సాంకేతిక అభివృద్ధిని వాడుకొని బిజెపి లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోయింది. మోడీ వాక్పటిమకు, ఆకర్షక వాగ్దానాలు జోడై అడుగడుగునా ఓటర్లను ఉబ్బితబ్బిబ్బు చేశాయి.

1984లో కేవలం రెండు స్థానాలే లోక్‌సభలో సంపాదించుకున్న బిజెపి రాజ్యాధికారం దిశగా వ్యూహాలబాట పట్టింది. హిందువులు అధికంగా ఉన్న దేశంలో హిందుత్వ బాటలో నడుస్తున్న పార్టీకి అధికారం చేజిక్కక పోవడానికి కారణాలు వెదికింది. ఆ ఆలోచనలోంచే లాల్ కృష్ణ అద్వానీ రామజన్మభూమి రథయాత్ర మొదలైంది. సెప్టెంబర్, అక్టోబర్ 1990 నెలల్లో ఆ యాత్రా రథం దేశమంతా తిరిగింది. 1991లో జరిగిన సాధారణ ఎన్నికల్లో బిజెపి ఓట్లు 8% పెరిగాయి. లోక్‌సభలో 120 స్థానాలు వారి వశమైనాయి. దైవభక్తి దండిగా కల అగ్రకులాలు, కొన్ని వెనుకబడిన సామాజిక వర్గాలు బిజెపి వైపు ఆకర్షితమైనాయి.

1996 నుంచి బిజెపి విజయ యాత్ర మొదలైంది. అగ్రకుల తోడుకు అటల్ బిహారీ వాజ్‌పాయ్ ఉదారవాదం, చతుర వాచాలత జతకలిసి తొలిసారిగా బిజెపి 1998, 1999, 2004 సం॥రాల్లో దేశాన్ని ఏలింది. తర్వాత దశాబ్దంపాటు సంకీర్ణ ప్రభుత్వాలతో కాలం గడిపిన కాంగ్రెస్ 2014లో నరేంద్రమోడీ హవా కూలిపోయింది. అయితే కాంగ్రెస్, బిజెపిలకు వచ్చిన ఓట్లలో 3% భేదము మాత్రమే ఉంది.

బిజెపి ఢిల్లీ గద్దెనెక్కినాక 2015లో జరిగిన ఢిల్లీ, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో దానికి చుక్కె దురైంది. దాంతో వ్యూహాత్మక మార్పులకు బీజం వేసింది. అసెంబ్లీ ఎన్నికలు జరుగబోయే ప్రతి రాష్ట్రంలోని సామాజిక వర్గాల వివరాలు, ప్రధాన పార్టీల్లో ఉన్న అసంతృప్తుల వివరాలు తెలుసు కోవడం మొదలు పెట్టింది. రాజకీయ పార్టీ ఆశయాల్ని, సిద్ధాంతాల్ని పక్కనపెట్టి గెలు పొందడం ఎలా అన్నదే ప్రధానమైన చోట చదరంగం క్రీడలోలాగా ఎత్తుకు పై ఎత్తులు వేయడమే గెలుపుకు సోపానాలయినాయి. రాజకీయపార్టీ విధానాలకు కట్టుబడి నిజాయితీగా పార్టీని అంటిపెట్టుకొనే నాయకులు తగ్గిపోతున్నా ఈ రోజుల్లో ఏ నాయకుడి నైనా తమ వైపు తిప్పు కోవడం పెద్ద సమస్య కాదు. ఇదే బిజెపికి అస్త్రమై తోడైంది.

2016లో అస్సాంలో గెలిచేందుకు ఇదే ప్రయోగం చేసింది. అప్పటికే అస్సాంలో కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రిగా ఉన్న 81 ఏళ్ల తరుణ్ గొగోయ్ స్థానంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు నాయకత్వ పగ్గాలు ఈయమని హిమంత్ బిస్వ శర్మ పార్టీకి విజ్ఞప్తి చేశాడు. కాంగ్రెస్ అధినాయకత్వం నిరాకరించడంతో హిమంత్ ఐదుగురు ఎమ్మెల్యేలను తోడు తీసు కొని బిజెపికిలోకి మారాడు. పదిహేనేళ్ల కాంగ్రెస్ బంధాన్ని తెంపేసుకున్నాడు. అస్సాంలో బిజెపి గెలుపుకు కృషిచేసి చివరకు క్యాబినెట్ హోదా మంత్రితో సరిపెట్టుకున్నాడు.


మణిపూర్ విషయంలోనూ ఇదే జరిగింది. పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో వివిధ హోదా లు అనుభవించిన ఎన్.బిరేన్‌సింగ్ అసెంబ్లీ ఎలక్షన్లకు ముందు బిజెపిలోకి మారాడు. అక్టోబరు 2016లో కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపిలో చేరాడు. మార్చి 2017 లో బిజెపి పార్టీ రాష్ట్రంలో గెలుపొంద డంతో మణిపూర్ ముఖ్యమంత్రి అయ్యాడు.

2017లో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల గెలుపుకు సునీల్ బన్సాల్ వ్యూహం ఫలించింది. రాజస్థాన్‌కు చెందిన బన్సాల్, అమిత్ షాకు ప్రియశిష్యుడు. యాదవేతరులైన బలహీన వర్గాలకు 130, దళితులకు 80 సీట్లు కేటా యింపుల్లో బన్సాల్ ఆలోచనే ఉంది.

మరికొన్ని చోట్ల బిజెపికి ప్రభుత్వం ఏర్పాటు కు తగినన్ని స్థానాలు రాకున్నా తమ గవర్నర్ల చాణక్య వ్యూహంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

గోవా అసెంబ్లీ ఎన్నికల్లో 13 సీట్లు బిజెపికి రాగా కాంగ్రెస్‌కు 17 స్థానాలు దక్కాయి. అయినా గవర్నర్ కాంగ్రెస్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించలేదు. మణిపూర్‌లో కూడా బిజెపికి కాంగ్రెస్ కన్నా 7 సీట్లు తక్కువ వచ్చాయి. అక్కడా బిజెపియే పాలనకు తెరలేచింది.

375	203 101	లావుని పల్లి	మెట్ట	60	కంబాలపల్లి లక్ష్మమ్మ భర్త రాజయ్య	203	203	203	203	-	-	-	-	-
376	203 102	లావుని పల్లి	మెట్ట	60	కంబాలపల్లి పోచమ్మ భర్త రాములు	203	203	203	203	-	-	-	-	-
377	203 103	లావుని పల్లి	మెట్ట	60	ఈర్ల చంద్రమ్మ భర్త బాలయ్య	203	203	203	203	-	-	-	-	-
378	203 104	లావుని పల్లి	మెట్ట	60	కంబాలపల్లి గాలమ్మ భర్త బిక్షపతి	203	203	203	203	-	-	-	-	-
379	203 105	లావుని పల్లి	మెట్ట	60	కంబాలపల్లి కమలమ్మ భర్త బిక్షపతి	203	203	203	203	-	-	-	-	-
380	203 106	లావుని పల్లి	మెట్ట	60	చెరుకూరి శ్రీనివాస్ తండ్రి మాదరి	203	203	203	203	-	-	-	-	-
381	203 107	లావుని పల్లి	మెట్ట	60	పెద్దముత్తని ఎల్లమ్మ భర్త నర్సింహ్మా	203	203	203	203	-	-	-	-	-
382	203 108	లావుని పల్లి	మెట్ట	60	చెరుకూరి పుష్ప భర్త మల్లేశ్వర్	203	203	203	203	-	-	-	-	-
383	203 109	లావుని పల్లి	మెట్ట	60	చెరుకూరి కవిత భర్త బాల్‌రాజ్	203	203	203	203	-	-	-	-	-
384	203 110	లావుని పల్లి	మెట్ట	60	చెరుకూరి సుకన్య భర్త బాల్‌రాజ్	203	203	203	203	-	-	-	-	-
385	203 111	లావుని పల్లి	మెట్ట	60	బైరెండ్ల శాంతమ్మ భర్త జంగయ్య	203	203	203	203	-	-	-	-	-
386	203 112	లావుని పల్లి	మెట్ట	60	చెరుకూరి లక్ష్మమ్మ భర్త పెద్ద బిక్షపతి	203	203	203	203	-	-	-	-	-
387	203 113	లావుని పల్లి	మెట్ట	60	చెరుకూరి పోచమ్మ భర్త లక్ష్మయ్య	203	203	203	203	-	-	-	-	-
388	203 114	లావుని పల్లి	మెట్ట	60	పంది కళమ్మ భర్త లక్ష్మయ్య	203	203	203	203	-	-	-	-	-
389	203 115	లావుని పల్లి	మెట్ట	60	కంబాలపల్లి బిక్షపమ్మ భర్త మైసయ్య	203	203	203	203	-	-	-	-	-
390	203 116	లావుని పల్లి	మెట్ట	60	చెరుకూరి పెంటమ్మ భర్త మైసయ్య	203	203	203	203	-	-	-	-	-
391	203 117	లావుని పల్లి	మెట్ట	60	పంది మంజుల భర్త గాలయ్య	203	203	203	203	-	-	-	-	-
392	203 118	లావుని పల్లి	మెట్ట	60	పంది మైసమ్మ భర్త కాశయ్య	203	203	203	203	-	-	-	-	-
393	203 119	లావుని పల్లి	మెట్ట	60	నస్రీన్ తండ్రి రామోజి	203	203	203	203	-	-	-	-	-
394	203 120	లావుని పల్లి	మెట్ట	60	శివరాల రాములమ్మ భర్త గాలయ్య	203	203	203	203	-	-	-	-	-
395	203 121	లావుని పల్లి	మెట్ట	60	గజ్జల హైమావతి భర్త జంగయ్య	203	203	203	203	-	-	-	-	-
396	203 122	లావుని పల్లి	మెట్ట	60	నోము సంతోష భర్త బిక్షపతి	203	203	203	203	-	-	-	-	-
397	203 123	లావుని పల్లి	మెట్ట	60	పులి సుగుణమ్మ భర్త వెంకటయ్య	203	203	203	203	-	-	-	-	-
398	203 124	లావుని పల్లి	మెట్ట	60	బేతాల్ ఇందిరమ్మ భర్త సత్యనారాయణ	203	203	203	203	-	-	-	-	-
399	203 125	లావుని పల్లి	మెట్ట	60	శివరాల సుమతమ్మ భర్త జంగయ్య	203	203	203	203	-	-	-	-	-
400	203 126	లావుని పల్లి	మెట్ట	60	శివరాల మంజుల భర్త రవీందర్	203	203	203	203	-	-	-	-	-
401	203 127	లావుని పల్లి	మెట్ట	60	పోలె నీలమ్మ భర్త లక్ష్మయ్య	203	203	203	203	-	-	-	-	-
402	203 128	లావుని పల్లి	మెట్ట	60	శివరాల రాణి భర్త ఇస్తారి	203	203	203	203	-	-	-	-	-
403	203 129	లావుని పల్లి	మెట్ట	60	శివరాల భాగ్యమ్మ భర్త లక్ష్మయ్య	203	203	203	203	-	-	-	-	-
404	203 130	లావుని పల్లి	మెట్ట	60	ఎం.డి.హామీదా భర్త హామద్	203	203	203	203	-	-	-	-	-
405	203 131	లావుని పల్లి	మెట్ట	60	యమునల యాదమ్మ భర్త శ్రీను	203	203	203	203	-	-	-	-	-
406	203 132	లావుని పల్లి	మెట్ట	60	వంటిద్దు సునిత భర్త లింగస్వామి	203	203	203	203	-	-	-	-	-
407	203 133	లావుని పల్లి	మెట్ట	60	పాశం సువర్ణ భర్త నర్సింహ్మా	203	203	203	203	-	-	-	-	-
408	203 134	లావుని పల్లి	మెట్ట	60	నెల్లూరి సుశీల భర్త యాదయ్య	203	203	203	203	-	-	-	-	-
409	203 135	లావుని పల్లి	మెట్ట	60	కుర్నిద్ర పద్మ భర్త నర్సింహ్మా	203	203	203	203	-	-	-	-	-
410	203 136	లావుని పల్లి	మెట్ట	60	పెసుగుల రాములమ్మ భర్త వెంకటేష్	203	203	203	203	-	-	-	-	-
411	203 137	లావుని పల్లి	మెట్ట	60	గాలి లక్ష్మమ్మ భర్త పాండు	203	203	203	203	-	-	-	-	-
412	203 138	లావుని పల్లి	మెట్ట	60	గాలి సువర్ణ భర్త రామచంద్రయ్య	203	203	203	203	-	-	-	-	-
413	203 139	లావుని పల్లి	మెట్ట	60	యంజాల అందాలు భర్త యాదయ్య	203	203	203	203	-	-	-	-	-
414	203 140	లావుని పల్లి	మెట్ట	60	దోడి యాదమ్మ భర్త ముత్తయ్య	203	203	203	203	-	-	-	-	-
415	203 141	లావుని పల్లి	మెట్ట	60	దోడి సత్తమ్మ భర్త ఎల్లయ్య	203	203	203	203	-	-	-	-	-
416	203 142	లావుని పల్లి	మెట్ట	60	వెంటిద్దు లక్ష్మమ్మ భర్త సత్తయ్య	203	203	203	203	-	-	-	-	-
417	203 143	లావుని పల్లి	మెట్ట	60	మన్నెంపు ఈరమ్మ భర్త రాములు	203	203	203	203	-	-	-	-	-
418	203 144	లావుని పల్లి	మెట్ట	60	కొలుకులపల్లి భారతమ్మ భర్త పెంటయ్య	203	203	203	203	-	-	-	-	-
419	203 145	లావుని పల్లి	మెట్ట	60	గోరింకల పద్మ భర్త భాస్కర్	203	203	203	203	-	-	-	-	-
420	203 146	లావుని పల్లి	మెట్ట	60	గోరింకల మాధవి భర్త వెంకటేష్	203	203	203	203	-	-	-	-	-
421	203 147	లావుని పల్లి	మెట్ట	60	గుడిశే మల్లమ్మ భర్త నర్సింహ్మా	203	203	203	203	-	-	-	-	-
422	203 148	లావుని పల్లి	మెట్ట	60	ఎస్.కె.సినాజ్ భర్త షేక్ సి ముషాహీ	203	203	203	203	-	-	-	-	-
423	203 149	లావుని పల్లి	మెట్ట	60	వెంటిద్దు స్వరూప భర్త నర్సింహ్మా	203	203	203	203	-	-	-	-	-
424	203 150	లావుని పల్లి	మెట్ట	60	బండారి హంసమ్మ భర్త సత్తయ్య	203	203	203	203	-	-	-	-	-
425	203 151	లావుని పల్లి	మెట్ట	60	ఎం.అనిత భర్త యాదయ్య	203	203	203	203	-	-	-	-	-
426	203 152	లావుని పల్లి	మెట్ట	60	ఆర్.రాణి భర్త రాజు	203	203	203	203	-	-	-	-	-
427	203 153	లావుని పల్లి	మెట్ట	60	జబ్లీ లక్ష్మమ్మ భర్త నర్సింహ్మా	203	203	203	203	-	-	-	-	-
428	203 154	లావుని పల్లి	మెట్ట	60	సన్నాయిల మాధవి భర్త శ్రీనివాస్	203	203	203	203	-	-	-	-	-
429	203 155	లావుని పల్లి	మెట్ట	60	సన్నాయిల మంగ భర్త లక్ష్మీనారాయణ	203	203	203	203	-	-	-	-	-
430	203 156	లావుని పల్లి	మెట్ట	60	మేకల యాదమ్మ భర్త యాదయ్య	203	203	203	203	-	-	-	-	-
431	203 157	లావుని పల్లి	మెట్ట	60	పెర్క రమాదేవి భర్త రమేష్	203	203	203	203	-	-	-	-	-
432	203 158	లావుని పల్లి	మెట్ట	60	జెల్జీ ఉషారాణి భర్త సత్యనారాయణ	203	203	203	203	-	-	-	-	-
433	203 159	లావుని పల్లి	మెట్ట	60	జెల్జీ పారిజాత భర్త అంజనేయులు	203	203	203	203	-	-	-	-	-
434	203 160	లావుని పల్లి	మెట్ట	60	మాకల వెంకటమ్మ భర్త అంజయ్య	203	203	203	203	-	-	-	-	-
435	203 161	లావుని పల్లి	మెట్ట	60	నల్ల పద్మ భర్త నర్సింహ్మా	203	203	203	203	-	-	-	-	-
436	203 162	లావుని పల్లి	మెట్ట	60	నల్ల సుశీల భర్త యాదగిరి	203	203	203	203	-	-	-	-	-
437	203 163	లావుని పల్లి	మెట్ట	60	హనుమండ్ల లక్ష్మమ్మ భర్త అంజయ్య	203	203	203	203	-	-	-	-	-
438	164	లావుని పల్లి	మెట్ట	60	నల్ల యాదమ్మ భర్త పోచయ్య	203	203	203	203	-	-	-	-	-
439	203 165	లావుని పల్లి	మెట్ట	60	కంగులి శంకరమ్మ భర్త అంజయ్య	203	203	203	203	-	-	-	-	-
440	203 166	లావుని పల్లి	మెట్ట	60	జబ్లీ నవనీత భర్త సత్యనారాయణ	203	203	203	203	-	-	-	-	-
441	167	లావుని పల్లి	మెట్ట	60	సింగారం రాణి భర్త చిన్నరాములు	203	203	203	203	-	-	-	-	-
442	203 168	లావుని పల్లి	మెట్ట	60	అంకర్ల వరలక్ష్మి భర్త నరేందర్	203	203	203	203	-	-	-	-	-
443	203 169	లావుని పల్లి	మెట్ట	60	కంగుల పోచమ్మ భర్త వెంకటయ్య	203	203	203	203	-	-	-	-	-
444	203 170	లావుని పల్లి	మెట్ట	60	బుయ్య సుజాత భర్త కిష్టయ్య	203	203	203	203	-	-	-	-	-
445	203 171	లావుని పల్లి	మెట్ట	60	మేకల మణెమ్మ భర్త సత్తయ్య	203	203	203	203	-	-	-	-	-
446	203 172	లావుని పల్లి	మెట్ట	60	సింగారం పద్మ భర్త వెంకటయ్య	203	203	203	203	-	-	-	-	-
447	203 173	లావుని పల్లి	మెట్ట	60	అంకర్ల లలిత భర్త జితేంద్ర	203	203	203	203	-	-	-	-	-
448	203 174	లావుని పల్లి	మెట్ట	60	సూరిశెట్టి సంత లక్ష్మి భర్త శ్రీనివాస్	203	203	203	203	-	-	-	-	-
449	203 175	లావుని పల్లి	మెట్ట	60	ఖానాపురం వసంత భర్త శ్రీధర్	203	203	203	203	-	-	-	-	-
450	203 176	లావుని పల్లి	మెట్ట	60	మేకల యశోద భర్త వెంకటయ్య	203	203	203	203	-	-	-	-	-
451	203 177	లావుని పల్లి	మెట్ట	60	బుయ్య అందాలు భర్త బాల్‌రాజ్	203	203	203	203	-	-	-	-	-
452	203 178	లావుని పల్లి	మెట్ట	60	జెల్జీ మంజుల భర్త యాదయ్య	203	203	203	203	-	-	-	-	-
453	203 179	లావుని పల్లి	మెట్ట	60	ఖానాపురం సంతోష భర్త వెంకటేష్	203	203	203	203	-	-	-	-	-
454	203 180	లావుని పల్లి	మెట్ట	60	శ్రీరాం సంతోష భర్త రమేష్	203	203	203	203	-	-	-	-	-
455	203 181	లావుని పల్లి	మెట్ట	60	మక్కల అలివేలు భర్త మల్లేష్	203	203	203	203	-	-	-	-	-
456	203 182	లావుని పల్లి	మెట్ట	60	బుయ్య బాలమణి భర్త యాదయ్య	203	203	203	203	-	-	-	-	-
457	203 183	లావుని పల్లి	మెట్ట	60	పి.మంగమ్మ భర్త శివశంకర్	203	203	203	203	-	-	-	-	-
458	203 184	లావుని పల్లి	మెట్ట	60	రాచూరి పోలమ్మ భర్త మల్లేష్	203	203	203	203	-	-	-	-	-
459	203 185	లావుని పల్లి	మెట్ట	60	దొంకని సువర్ణ భర్త సత్యనారాయణ	203	203	203	203	-	-	-	-	-
460	203 186	లావుని పల్లి	మెట్ట	60	అతీఫా బేగం భర్త గౌస్	203	203	203	203	-	-	-	-	-
461	203 187	లావుని పల్లి	మెట్ట	60	వల్లపు లక్ష్మమ్మ భర్త నర్సింహ్మా	203	203	203	203	-	-	-	-	-
462	203 188	లావుని పల్లి	మెట్ట	60	రేష్మ భర్త ఎం.డి.జహంగీర్	203	203	203	203	-	-	-	-	-
463	203 189	లావుని పల్లి	మెట్ట	60	బుయ్య లలిత భర్త అల్లనపులు	203	203	203	203	-	-	-	-	-
464	203 190	లావుని పల్లి	మెట్ట	60	రాసూరి సంతోష భర్త శ్రీశైలం	203	203	203	203	-	-	-	-	-
465	203 191	లావుని పల్లి	మెట్ట	60	పాశం అరుణ భర్త యాదగిరి	203	203	203	203	-	-	-	-	-
466	203 192	లావుని పల్లి	మెట్ట	60	మక్కల లలిత భర్త రాజు	203	203	203	203	-	-	-	-	-
467	203 193	లావుని పల్లి	మెట్ట	60	బండారు నిర్మల భర్త జంగయ్య	203	203	203	203	-	-	-	-	-
468	203 194	లావుని పల్లి	మెట్ట	60	బుయ్య వెంకమ్మ భర్త మల్లేష్	203	203	203	203	-	-	-	-	-
469	203 195	లావుని పల్లి	మెట్ట	60	పాశం సౌజన్య భర్త శ్రీనివాస్ గౌడ్	203	203	203	203	-	-	-	-	-
470	203 196	లావుని పల్లి	మెట్ట	60	దోర్నాల యాదమ్మ భర్త క్రిష్ణ	203	203	203	203	-	-	-	-	-
471	203 197	లావుని పల్లి	మెట్ట	60	ఖానాపురం ఇందిరమ్మ భర్త నర్సింహ్మా	203	203	203	203	-	-	-	-	-
472	203 198	లావుని పల్లి	మెట్ట	60	జెల్జీ లలిత భర్త ముత్యాలు	203	203	203	203	-	-	-	-	-
473	203 199	లావుని పల్లి	మెట్ట	60	బండారు అమృత భర్త శ్రీనివాస్	203	203	203	203	-	-	-	-	-
474	203 200	లావుని పల్లి	మెట్ట	60	బండారు బాలమ్మ భర్త వెంకటేష్	203	203	203	203	-	-	-	-	-
475	203 201	లావుని పల్లి	మెట్ట	60	ఖానాపురం అనిత భర్త నర్సింహ్మా	203	203	203	203	-	-	-	-	-
476	203 202	లావుని పల్లి	మెట్ట	60	కంగుల ఇందిరమ్మ భర్త లలిత	203	203	203	203	-	-	-	-	-
477	203 203	లావుని పల్లి	మెట్ట	60	రాజుల మంజుల భర్త బీరప్ప	203	203	203	203	-	-	-	-	-
478	203 204	లావుని పల్లి	మెట్ట	60	బైరెండ్ల లక్ష్మి భర్త శ్రీశైలం	203	203	203	203	-	-	-	-	-
479	203 205	లావుని పల్లి	మెట్ట	60	అంకర్ల లావణ్య భర్త గణేష్	203	203	203	203	-	-	-	-	-
480	203 206	లావుని పల్లి	మెట్ట	60	పాశం సౌజన్య భర్త శ్రీనివాస్ గౌడ్	203	203	203	203	-	-	-	-	-
481	203 207	లావుని పల్లి	మెట్ట	60	నిరుడి శ్యామల భర్త ధర్మ	203	203	203	203	-	-	-	-	-
482	203 208	లావుని పల్లి	మెట్ట	60	మక్కల లక్ష్మమ్మ భర్త క్రిష్ణ	203	203	203	203	-	-	-	-	-
483	203 209	లావుని పల్లి	మెట్ట	60	రాచకొండ రాజమణి భర్త బీరాచారి	203	203	203	203	-	-	-	-	-
484	203 210	లావుని పల్లి	మెట్ట	60	మక్కల మైసమ్మ భర్త శోభన్	203	203	203	203	-	-	-	-	-
485	203 211	లావుని పల్లి	మెట్ట	60	మోత్కు వాణి భర్త చందు	203	203	203	203	-	-	-	-	-
486	203 212	లావుని పల్లి	మెట్ట	60	వల్లపు రాములమ్మ భర్త ఎల్లయ్య	203	203	203	203	-	-	-	-	-
487	203 213	లావుని పల్లి	మెట్ట	60	కరిరున్నిసా భర్త అఫ్జల్	203	203	203	203	-	-	-	-	-
488	203 214	లావుని పల్లి	మెట్ట	60	దొంకని వాసవి భర్త యాదగిరి గౌడ్	203	203	203	203	-	-	-	-	-
489	203 215	లావుని పల్లి	మెట్ట	60	ఎస్.డి.రయాసబేగం భర్త వాయేదలి	203	203	203	203	-	-	-	-	-
490	203 216	లావుని పల్లి	మెట్ట	60	పోలగని ప్రవలిక భర్త మహేష్	203	203	203	203	-	-	-	-	-
491	203 217	లావుని పల్లి	మెట్ట	60	దోర్నాల పద్మమ్మ భర్త శివలింగం	203	203	203	203	-	-	-	-	-
492	203 218	లావుని పల్లి	మెట్ట	60	ఆలేటి పద్మ భర్త శివరాజ్	203	203	203	203	-	-	-	-	-
493	203 219	లావుని పల్లి	మెట్ట	60	జగ్గారం నాగలక్ష్మి భర్త పాండు	203	203	203	203	-	-	-	-	-


(మిగతా 8వ పేజీలో)

కమిడియన్ సినిమాతో రీ ఎంట్రీ?

హిట్లర్, బావగారూ బాగున్నారా సినిమాల్లో మెగాస్టార్ చిరంజీవికి ధీటుగా స్టెప్పులు వేసిన హీరోయిన్ రంభ చిత్ర పరిశ్రమకు దూరమైనా ఆమెను ఎవరూ మర్చిపోలేదు. ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో అచ్చం దివ్యభారతిలా ఉందంటూ ఆమెను ఆకాశానికి ఎత్తేశారు. డ్యాన్సింగ్ గ్రేస్‌తో పాటు మంచి యాక్టింగ్ టాలెంట్ ఉన్న రంభ తెలుగులో అగ్ర హీరోలు అందరి సరసన ఎన్నో సూపర్‌హిట్ సినిమాలు చేసి ప్రేక్షకులను అలరించింది. ఆమె తెలుగులో చివరిగా కనిపించిన సినిమా 2008లో వచ్చిన 'దొంగసచ్చినోళ్లు'. పెళ్లయ్యాక సినిమాలు మానేసి పూర్తిగా కుటుంబానికి అంకితమై పోయింది రంభ. ప్రస్తుతం చెన్నైలో ఉంటున్న ఆమె వ్యాపారవేత్త అయిన తన భర్తతో విడాకులు కోరుతూ కోర్టుకు వెళ్లిందని కోలీవుడ్ టాక్. అయితే త్వరలో రంభ తెలుగులో రీ ఎంట్రీ ఇవ్వనుందని సమాచారం. కమిడియన్ సప్తగిరి హీరోగా రూపొందే సినిమాలో ఓ కీలక పాత్రకు ఆమె ఓకే చెప్పినట్టు తెలిసింది. అల్లరి నరేష్‌తో సిద్ధు ఫ్రం శ్రీకాకుళం సినిమా తీసిన దర్శకుడు ఈశ్వర్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నాడు. అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందే ఈ సినిమాలో రంభ పాత్ర ఎలా ఉంటుందనేది ఇంకా తెలియరాలేదు. త్వరలో షూటింగ్ ప్రారంభమయ్యే ఈ మూవీ టైటిల్ ఇంకా ఖరారు కాలేదు.


రంభ

క్రియేటివ్ లవ్‌స్టోరీ


శర్వానంద్

శర్వానంద్ కథానాయకుడిగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'పడి పడి లేచే మనసు'. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి, ప్రసాద్ చుక్కపల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సాయిపల్లవి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను మంగళవారం శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు సుధాకర్ చెరుకూరి, ప్రసాద్ చుక్కపల్లి మాట్లాడుతూ ''డిఫరెంట్, క్రియేటివ్ లవ్ స్టోరీ 'పడి పడి లేచే మనసు'. మంగళవారం శర్వానంద్ పుట్టిన రోజు సందర్భంగా సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రస్తుతం కోల్‌కతాలో శర్వానంద్, సాయి పల్లవి, మురళీశర్మల కాంబినేషన్‌లో కీలక సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. వెంకట్ మాస్టర్ నేతృత్వంలోని కొన్ని యాక్షన్ సీన్స్ కూడా ఈ షెడ్యూల్‌లోనే షూట్ చేయనున్నాం. విశాల్ చంద్రశేఖర్ సంగీతం, జయకృష్ణ సినిమాటోగ్రఫీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణలుగా నిలవనున్నాయి''అని అన్నారు. ప్రియారామన్, వెన్నెల కిషోర్, కళ్యాణి నటరాజన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరాః జయకృష్ణ గుమ్మడి, సంగీతంః విశాల్ చంద్రశేఖర్, ఫైట్స్ః వెంకట్, అంబుఅరివ్.


కణం' ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో సాయి పల్లవి, విజయ్, బివిఎస్ఎన్ ప్రసాద్, ఎన్‌వి ప్రసాద్, జెమిని కిరణ్ తదితరులు

తల్లి, బిడ్డకు మధ్య అనుబంధం

నాగశౌర్య, సాయిపల్లవి జంటగా ఎన్.వి.ఆర్. సినిమా సమర్పణలో లైకా ప్రొడక్షన్స్ పతాకంపై విజయ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కణం'. ఈ చిత్రం ఈనెలలోనే విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ హైదరాబాద్‌లో జరిగింది. కార్యక్రమంలో దర్శకుడు విజయ్ మాట్లాడుతూ ''మంచి సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. 'కణం' చిత్రాన్ని తెలుగు, తమిళంలో తెరకెక్కించాం. ఎన్.వి.ప్రసాద్ ఈ సినిమాను విడుదల చేయడానికి ముందుకు వచ్చారు. 2013లో ఈ సినిమా స్టోరీ లైన్ అనుకున్నాను. మంచి సమయం కోసం ఎదురుచూసి ఇప్పుడు ఈ సినిమాను తెరకెక్కించాను. సాయిపల్లవి, వెరోనికా, నాగశౌర్యలు అద్భుతంగా నటించారు''అని అన్నారు. సాయి పల్లవి మాట్లాడుతూ ''తల్లికి, బిడ్డకు మధ్య ఉన్న అనుబంధం, తపనే ఈ సినిమా కథ. ఈ సినిమాకు ఎమోషనల్‌గా కనెక్ట్ అయి చేశాను. ఇందులో నటించడం వల్ల వెరోనికాతో మంచి అనుబంధం ఏర్పడింది. దర్శకుడు విజయ్ సినిమాను చక్కగా తెరకెక్కించారు. నాగశౌర్య అద్భుతంగా నటించారు.
ఫిదా, ఎంసిఎ సినిమాలను ప్రేక్షకులు ఎలాగైతే ఆదరించారో ఈ సినిమాను కూడా అలాగే ఆదరిస్తారనే నమ్మకముంది. ఇలాంటి కథను నమ్మి సినిమాను నిర్మించిన లైకా ప్రొడక్షన్స్‌కు థాంక్స్''అని తెలిపారు. ఎన్.వి.ప్రసాద్ మాట్లాడుతూ ''కణం సినిమాను తెలుగులో మా ఎన్.వి.ఆర్. సినిమా బ్యానర్‌పై విడుదల చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. నాగశౌర్య, సాయిపల్లవి ఇద్దరూ హ్యాట్రిక్ సక్సెస్‌లను ఈ సినిమాతో సాధించాలని కోరుకుంటున్నాను.
శామ్ అద్భుతమైన సంగీతాన్ని అందించాడు. సినిమాలో వెరోనికా అనే చిన్న పాప అద్భుతమైన పాత్రలో నటించింది. దర్శకుడు విజయ్ ఓ మంచి ఉద్దేశంతో ఈ సినిమాను తీశారు. ఆ ఉద్దేశం నెరవేరాలని కోరుకుంటున్నాను. సినిమాను ఇంత గ్రాండియర్‌గా 37 రోజుల్లో పూర్తి చేయడమంటే చిన్న విషయం కాదు''అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెమిని కిరణ్, బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, శానం నాగ అశోక్‌కుమార్, నిరవ్ షాతో పాటు చిత్ర బృందం పాల్గొంది.



మేజర్ రవి, ఎ.యన్.బాలాజీ, మోహన్‌లాల్

యదార్థ సంఘటనల ఆధారంగా

ఇండియాపాక్ సరిహద్దులలో 1971లో జరిగిన యదార్థ సంఘటనలను ఆధారంగా చేసుకొని మలయాళంలో రూపొందిన చిత్రం '1971 బియాండ్ బోర్డర్స్'. మలయాళం సూపర్‌స్టార్ మోహన్‌లాల్, యంగ్ హీరో అల్లు శిరీస్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి మేజర్ రవి దర్శకుడు. గత ఏడాది మలయాళంలో ఘన విజయం సాధించిన ఈ చిత్రాన్ని జాష్ రాజ్ ప్రొడక్షన్స్, శ్రీలక్ష్మి జ్యోతి క్రియేషన్స్ బ్యానర్‌లపై ఎ.యన్.బాలాజీ తెలుగులోకి 'యుద్ధభూమి' పేరుతో విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం ట్రైలర్‌ను మోహన్‌లాల్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మోహన్‌లాల్ మాట్లాడుతూ ''మేజర్ రవి అద్భుతమైన దర్శకుడు. ఆర్మీలో ఆయన చాలా కాలం పనిచేయడంతో ఆర్మీ బ్యాక్‌డ్రాప్‌లో ఇప్పటివరకు పది సినిమాలు తీశారు. ఇందులో ఐదు సినిమాలు నాతోనే చేశారు. తెలుగులో వస్తున్న 'యుద్ధభూమి' నాకు చాలా సంతృప్తినిచ్చింది. సహజత్వానికి దగ్గరగా ఉండేలా దేశ సరిహద్దుల్లో చాలా వరకు సినిమాను తెరకెక్కించడం జరిగింది. అల్లు శిరీష్ చక్కగా నటించాడు. తెలుగులో కూడా ఈ చిత్రం మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను''అని అన్నారు. దర్శకుడు మేజర్ రవి మాట్లాడుతూ ''1971లో ఇండోపాక్ బోర్డర్‌లో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. దేశం కోసం తప్ప సరిహద్దులలో ఉండే సైనికులకు వ్యక్తిగతంగా ఎలాంటి శతృత్వం ఉండదు. మన సైనికులకు దేశభక్తి ఉన్నట్టే వాళ్లకు కూడా దేశభక్తి ఉంటుంది. ఇలా ఇరువైపుల సైనికుల భావోద్వేగాలు, బాధలు, బాధ్యతలతో ఒక ఎమోషనల్ డ్రామాగా ఈ సినిమా తీయడం జరిగింది. ఈ చిత్రంలో మేజర్‌గా మోహన్‌లాల్, సైనికునిగా అల్లుశిరీష్ నటించారు. ఇరువురు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. ఖచ్చితంగా తెలుగు ప్రేక్షకులకు ఈ చిత్రం నచ్చుతుంది''అని తెలిపారు. నిర్మాత ఎ.యన్.బాలాజీ మాట్లాడుతూ ''ప్రస్తుతం సినిమా అనువాద కార్యక్రమాలు చివరి దశలో ఉన్నాయి. ఈ చిత్ర దర్శకుడు నిజ జీవితంలో మేజర్ కావడంతో 'యుద్ధభూమి' చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. తనలో ఉన్న దేశభక్తికి మచ్చుతునక ఈ చిత్రం. తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా ఈ చిత్రం అనువాద కార్యక్రమాలు చేస్తున్నాం. త్వరలోనే హైదరాబాద్‌లో గ్రాండ్‌గా చేయనున్న ప్రీ రిలీజ్ ఫంక్షన్‌కు మోహన్‌లాల్, అల్లుశిరీష్‌తో పాటు చిత్ర దర్శకుడు హాజరుకానున్నారు''అని పేర్కొన్నారు.

ఒకేసారి మూడు చిత్రాల నిర్మాణానికి సన్నాహాలు

పెళ్లిచూపులు, అర్జున్ రెడ్డి చిత్రాలతో యూత్‌లో మంచి క్రేజ్‌ను సంపాదించుకున్న యంగ్ హీరో విజయ్ దేవరకొండ. తాజాగా అతను కథానాయకుడిగా నటించిన చిత్రం 'ఏ మంత్రం వేసావె'. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మల్కాపురం శివకుమార్ సమర్పిస్తున్న ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మల్కాపురం శివకుమార్ చెప్పిన సినిమా విశేషాలు...


మల్కాపురం శివకుమార్

కొత్తదనం మెప్పిస్తుంది...
ఈతరం మనోభావాల్ని ప్రతిబింబించే రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'ఏ మంత్రం వేసావె'. థ్రిల్లర్ అంశాల కలబోతగా ఆద్యంతం ఆసక్తికరంగా సినిమా సాగుతుంది. చిత్ర కథాంశంలోని కొత్తదనం ప్రతి ఒక్కరిని మెప్పిస్తుంది.

కథానాయకుడిని ఎలా మార్చింది...
ఈ సినిమాలో కథానాయకుడికి కంప్యూటర్ గేమ్స్ అంటే చాలా ఇష్టం. అవే సర్వస్వంగా గడుపుతుంటాడు. ఒక అమ్మాయి పరిచయం అతని జీవిత గమనాన్ని ఎలా మార్చివేసింది? అతను ఎలా ప్రయోజకుడయ్యాడు? అన్నదే చిత్ర ఇతివృత్తం.

అద్భుతమైన స్పందన...
'ఏ మంత్రం వేసావె'లో విజయ్ పాత్ర చిత్రణ నవ్య పంథాలో ఉంటుంది. నేటి యువతీ యువకులు అందరూ అతని పాత్రతో కనెక్ట్ అవుతారు. సినిమా ట్రైలర్లు, పాటలకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. పరిశ్రమలోని ప్రముఖులు చాలా మంది సినిమా చూసి బాగుందని ప్రశంసించారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1000 థియేటర్లలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నాం.

ఆ స్థాయిలో అంచనాలు భావ్యం కాదు...
'అర్జున్‌రెడ్డి' చిత్రంతో విజయ్ దేవరకొండ యువతలో తిరుగులేని క్రేజ్ సంపాదించుకున్నాడు. ఆ సంచలన విజయం తర్వాత వస్తున్న సినిమా కాబట్టి ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉండటం సహజం. ఆ సినిమా స్థాయిలో అంచనాలు పెట్టుకోవడం భావ్యం కాదు.

మూడు సినిమాలకు హీరోలు ఖరారు...
ప్రస్తుతం మా సంస్థలో మూడు చిత్రాలు ప్రీ ప్రొడక్షన్ వర్క్ దశలో ఉన్నాయి. స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. ద్రోణ చిత్రాన్ని రూపొందించిన కుమార్ దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాను. రవిచంద్ర దర్శకత్వంలో ఓ వినూత్న కథా చిత్రాన్ని తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ప్రస్తుతం నటీనటుల ఎంపిక జరుగుతోంది. కన్నడంలో మంచి పేరున్న రఘురాజ్ దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాం. ఏక కాలంలో ఈ మూడు చిత్రాల నిర్మాణాల్ని చేపడుతాం. ఈ చిత్రాలకు హీరోలు కూడా దాదాపుగా ఖరారయ్యారు.వారి పేర్లు త్వరలో వెల్లడిస్తాం.

హిందీలో ఆ చిత్రం రీమేక్...
నా కెరీర్‌లో 'సూర్య వర్సెస్ సూర్య' చిత్రం వ్యక్తిగతంగా నాకెంతో సంతృప్తి నిచ్చింది. సృజనాత్మకత మేళవించిన ఇతివృత్తంతో తెరకెక్కిన చిత్రమిది. ఈ సినిమాను హిందీలో అగ్రహీరోతో రీమేక్ చేసే సన్నాహాల్లో ఉన్నాను.

వైవిధ్యమైన పాత్రలు చేస్తూ వరుస విజయాలతో దూసుకుపోతున్న యువ కథానాయకుడు నిఖిల్ నటిస్తున్న 15వ చిత్రం 'కిరాక్ పార్టీ'. ఈ చిత్రంలో సిమ్రాన్ పర్దీనా, సంయుక్త హెగ్డేలు కథానాయికలు. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వంలో ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 16న విడుదలకానుంది. ఈ సందర్భంగా నిఖిల్‌తో ఇంటర్వ్యూ విశేషాలు...


నిఖిల్

ఆ అంశాలే నాకు నచ్చాయి

కాలేజ్ బ్యాక్ డ్రాప్‌తో...
'హ్యాపీడేస్' చిత్రం తర్వాత నేను చేసిన ఫుల్‌లెంగ్త్ కాలేజ్ బ్యాక్ డ్రాప్ సినిమా ఇది. నా కెరీర్‌లో ఇది స్పెషల్ మూవీగా నిలుస్తుంది. ఈ చిత్రంతో మరో విజయాన్ని అందుకుంటానన్న నమ్మకముంది.

స్టూడెంట్ లీడర్‌గా...
సినిమాలో స్టూడెంట్ లీడర్ పాత్ర నాది. ఇప్పటివరకు నేను చేసిన అన్ని పాత్రలకంటే ఇదే బెస్ట్ క్యారెక్టర్ అని చెప్పగలను. ఈ సినిమా విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.

ఆద్యంతం యూత్‌ను అలరించే...
ఓ కాలేజీలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో చేరిన ఓ సాదా సీదా కుర్రాడు చివరి సంవత్సరం వచ్చే సరికి స్టూడెంట్ లీడర్ ఎలా అయ్యాడు అనేది సినిమాలో ఆసక్తికరంగా ఉంటుంది. ఆద్యంతం యూత్‌ను అలరించే కథాంశంతో సినిమా తెరకెక్కింది.

ఫుల్‌లెంగ్త్ ఎంటర్‌టైనర్‌గా...
ఇంజనీరింగ్ అంటే చాలా సాధారణమైపోయిన ఈరోజుల్లో నిరుద్యోగ సమస్య ఎలా ఉంది? దాంతో పాటు ఒక అమ్మాయి గురించి చేసే చెడు కామెంట్స్ భవిష్యత్తులో ఆమెపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయి వంటి అంశాలను కూడా సినిమాలో చూపించడం జరిగింది. ఈ అంశాలు నాకెంతగానో నచ్చాయి. ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైనర్‌గా సినిమా తెరకెక్కింది.

పెద్దగా తేడాలు ఉండవు...
ఒరిజినల్ కన్నడ వర్షన్ సినిమాకు ఈ చిత్రానికి పెద్దగా తేడాలేమీ ఉండవు. కన్నడ వర్షన్ నిడివి 3 గంటలు ఉంటే... తెలుగులో రెండు గంటల ఇరవై నిమిషాలు సినిమా ఉంటుంది. మనకు అవసరం లేని కొన్ని కామెడీ సీన్స్, ఐటమ్ సాంగ్స్ తొలగించాం.

నిజంగా గొప్ప విషయం...
చందూ మొండేటి, సుధీర్‌వర్మలు ఈ సినిమాకు పనిచేయడంతో ఎంతో ఆనందంగా అనిపించింది. ఒకవైపు వాళ్ల సినిమాలతో బిజీగా ఉంటూనే మా సినిమాకు సమయాన్ని కేటాయించడమనేది నిజంగా గొప్ప విషయం. వాళ్లిద్దరూ, దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి నాకు మంచి మిత్రులు.

చేతులు చాచి... యుగములు వేచి


డి.వెంకటేష్, యం.యం.శ్రీలేఖ

అంజలి, ఆండ్రియా, వసంత్ రవి ప్రధాన పాత్రల్లో రామ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'తారామణి'. ఈ చిత్రం తమిళ్‌లో ఘన విజయం సాధించింది. ఈ చిత్రాన్ని తెలుగులో అదే పేరుతో జె.ఎస్.కె. ఫిలిం కార్పొరేషన్ సమర్పణలో డి.వి. సినీ క్రియేషన్స్ పతాకంపై నిర్మాత డి.వెంకటేష్ విడుదల చేస్తున్నారు. ఈ చిత్రంలోని 'చేతులు చాచి... యుగములు వేచి, నీకై ఎదురుచూస్తుంటాలే... నీ కనుమేరల దారులలోన... నా ఎద లాంతర వెలుగయ్యాలే...' అంటూ సాగే మొదటి పాటను సంగీత దర్శకురాలు, గాయని యం.యం.శ్రీలేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా యం.యం.శ్రీలేఖ మాట్లాడుతూ ''తారామణి చిత్రంలోని మొదటి పాటను విడుదల చేయడం ఆనందంగా ఉంది. ఇది సాధారణమైన సినిమా కాదు. సమకాలీన అంశాలతో తెరకెక్కిన చిత్రమిది. అన్ని ఎలిమెంట్స్ ఉంటూనే మహిళలకు బాగా కనెక్ట్ అయ్యే సినిమా ఇది. మహిళలు ఎలా కష్టపడుతున్నారు, కుటుంబ సమస్యలను ఎలా అధిగమిస్తున్నారు? అనేది ఈ సినిమాలో చూపించారు. వీటితో పాటు లవ్, ఎమోషన్... ఇలా అన్నీ కలిసి ఉన్న ఈ సినిమాను నిర్మాత వెంకటేష్ తెలుగులో విడుదల చేస్తున్నారు. యువన్ శంకర్‌రాజా అద్భుతమైన పాటలను అందించారు. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నాను''అని అన్నారు. నిర్మాత డి.వెంకటేష్ మాట్లాడుతూ ''ఈ చిత్రం మహిళా ప్రేక్షకులకు ఎంతగానో నచ్చుతుంది. తమిళ్‌లో ఏడు, ఎనిమిది వారాలు ఆడి మంచి కలెక్షన్స్ రాబట్టిన సినిమా ఇది. తెలుగులో అంతకంటే పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను''అని చెప్పారు.


నిత్యాశెట్టి, నిరోష, సుధాకర్ కొమాకుల

అన్ని రకాల భావోద్వేగాలతో...

'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' ఫేమ్ సుధాకర్ కొంత విరామం తర్వాత 'నువ్వు తోపురా' చిత్రంతో మళ్లీ వెండితెరపై కనువిందు చేసేందుకు సన్నద్ధమవుతున్నాడు. హరనాథ్ బాబు.బి దర్శకత్వంలో యునైటెడ్ ఫిలిమ్స్ పతాకంపై డి.శ్రీకాంత్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది. ఈ సందర్భంగా హీరో సుధాకర్ కొమాకుల మాట్లాడుతూ ''ఈ చిత్రంలో నా పాత్ర అన్ని భావోద్వేగాలను కలగలిపి వినూత్నంగా ఉంటుంది. యువతరం తమను తాము ఈ పాత్రలో చూసుకుంటారు. ఈ చిత్రం నన్ను మరో మెట్టుపైకి ఎక్కేలా చేస్తుందని నమ్ముతున్నాను''అని అన్నారు. నిర్మాత డి.శ్రీకాంత్ మాట్లాడుతూ ''ఈ సినిమా చిత్రీకరణను 70 శాతం అమెరికాలో, 30 శాతం ఇండియాలో షూట్ చేశాం. హాలీవుడ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. దర్శకుడు హరినాథ్ బాబు ఈ చిత్రాన్ని చక్కగా తెరకెక్కించారు. షూటింగ్ పూర్తిచేసుకున్న చిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్‌లో ఉంది. త్వరలోనే చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం''అని చెప్పారు. సుధాకర్ కొమాకుల, నిత్యాశెట్టి, నిరోష, రవివర్మ, శ్రీధరన్, దివ్యారెడ్డి, జెమిని సురేష్, దువ్వాసి మోహన్ ముఖ్య పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీః ప్రకాష్ వేలాయుధం, కథ, మాటలుః అజ్జు మహంకాళి, కొరియోగ్రఫీః విశ్వ రఘు, విజయ్ ప్రకాష్, ఎడిటర్ః ఎస్.బి.ఉద్ధవ్.

సమ్‌థింగ్ స్పెషల్ రోల్‌లో...


కత్రినాకైఫ్

బాలీవుడ్‌లో ఈ సంవత్సరం రాబోతున్న మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్టుల్లో 'జీరో' ఒకటి. సూపర్‌స్టార్ షారుఖ్‌ఖాన్ హీరోగా అతని భార్య గౌరీఖాన్ స్వీయ నిర్మాణంలో ఆనంద్ ఎల్.రాయ్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. వంద కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో చాలా విశేషాలు ఉన్నాయి. షారుఖ్‌తో పాటు ఇతర కీలక పాత్రధారులు కొందరు ఇందులో మరుగుజ్జులుగా కనిపిస్తారు. కానీ ఆ ఎపిసోడ్ కొంతవరకే ఉంటుందట. సినిమా కథాంశాన్ని ఎవరూ ఊహించని రీతిలో ప్రేక్షకులను థ్రిల్ చేసేవిధంగా తీర్చిదిద్దానని దర్శకుడు ఆనంద్ ఎల్.రాయ్ చెబుతున్నాడు. సినిమాలో కత్రినాకైఫ్, అనుష్క శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇందులో కత్రినా సినిమాల్లో నటించే హీరోయిన్ పాత్రను పోషిస్తోంది. తనను పిచ్చిగా ఆరాధించే పాత్రలో షారుఖ్‌ఖాన్ నటిస్తుండగా... షారుఖ్‌ను ప్రాణంకంటే ఎక్కువగా ప్రేమించే పాత్రను అనుష్క శర్మ చేస్తోంది. అయితే కత్రినా పాత్ర సమ్‌థింగ్ స్పెషల్‌గా ఉంటుందని సమాచారం. 'టైగర్ జిందాహై' సక్సెస్‌తో జోష్ మీదున్న కత్రినా 'జీరో' మూవీ తనకు మరో మేజర్ బ్రేక్‌నిస్తుందని నమ్ముతోంది. తన కెరీర్‌లో ఈ చిత్రం ఓ మైలురాయిగా నిలుస్తుందని ఆమె చెప్పింది.

45 రోజుల్లో పాస్‌పోర్ట్ వివరాలివ్వండి

న్యూఢిల్లీ: వేల కోట్ల బ్యాంక్ రుణాలను ఎగవేసి విదేశాలకు పారిపోయిన నీరవ్ మోడీ, విజయ్ మాల్యా ఉదంతాల దృష్ట్యా ప్రభుత్వ బ్యాంకులకు సూచనలు చేసింది. పిఎస్‌యు బ్యాంకుల్లో రూ.50 కోట్లకు పైగా రుణాలు తీసుకున్న వారి పాస్‌పోర్ట్ వివరాలు 45 రోజుల్లోగా అందజేయాలని ఆదేశించింది. జాబ్ నేషనల్ బ్యాంక్‌లో భారీ కుంభకోణం వెలుగుచూసిన నేపథ్యంలో మోసగాళ్లు బ్యాంకులకు వేలకోట్ల రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోకుండా నివారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే పాస్‌పోర్టు వివరాలను తీసుకోవాలని అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశించింది. భారీ మొత్తంలో రుణాలు తీసుకొని మోసగాళ్లు విదేశాలకు పారిపోకుండా నిలువరించేందుకు ఇలాంటి చర్యలు ఉపయోగపడతాయని అధికారి ఒకరు తెలిపారు. ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లోనే తీసుకువచ్చేందుకు సిద్ధమైంది. బ్యాంకులు, నిఘా సంస్థలు, ఇతర ప్రభుత్వ విభాగాల మధ్య మరింత సమన్వయం తీసుకువచ్చేందుకు మేం ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

గంటలో 2 లక్షల కోట్లు ఆవిరి

- భారీగా తుడిచిపెట్టుకుపోయిన ఇన్వెస్టర్ల సంపద
- ఎస్‌ఎఫ్‌ఐఒ నోటీసులతో నష్టపోయిన బ్యాంకింగ్
- 430 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్



న్యూఢిల్లీ: దేశీయ, అంతర్జాతీయ కారణాలతో మంగళవారం స్టాక్‌మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. ఒక్క రోజులోనే దాదాపు రూ.2 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద తుడిచిపెట్టుకుపోయింది. మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్‌కు రూ.5 వేల కోట్ల రుణం ఇచ్చిన కేసులో ఐసిఐసిఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ సిఇఒలకు ఎస్‌ఎఫ్‌ఐఒ నోటీసులు జారీ చేయడంతో మార్కెట్లో ఆందోళన నెలకొంది. దీంతో బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తడంతో సూచీలు దారుణంగా పతనమయ్యాయి. అదే సమయంలో అమెరికా స్టీలుపై దిగుమతి సుంకం విధించి వాణిజ్య యుద్ధానికి తెరతీయడంతో యురోపియన్ యూనియన్ మండిపడుతోంది. ఇది ట్రేడ్ వార్‌కు దారితీయడంతో మార్కెట్లలో అలజడి నెలకొంది. మార్కెట్ ముగిసే సమయానికి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 429.58 పాయింట్లు (1.27 శాతం) నష్టపోయి ఆఖరికి 33,317 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ కూడా భారీగా 110 పాయింట్లు (1.06 శాతం) పడిపోయి 10,249 పాయింట్ల వద్ద ముగిసింది. బిఎస్‌ఇ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ గత రోజు రూ.146 లక్షల కోట్ల నుంచి రూ.144 లక్షల కోట్లకు క్షీణించింది. అంటే రూ.2 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఒక్కరోజులోనే మాయమైంది. మార్కెట్ ముగిసే సమయానికి జి లిమిటెడ్, సిప్లా, ఇండస్‌ఇండ్, అల్ట్రాటెక్, బిపిసిఎల్ షేర్లు 1నుంచి 2.50శాతం లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, యుపిఎల్, ఐసిఐసిఐ, ఎస్‌బిఐ, సన్‌ఫార్మా షేర్లు పతనమయ్యాయి. అసలు మార్కెట్లు భారీగా పడిపోవడానికి కారణాలేమిటో తెలుసుకుందాం..

ఎస్‌ఎఫ్‌ఐఒ నోటీసులు

ప్రైవేటు రంగ దిగ్గజ బ్యాంకులైన ఐసిఐసిఐ బ్యాంక్ సిఇఒ చందా కొచ్చర్, యాక్సెస్ బ్యాంక్ సిఇఒ శిఖా శర్మలకు ఎస్‌ఎఫ్‌ఐఒ(సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్) అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో మార్కెట్ ఆందోళనకు గురైంది. అదే సమయంలో స్టీల్ ఉత్పత్తుల దిగుమతిపై అమెరికా పన్ను విధించనుండటంతో ఆసియా మార్కెట్లు నష్టపోయాయి. ఆ ఫలితం దేశీయ స్టాక్ మార్కెట్లపై పడింది. ఒక్కసారిగా బ్యాంకింగ్ రంగాలకు చెందిన షేర్లు తీవ్రమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బ్యాంకింగ్ దిగ్గజాలైన హెచ్‌డిఎఫ్‌సి 1.60 శాతం, ఐసిఐసిఐ బ్యాంక్ (2.84 శాతం, ఎస్‌బిఐ 3.09 శాతం నష్టపోయాయి. బ్యాంకింగ్ రంగాల్లో మొదలైన అమ్మకాల ఒత్తిడి క్రమంగా ఇతర రంగాలకు పాకింది. ఒక్క మీడియా రంగ సూచి తప్ప మిగతా అన్ని సూచీలు నష్టాల్లోనే ముగిశాయి.

అమెరికా –యూరోప్ మధ్య వాణిజ్య యుద్ధం

అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ నిర్ణయం అనుకున్నట్టుగానే వాణిజ్య యుద్ధానికి దారితీస్తోంది. స్టీల్ దిగుమతులపై పన్ను విధిస్తానని ట్రంప్ పేర్కొనడంతో యూరోపియన్ యూనియన్ దీటుగా స్పందించింది. అమెరికా వస్తువులపై తాము కూడా భారీగా పన్నులు విధిస్తామని పేర్కొంది. తమ నిర్ణయం అమెరికాను తీవ్రంగా ఇబ్బంది పెడుతుందని వెల్లడించింది. ఈ విషయాన్ని ఈయూ పార్లమెంట్స్ ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిటీ అధ్యక్షుడు పేర్కొన్నారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే 3.5 బిలియన్ డాలర్ల వస్తువులపై 25శాతం పన్ను విధించే అవకాశం ఉంది. ఇది ఇతర దేశాలపైనా ప్రభావం చూపనుంది.

ప్రారంభంలో లాభాలు.. ఆఖరిలో నష్టాలు



మార్కెట్లు లాభాలతో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ 300 పాయింట్ల లాభంతో 34,047 పాయింట్ల వద్ద ప్రారంభించింది. నిఫ్టీ 60 పాయింట్ల లాభంతో 10,420 పాయింట్ల వద్ద నిఫ్టీ మొదలయ్యింది. ఆఖరి సమయంలో మార్కెట్లు అతలాకుతలం అయ్యాయి. సూచీల గరిష్టస్థాయిల వద్ద ట్రేడర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో మార్కెట్ భారీగా పతనమైంది. ఈ పతనంతో ఫిబ్రవరి తొలివారంలో నమోదు చేసిన కనిష్టస్థాయిలన్ని స్టాక్ సూచీలు కోల్పోయాయి. అప్పటి కనిష్టస్థాయిలు సెన్సెక్స్ 33,484 పాయింట్లు, నిఫ్టీ 10226 పాయింట్లుగా నమోదయ్యాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 33,209 నుంచి 34,060.13 మధ్య శ్రేణిలో కదలాడాయి. కీలకమైన నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 370.25 పాయింట్లు నష్టపోయి 24,448.45 వద్ద ముగిసింది. వచ్చే రోజుల్లోనూ నష్టాలు ఉండవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



ఐసిఐసిఐ, యాక్సిస్ సిఇఒలకు ఎస్‌ఎఫ్‌ఐఒ సమన్లు





న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్(పిఎన్‌బి) కుంభకోణం కేసు అందరి మెడకు చుట్టుకుంటోంది. ఈ స్కామ్‌లో విచారణ కోసం ఐసిఐసిఐ బ్యాంక్ సిఇఒ చందా కొచ్చర్, యాక్సిస్ బ్యాంక్ సిఇఒ శిఖా శర్మకు ఎస్‌ఎఫ్‌ఐఎ(సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేష,న్ ఆఫీస్) నోటీసులు జారీ చేసింది. 31 బ్యాంకుల కన్సార్టియం ద్వారా మెహుల్ చోక్సీకి చెందిన గితాంజలి గ్రూప్‌కు రూ.5,280 కోట్ల వర్కింగ్ క్యాపిటల్ వెసులుబాటు కల్పించినందుకుగాను ఇరువురికి నోటీసులు జారీ చేసింది. పిఎన్‌బి కుంభకోణం కేసులో వీరిని ప్రశ్నించేందుకు ఎస్‌ఎఫ్‌ఐఎ పిలిచింది. మెత్తం ఐదు ప్రధాన బ్యాంకులకు చెందిన సిఇఒలకు ఎస్‌ఎఫ్‌ఐఒ నోటీసులు జారీచేసినట్టు తెలిస్తోంది.
వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ, ఆయన మామ మెహుల్ ఛోక్సీలు పిఎన్‌బిలో రూ.12,700 కోట్ల మోసాలకు పాల్పడిన విషయం తెలిసిందే. 31 బ్యాంకులతో కూడిన కన్సార్టియంకు ఐసిఐసిఐ బ్యాంకు నాయకత్వం వహిస్తోంది. ఈ కన్సార్టియం పిఎన్‌బి కుంభకోణంలో నిందితుడిగా ఉన్న గీతాంజలి గ్రూప్స్ అధినేత మెహుల్ ఛోక్సీకి రుణాలు ఇచ్చింది. కొన్ని విషయాల్లో స్పష్టత కోసమే చందాకొచ్చర్, శిఖా శర్మలను విచారించేందుకు పిలిచామని, నిందితులుగా కాదని ఎస్‌ఎఫ్‌ఐఒ అధికారులు స్పష్టంచేశారు. నీరవ్ మోడీ గ్రూప్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని గతంలోనే ఐసిఐసిఐ బ్యాంకు వెల్లడించింది. కానీ ఇతర బ్యాంకులతో కలిసి రుణం ఇచ్చినట్లు తెలిపింది. పిఎన్‌బి కుంభకోణంలో నీరవ్ మోడీ, మెహుల్ ఛోక్సీలు అక్రమంగా ఎల్ఒయు(లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్స్) తీసుకుని అధిక మొత్తంలో రుణాలు పొందారు. కుంభకోణం బయటపడడానికి ముందే విదేశాలకు పారిపోయారు. ఈ కేసును సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఎస్‌ఎఫ్‌ఐఒలు దర్యాప్తు చేస్తున్నాయి.

కేంద్రానికి ఆర్‌బిఐ డివిడెండ్‌గా
రూ.10 వేల కోట్లు

న్యూఢిల్లీ: ఈనెలలో ఆర్‌బిఐ(భారతీయ రిజర్వ్ బ్యాంక్) నుంచి తాత్కాలిక డివిడెండ్‌గా రూ.10,000 కోట్లు (1.5 బిలియన్ డాలర్లు) రానుందని కేంద్రం అంచనా వేస్తోంది. డివిడెండ్ చెల్లింపులు ఐదు సంవత్సరాల కనిష్ట స్థాయికి పడిపోయిన తర్వాత అదనపు చెల్లింపు కోసం ప్రభుత్వం నుంచి వచ్చిన విజ్ఞప్తులను గతంలో రిజర్వ్ బ్యాంక్ తిరస్కరించింది. 2019 సాధారణ ఎన్నికలతో ప్రభుత్వ ద్రవ్యలోటు లక్ష్యం పెరగనున్న నేపథ్యంలో వ్యయాలకు అధనపు నిధులను కావాలని మోడీ ప్రభుత్వ కోరింది. ఆర్‌బిఐ నుంచి భారీగా డివిడెండ్ కోసం కేంద్రం అంచనా వేస్తోంది. 2017–18 తొలి ఆరు నెలల కాలానికి రిజర్వ్ బ్యాంక్ నుంచి రూ.10 వేల కోట్ల డివిడెండ్‌ను కేంద్రం ఆశిస్తోంది. ఈ మొత్తాన్ని ఈ మార్చి నెలలోనే విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్‌బిఐ ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్‌ను చెల్లిస్తూ ఉంటుంది. ఆర్‌బిఐ ఆర్థిక సంవత్సరం జూలై నుంచి జూన్ వరకు పరిగణిస్తారు. గతంతో పోల్చితే ఇప్పుడు ఆర్‌బిఐ



చెల్లించే డివిడెండ్లు బాగా తగ్గిపోయి.. ఐదు సంవత్సరాల కనిష్ట స్థాయికి చేరాయి. అయితే రూ. 10 వేల కోట్ల మధ్యంతర డివిడెండ్ రూపంలో కేంద్రానికి త్వరలోనే చెల్లించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. అయితే ఈ వార్తలపై అటు ఆర్‌బిఐ, ఇటు ఆర్థికమంత్రిత్వ శాఖ అధికారుల నుంచి గానీ అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 1934 ఆర్‌బిఐ చట్టం కింద అన్ని ఖర్చులు పోనూ మిగులును డివిడెండ్‌గా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది.

బంధన్ బ్యాంక్ 2500 కోట్ల ఐపిఒకు సెబీ ఆమోదం

Bandhan Bank

న్యూఢిల్లీ: ప్రైవేటురంగ సంస్థ బంధన్ బ్యాంక్ రూ.2500 కోట్ల ఐపిఒ(ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్)కు తాజాగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ నుంచి ఆమోదం లభించింది. కోల్‌కతాకు చెందిన బ్యాంక్ జనవరి 1న సెబీ వద్ద ముసాయిదా పత్రాలను దాఖలు చేసింది. ఫిబ్రవరి 28న రెగ్యులేటరీ పరిశీలన చేపట్టింది. ఐపిఒను ప్రారంభించేందుకు ఏ కంపెనీకి అయినా సెబీ పరిశీలన చాలా ముఖ్యమైంది. ముసాయిదా పత్రాల ప్రకారం, బంధన్ బ్యాంక్ 9,76,63,910 ఈక్విటీ షేర్లు జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ 1,40,50,780, ఐఎఫ్‌సి ఎఫ్ఐజి ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీతో 75,65,804 షేర్లు జారీ చేయనుంది.

మార్కెట్‌లో హావెల్స్ పిహెచ్ బ్యాలెన్స్ వాటర్ ప్యూరిఫైర్‌లు

మన తెలంగాణ / హైదరాబాద్ : భూగర్భంలోంచి వచ్చే పారిశ్రామిక కలుషిత జలాలను శుద్ధి చేసేందుకు ప్రత్యేకంగా రూపొందించిన పిహెచ్ బ్యాలెన్స్ వాటర్ ప్యూరిఫైర్‌లను హావెల్స్ ఇండియా రాష్ట్ర మార్కెట్‌లోకి ప్రవేశ పెట్టింది. కఠిన జలాల సమతుల్యతను కాపాడడంతో పాటుగా నేచురల్ మినరల్ పార్టిఫికేషన్ సామర్థ్యంతో ఈ వాటర్ ప్యూరిఫైడ్‌లను పని చేస్తాయని హావెల్స్ ఇండియా వైస్ ప్రసిడెంట్ శశాంక్ శ్రీవాత్సవ ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వెల్లడించారు. వాటర్ ప్యూరిఫైడ్‌ల మార్కెట్ రంగంలో రానున్న మూడు నాల్గు ఏళ్లలో కనీసం 10 శాతం మార్కెట్ షేర్ పొందాలన్నది తమ లక్ష్యంగా నిర్ధేశించుకున్నామన్నారు. మొత్తం ఆరు రకాల్లో రూ. 10,499 నుండి రూ. 23,999 ధరల శ్రేణిలో వీటిని మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నామన్నారు.

లీక్‌పై టాటామోటార్స్‌కు సెబీ ఆదేశాలు

న్యూఢిల్లీ: సున్నితమైన సమాచారం లీకేజీ అంశంపై విచారణ చేపట్టాలని టాటా మోటార్స్ కంపెనీకి మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఆదేశాలు జారీ చేసింది. అధికారికంగా త్రైమాసిక ఫలితాలను వెల్లడించడానికి ముందు వాట్సాప్ ద్వారా కంపెనీ సమాచారం లీక్ అయిందని రైటర్స్ నివేదిక పేర్కొంది. దీంతో గతేడాది సెబీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి విచారణకు ఆదేశించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి కంపెనీలకు సంబంధించిన ఈ సంఘటనలను రైటర్స్ గుర్తించింది. రెండు బ్యాంక్‌లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేయగా, తాజాగా టాటా మోటార్స్ సెబీ ఆదేశాలు జారీ చేసింది.

(7వ పేజీ తరువాయి)

494	203 ప్లాట్ నెం. 220	లావుని పట్టా	మెట్ట	60	ముచర్ల పెంటమ్మ భర్త జంగయ్య	203	203	203	203	-	-	-	-	-
495	221	లావుని పట్టా	మెట్ట	60	రాయారి అందాలు భర్త యాదయ్య	203	203	203	203	-	-	-	-	-
496	203 ప్లాట్ నెం. 222	లావుని పట్టా	మెట్ట	60	చిన్నెల్లి ఈశ్వరమ్మ భర్త ఈశ్వరయ్య	203	203	203	203	-	-	-	-	-
497	203 ప్లాట్ నెం. 223	లావుని పట్టా	మెట్ట	60	కాసరమోని వనజ భర్త పర్వతాలు	203	203	203	203	-	-	-	-	-
498	203 ప్లాట్ నెం. 224	లావుని పట్టా	మెట్ట	60	తల్లా అనురాధ భర్త యాదగిరి	203	203	203	203	-	-	-	-	-
499	203 ప్లాట్ నెం. 225	లావుని పట్టా	మెట్ట	60	కాసరమోని మంగ భర్త శ్రీశైలం	203	203	203	203	-	-	-	-	-
500	203 ప్లాట్ నెం. 226	లావుని పట్టా	మెట్ట	60	అచన బలమ్మ భర్త శ్రీశైలం	203	203	203	203	-	-	-	-	-
501	203 ప్లాట్ నెం. 227	లావుని పట్టా	మెట్ట	60	పోలగోని అరుణమ్మ భర్త శ్రీశైలం	203	203	203	203	-	-	-	-	-
502	203 ప్లాట్ నెం. 228	లావుని పట్టా	మెట్ట	60	నీరుడి రాణి భర్త స్వామి	203	203	203	203	-	-	-	-	-
503	203 ప్లాట్ నెం. 229	లావుని పట్టా	మెట్ట	60	అచన పద్మమ్మ భర్త వీరప్ప	203	203	203	203	-	-	-	-	-
504	203 ప్లాట్ నెం. 230	లావుని పట్టా	మెట్ట	60	కావ్య లక్ష్మీ భర్త జంగయ్య	203	203	203	203	-	-	-	-	-
505	231	లావుని పట్టా	మెట్ట	60	రాగుల సుజాత భర్త బాలయ్య	203	203	203	203	-	-	-	-	-
506	203 ప్లాట్ నెం. 232	లావుని పట్టా	మెట్ట	60	రావుల యాదమ్మ భర్త బిక్షపతి	203	203	203	203	-	-	-	-	-
507	203 ప్లాట్ నెం. 233	లావుని పట్టా	మెట్ట	60	అచన మంగ భర్త వీరప్ప	203	203	203	203	-	-	-	-	-
508	203 ప్లాట్ నెం. 234	లావుని పట్టా	మెట్ట	60	రాయారి బాలమణి భర్త బిక్షపతి	203	203	203	203	-	-	-	-	-
509	203 ప్లాట్ నెం. 235	లావుని పట్టా	మెట్ట	60	మహమూద భర్త ఎం.డి. రసూల్	203	203	203	203	-	-	-	-	-
510	203 ప్లాట్ నెం. 236	లావుని పట్టా	మెట్ట	60	నాజ్ బ్రీన్	203	203	203	203	-	-	-	-	-
511	203 ప్లాట్ నెం. 237	లావుని పట్టా	మెట్ట	60	వెరుకు వసంత భర్త క్రిష్ణ	203	203	203	203	-	-	-	-	-
512	203 ప్లాట్ నెం. 238	లావుని పట్టా	మెట్ట	60	వెరుకు పద్మ భర్త లింగయ్య	203	203	203	203	-	-	-	-	-
513	203 ప్లాట్ నెం. 239	లావుని పట్టా	మెట్ట	60	వెరుకు నర్మద భర్త జంగయ్య	203	203	203	203	-	-	-	-	-
514	203 ప్లాట్ నెం. 240	లావుని పట్టా	మెట్ట	60	వెరుకు అనిత భర్త యాదయ్య	203	203	203	203	-	-	-	-	-
515	203 ప్లాట్ నెం. 241	లావుని పట్టా	మెట్ట	60	బోర్రాల అనిత భర్త రాములు	203	203	203	203	-	-	-	-	-
516	203 ప్లాట్ నెం. 242	లావుని పట్టా	మెట్ట	60	ఎస్.డి. పరీవాన్ భర్త బందాలి	203	203	203	203	-	-	-	-	-
517	203 ప్లాట్ నెం. 243	లావుని పట్టా	మెట్ట	60	మక్కల మంగ భర్త సురేష్	203	203	203	203	-	-	-	-	-
518	203 ప్లాట్ నెం. 244	లావుని పట్టా	మెట్ట	60	రాయారి బలమ్మ భర్త రాములు	203	203	203	203	-	-	-	-	-
519	203 ప్లాట్ నెం. 245	లావుని పట్టా	మెట్ట	60	రావులకొండ కరుణ భర్త పద్మనాభి	203	203	203	203	-	-	-	-	-
520	203 ప్లాట్ నెం. 246	లావుని పట్టా	మెట్ట	60	గంగమోని వనజ భర్త యాదగిరి	203	203	203	203	-	-	-	-	-
521	203 ప్లాట్ నెం. 247	లావుని పట్టా	మెట్ట	60	గంగమోని రజని భర్త సత్యనారాయణ	203	203	203	203	-	-	-	-	-
522	203 ప్లాట్ నెం. 248	లావుని పట్టా	మెట్ట	60	సింగారం అనిత భర్త రాజు	203	203	203	203	-	-	-	-	-
523	203 ప్లాట్ నెం. 249	లావుని పట్టా	మెట్ట	60	దేవరకొండ మణెమ్మ భర్త ఆగయ్య	203	203	203	203	-	-	-	-	-
524	203 ప్లాట్ నెం. 250	లావుని పట్టా	మెట్ట	60	వెరుకూరి లక్ష్మమ్మ భర్త జంగయ్య	203	203	203	203	-	-	-	-	-
525	203 ప్లాట్ నెం. 251	లావుని పట్టా	మెట్ట	60	చింతపల్లి రజిత భర్త ఇంద్రసేన	203	203	203	203	-	-	-	-	-
526	203 ప్లాట్ నెం. 252	లావుని పట్టా	మెట్ట	60	చింతలపల్లి బాలమణి భర్త దేవయ్య	203	203	203	203	-	-	-	-	-
527	203 ప్లాట్ నెం. 253	లావుని పట్టా	మెట్ట	60	కర్రి బాలమణి భర్త బాలయ్య	203	203	203	203	-	-	-	-	-
528	203 ప్లాట్ నెం. 254	లావుని పట్టా	మెట్ట	60	మాద జయమ్మ భర్త శంకరయ్య	203	203	203	203	-	-	-	-	-
529	203 ప్లాట్ నెం. 255	లావుని పట్టా	మెట్ట	60	మాద మంజుల భర్త వెంకటయ్య	203	203	203	203	-	-	-	-	-
530	203 ప్లాట్ నెం. 256	లావుని పట్టా	మెట్ట	60	రాయిపోలి యాదమ్మ భర్త మల్లయ్య	203	203	203	203	-	-	-	-	-
531	203 ప్లాట్ నెం. 257	లావుని పట్టా	మెట్ట	60	కర్రి జయమ్మ భర్త అల్లయ్య	203	203	203	203	-	-	-	-	-
532	203 ప్లాట్ నెం. 258	లావుని పట్టా	మెట్ట	60	కర్రి భారతమ్మ భర్త లక్ష్మయ్య	203	203	203	203	-	-	-	-	-
533	203 ప్లాట్ నెం. 259	లావుని పట్టా	మెట్ట	60	మాద సువర్ణ భర్త యాదయ్య	203	203	203	203	-	-	-	-	-
534	203 ప్లాట్ నెం. 260	లావుని పట్టా	మెట్ట	60	బతపాక జయమ్మ భర్త అల్లయ్య	203	203	203	203	-	-	-	-	-
535	203 ప్లాట్ నెం. 261	లావుని పట్టా	మెట్ట	60	కొమ్ము సువర్ణ భర్త పెంటయ్య	203	203	203	203	-	-	-	-	-
536	203 ప్లాట్ నెం. 262	లావుని పట్టా	మెట్ట	60	వెరుకూరి భారతమ్మ భర్త బిక్షపతి	203	203	203	203	-	-	-	-	-
537	203 ప్లాట్ నెం. 263	లావుని పట్టా	మెట్ట	60	బతపాక సత్తెమ్మ భర్త మల్లయ్య	203	203	203	203	-	-	-	-	-
538	203 ప్లాట్ నెం. 264	లావుని పట్టా	మెట్ట	60	చింతపల్లి సుగుణమ్మ భర్త యాదయ్య	203	203	203	203	-	-	-	-	-
539	203 ప్లాట్ నెం. 265	లావుని పట్టా	మెట్ట	60	మంకల వరలక్ష్మీ భర్త యాదగిరి	203	203	203	203	-	-	-	-	-
540	203 ప్లాట్ నెం. 266	లావుని పట్టా	మెట్ట	60	ముల్లు లావణ్య భర్త క్రిష్ణ	203	203	203	203	-	-	-	-	-
541	203 ప్లాట్ నెం. 267	లావుని పట్టా	మెట్ట	60	మాద సువర్ణ భర్త మహేందర్	203	203	203	203	-	-	-	-	-
542	203 ప్లాట్ నెం. 268	లావుని పట్టా	మెట్ట	60	మాద దేవకమ్మ భర్త బాల్‌రాజ్	203	203	203	203	-	-	-	-	-
543	203 ప్లాట్ నెం. 269	లావుని పట్టా	మెట్ట	60	మంకల పార్వతమ్మ భర్త బుగ్గయ్య	203	203	203	203	-	-	-	-	-
544	203 ప్లాట్ నెం. 270	లావుని పట్టా	మెట్ట	60	మాద బుగ్గమ్మ భర్త యాదయ్య	203	203	203	203	-	-	-	-	-
545	203 ప్లాట్ నెం. 271	లావుని పట్టా	మెట్ట	60	చిన్నెల్లి మంజుల భర్త పెంటయ్య	203	203	203	203	-	-	-	-	-
546	203 ప్లాట్ నెం. 272	లావుని పట్టా	మెట్ట	60	కొమ్ము అందాలు భర్త అంజయ్య	203	203	203	203	-	-	-	-	-
547	203 ప్లాట్ నెం. 273	లావుని పట్టా	మెట్ట	60	మంకల ప్రమీల భర్త కిషన్	203	203	203	203	-	-	-	-	-
548	203 ప్లాట్ నెం. 274	లావుని పట్టా	మెట్ట	60	మంకల బాలమణి భర్త నాగయ్య	203	203	203	203	-	-	-	-	-
549	203 ప్లాట్ నెం. 275	లావుని పట్టా	మెట్ట	60	గువ్వల లింగమ్మ భర్త కిష్టయ్య	203	203	203	203	-	-	-	-	-
550	203 ప్లాట్ నెం. 276	లావుని పట్టా	మెట్ట	60	మంకల ప్రమీలమ్మ భర్త కిషన్	203	203	203	203	-	-	-	-	-
551	203 ప్లాట్ నెం. 277	లావుని పట్టా	మెట్ట	60	గువ్వల మాధవి భర్త రాములు	203	203	203	203	-	-	-	-	-
552	203 ప్లాట్ నెం. 278	లావుని పట్టా	మెట్ట	60	గంగనమోని బుచ్చమ్మ భర్త అంజయ్య	203	203	203	203	-	-	-	-	-
553	203 ప్లాట్ నెం. 279	లావుని పట్టా	మెట్ట	60	పెర్క మాధవి భర్త యాదయ్య	203	203	203	203	-	-	-	-	-
554	203 ప్లాట్ నెం. 280	లావుని పట్టా	మెట్ట	60	మేకల యాదమ్మ భర్త భద్రయ్య	203	203	203	203	-	-	-	-	-
555	203 ప్లాట్ నెం. 281	లావుని పట్టా	మెట్ట	60	బోర్రాల చంద్రకళ భర్త మల్లేష్	203	203	203	203	-	-	-	-	-
556	203 ప్లాట్ నెం. 282	లావుని పట్టా	మెట్ట	60	మాద సర్వయ్య తండ్రి బుగ్గయ్య	203	203	203	203	-	-	-	-	-
557	203 ప్లాట్ నెం. 283	లావుని పట్టా	మెట్ట	60	మేకల మంజుల భర్త సత్యనారాయణ	203	203	203	203	-	-	-	-	-
558	203 ప్లాట్ నెం. 284	లావుని పట్టా	మెట్ట	60	మేకల పార్వతమ్మ భర్త కిష్టయ్య	203	203	203	203	-	-	-	-	-
559	203 ప్లాట్ నెం. 285	లావుని పట్టా	మెట్ట	60	మేకల సత్తెమ్మ భర్త చిన్న జంగయ్య	203	203	203	203	-	-	-	-	-
560	203 ప్లాట్ నెం. 286	లావుని పట్టా	మెట్ట	60	మేకల యాదమ్మ భర్త శివయ్య	203	203	203	203	-	-	-	-	-
561	203 ప్లాట్ నెం. 287	లావుని పట్టా	మెట్ట	60	మేకల భారతమ్మ భర్త బచ్చాలు	203	203	203	203	-	-	-	-	-
562	203 ప్లాట్ నెం. 288	లావుని పట్టా	మెట్ట	60	పల్లెం శంకరయ్య తండ్రి యాదయ్య	203	203	203	203	-	-	-	-	-
563	203 ప్లాట్ నెం. 289	లావుని పట్టా	మెట్ట	60	బోర్రాల శశికళ భర్త వెంకటేష్	203	203	203	203	-	-	-	-	-
564	203 ప్లాట్ నెం. 290	లావుని పట్టా	మెట్ట	60	సిలోజు అమృతమ్మ భర్త సుదర్శనాచారి	203	203	203	203	-	-	-	-	-
565	203 ప్లాట్ నెం. 291	లావుని పట్టా	మెట్ట	60	పిల్లలమర్రి సునీత భర్త ప్రభు	203	203	203	203	-	-	-	-	-
566	203 ప్లాట్ నెం. 292	లావుని పట్టా	మెట్ట	60	ఎం.డి. బిలాల్ తండ్రి జహంగీర్	203	203	203	203	-	-	-	-	-
567	203 ప్లాట్ నెం. 293	లావుని పట్టా	మెట్ట	60	కామర్ల సత్యనారాయణ తండ్రి బిక్షపతి	203	203	203	203	-	-	-	-	-
568	203 ప్లాట్ నెం. 294	లావుని పట్టా	మెట్ట	60	పోలమోని సురేష్ తండ్రి వీరయ్య	203	203	203	203	-	-	-	-	-
569	203 ప్లాట్ నెం. 295	లావుని పట్టా	మెట్ట	60	సిలోజు విష్ణుచారి తండ్రి అచారి	203	203	203	203	-	-	-	-	-
570	203 ప్లాట్ నెం. 296	లావుని పట్టా	మెట్ట	60	సిలోజు ఈశ్వరాచారి తండ్రి అచారి	203	203	203	203	-	-	-	-	-
571	203 ప్లాట్ నెం. 297	లావుని పట్టా	మెట్ట	60	బద్రమోని నరేందర్ తండ్రి జంగయ్య	203	203	203	203	-	-	-	-	-
572	203 ప్లాట్ నెం. 298	లావుని పట్టా	మెట్ట	60	పోలమోని బాలమణి భర్త మల్లేష్	203	203	203	203	-	-	-	-	-
573	203 ప్లాట్ నెం. 299	లావుని పట్టా	మెట్ట	60	గుజ్జ హర్షవర్ధన్‌రెడ్డి తండ్రి రాందాస్	203	203	203	203	-	-	-	-	-
574	203 ప్లాట్ నెం. 300	లావుని పట్టా	మెట్ట	60	కర్రి సారమ్మ భర్త రాములు	203	203	203	203	-	-	-	-	-
575	203 ప్లాట్ నెం. 301	లావుని పట్టా	మెట్ట	60	గుజ్జ అమరేందర్‌రెడ్డి తండ్రి మోహన్‌దాస్	203	203	203	203	-	-	-	-	-
576	203 ప్లాట్ నెం. 302	లావుని పట్టా	మెట్ట	60	అంకర్ల మంజుల భర్త పుల్లయ్య	203	203	203	203	-	-	-	-	-
577	203 ప్లాట్ నెం. 303	లావుని పట్టా	మెట్ట	60	అంకర్ల మంజుల భర్త రమేష్	203	203	203	203	-	-	-	-	-

మొత్తం 34620 చ.గులు

భూసేకరణలో పారదర్శకం న్యాయబద్ధమైన నష్టపరిహారం రిహాబిలిటేషన్ మరియు రీసెటిల్‌మెంట్ చట్టం 2013(కేంద్రప్రభుత్వ చట్టం 30/2013లోని సెక్షన్ 11(1) క్రింద మరియు సవరించిన న్యాయబద్ధమైన నష్టపరిహారం మరియు భూసేకరణలో పారదర్శకం, రిహాబిలిటేషన్ మరియు రీసెటిల్‌మెంటు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21/2017) ప్రకారం ఆసక్తి గల వ్యక్తులందరికీ తెలియ చేయడమైనది.

సేకరణ భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి, ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యాలయములో అందుబాటులో ఉండును. ఆసక్తి గల వ్యక్తులెవరైనను ప్రభుత్వ పని దినములలో మరియు పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ ప్రభుత్వము/కలెక్టర్, రంగారెడ్డి జిల్లాగారు చట్టంలోని సెక్షన్ 12 ప్రకారము కల్పించిన మరియు పేర్కొన్నట్లుగా వారి పనిని నిర్వహించుటకు అవసరమైన అన్ని ఇతర పనులు అనగా భూమి సర్వే, భూమి పరిశీలన కొరకు, భూమి హారలను త్రవ్వుటకు మరియు సంబంధిత పనులు చేయడానికి కావలసిన అన్ని చర్యలు నిర్వహించుటకు భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి, ఇబ్రహీంపట్నం డివిజన్, రంగారెడ్డి జిల్లా గారిని నియమించినారు.

చట్టం యొక్క సెక్షన్ 11(4) క్రింద కలెక్టరు గారి ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి సదరు స్థలములో ఏ వ్యక్తి కూడా భూమి యొక్క ఏవేని లావాదేవీలు అనగా అమ్మకం/కొనుగోలు/లీజు ఏవేని తాకట్టు రుణభారాలను చేయరాదు.

భూసేకరణకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి, ఇబ్రహీంపట్నం డివిజన్, రంగారెడ్డి జిల్లా ముందు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద పేర్కొన్నట్లుగా ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 60(అరవై రోజులు) లోపు ఆసక్తి గల వ్యక్తులు దాఖలు చేసుకోవచ్చును.

తహసిల్దార్ ఇబ్రహీంపట్నం	భూసేకరణ అధికారి/ రెవెన్యూ డివిజనల్ అధికారి ఇబ్రహీంపట్నం డివిజన్ రంగారెడ్డి జిల్లా	జాయింట్ కలెక్టర్ రంగారెడ్డి జిల్లా	జిల్లా కలెక్టర్ రంగారెడ్డి

'ఆయుష్మాన్ భారత్'పై ప్రధాని సమీక్ష



న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఆరోగ్య పరిరక్షణ పథకం 'ఆయుష్మాన్ భారత్' ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మంగళవారం సమీక్షించారు. రెండుగంటలకు పైగా జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పథకాన్ని ప్రారంభించేందుకు అనుగుణంగా ప్రధాన మంత్రి కార్యాలయం, ఆరోగ్య మంత్రిత్వశాఖ, నీతి ఆయోగ్ ఉన్నతాధికారులు చేసిన పని విధానాన్ని మోడీ ప్రశంసించారు. ఈ పథకం కింద పది కోట్ల మంది నిరుపేదల లబ్ధిదారులు, అనారోగ్య కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల వరకు వైద్యపరమైన లబ్ధి చేకూరుతుంది. లబ్ధిదారులు దేశంలో ఎక్కడైనా నగదు రహిత వైద్య సేవలను పొందేందుకు వీలుపడుతుంది. అలాగే, హెల్త్, వెల్‌నెస్ కేంద్రాల ద్వారా సమగ్ర ఆరోగ్య రక్షణకు సంబంధించి కూడా ప్రధాని సమీక్ష నిర్వహించారు. పేదలు, బలహీన వర్గాలకు లబ్ధిని చేకూర్చే ఈ పథకాన్ని మరింత మెరుగ్గా రూపొందించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించినట్టు ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

త్రిపురలో లెనిన్ విగ్రహం కూల్చివేత

● బిజెపి కార్యకర్తల పనే : సిపిఐ(ఎం) ఆరోపణ, పలు చోట్ల ఆందోళనలు, ఘర్షణలు



అగర్తల: దక్షిణ త్రిపురలోని బెలోనియా నగరంలో ఉన్న కమ్యూనిస్టు నేత లెనిన్ విగ్రహాన్ని కొంత మంది మంగళవారం కూల్చివేశారు. ఈ ఘటనకు పాల్పడింది బిజెపి కార్యకర్తలేనని సిపిఐ(ఎం) ఆరోపించింది. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కారత్ కొద్ది మాసాల క్రితం ఏర్పాటు చేసిన ఐదు అడుగుల ఎత్తు లెనిన్ విగ్రహాన్ని వామపక్ష కూటమి అధికారానికి దూరమైన కొదిరోజుల్లోనే బిజెపి కార్యకర్తలు సోమవారం నాడు కూల్చివేశారని త్రిపుర సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి తపస్ దత్తా తెలిపారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ కొందరు వ్యక్తులు క్రేన్ల సాయంతో ఈ విగ్రహాన్ని తొలగించారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన క్రేన్ డ్రైవర్‌ను అరెస్టు చేసి, అనంతరం బెయిల్‌పై విడుదల చేసినట్టు దక్షిణ త్రిపుర పోలీసు సూపరింటెండెంట్ మోంచక్ తెలిపారు. విగ్రహాన్ని బెలోనియా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు అప్పగించినట్టు ఆయన చెప్పారు. కాగా, త్రిపురలో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం హింసాత్మక ఘటనలు, ఆందోళనలు జరుగుతున్నాయి. త్రిపురలో బిజెపి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సిపిఎం, బిజెపి కార్యకర్తల మధ్య రాష్ట్ర వ్యాప్తంగా గత 48 గంటల్లో పలు చోట్ల ఘర్షణలు జరిగాయి. ఎన్నికల అనంతరం హింసాత్మక ఘటనల నేపథ్యంలో శ్రీనగర్, లేపుంగ, మందాయ్, అంతలి, రాధాపూర్, అరుంధతినగర్, జిరానియా, మోహన్‌పూర్‌లతో పాటు పశ్చిమ త్రిపుర జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీసులు నిషేధాజ్ఞలు జారీ చేసినట్టు జిల్లా మేజిస్ట్రేట్ మిలింద్ తెలిపారు.

లెనిన్ ఓ ఉగ్రవాది : సుబ్రహ్మణ్యం స్వామి

త్రిపురలో లెనిన్ విగ్రహం కూల్చివేతను బిజెపి నాయకుడు సుబ్రహ్మణ్యం స్వామి సమర్థించుకున్నారు. రష్యా నేత అయిన లెనిన్‌ను 'ఉగ్రవాది'గా పోల్చారు. ఇలాంటి వ్యక్తి విగ్రహాన్ని భారత్‌లో నెలకొల్పుతారా? అని ప్రశ్నించారు. మంగళవారం ఆయన పార్లమెంటు బయట విలేకరులతో మాట్లాడుతూ'లెనిన్ విదేశీయుడు,అతడి ఉగ్రవాద మార్గంలో అనేక మందిని హత్య చేశాడు(రష్యాలో), అలాంటి వ్యక్తి విగ్రహాన్ని మన దేశంలో నెలకొల్పుతారా' అని ప్రశ్నించారు.

ప్రజాస్వామ్య, లౌకిక శక్తులన్నీ ఏకం కావాలి : సీతారాం



త్రిపురలో లెనిన్ విగ్రహం కూల్చివేత పట్ల సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలపై విమర్శలు చేశారు. అధికార బిజెపి చేస్తున్న ఈ ఫాసిస్టు ధోరణులకు వ్యతిరేకంగా దేశంలోని ప్రజాస్వామ్య, లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు.త్వరలో జరుగనున్న పార్టీ సమావేశాల్లో సిపిఐ(ఎం) అన్ని విషయాలపై చర్చిస్తుందని, బిజెపిని ఎలా ఎదుర్కోవాలనే విషయంపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు.

బిజెపి శాసనసభాపక్ష నేతగా బిప్లబ్



అగర్తలా : త్రిపుర బిజెపి అధ్యక్షుడు, కొత్తగా ఎంఎల్‌ఎ అయిన బిప్లబ్ కుమార్ దేవ్‌ను బిజెపి శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన చేశారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో దేవ్ పేరును పార్టీ ఎంఎల్‌ఎ సుదీప్ రాయ్ బర్మన్ ప్రతిపాదించారని, త్రిపుర కొత్త సిఎంగా దేవ్ ఈనెల 9న ప్రమాణం చేయనున్నట్లు గడ్కరీ పేర్కొన్నారు. అయితే రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిజెపి భాగస్వామ్యపక్షంగా ఉన్న ఇండీజినియస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐపిఎఫ్‌టి) గిరిజన సామాజిక వర్గానికి సిఎం పదవికి ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో బిజెపికి చెందిన ఎంఎల్‌ఎ విష్ణు దెబ్బార్మకు ఉపముఖ్యమంత్రి పదవిని ఇవ్వనున్నట్లు గడ్కరీ వెల్లడించారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అహ్వానించాలంటూ గవర్నర్ తతగత రాయ్‌కు లేఖను సమర్పించారు. ఈ సమావేశానికి ఐపిఎఫ్‌టికి చెందిన ఒక్క ఎంఎల్‌ఎ కూడా హాజరు కాలేదు. కాగా, మంత్రి మండలిలో తమ పార్టీకి సముచితమైన స్థానం కల్పించకపోతే ప్రభుత్వంలో భాగస్వామ్యం కాబోమని ఐపిఎఫ్‌టి సోమవారం హెచ్చరించింది. తమ షరతులను అంగీకరించకుంటే ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతు ఇస్తామని తెలిపింది. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, ఐపిఎఫ్‌టి కూటమి రాష్ట్రంలో ఘన విజయం సాధించింది. 60 స్థానాలు ఉన్న అసెంబ్లీలో 43 స్థానాలను గెలుచుకున్నాయి. అందులో బిజెపికి 35 సీట్లు రాగా, ఐపిఎఫ్‌టికి 8 సీట్లు వచ్చాయి.

సిఎంగా కాన్రాడ్ ప్రమాణం

మంత్రులుగా 11 మంది ప్రమాణ స్వీకారం



షిల్లాంగ్ : మేఘాలయ ముఖ్యమంత్రిగా నేషనల్ పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు కాన్రాడ్ సంగ్మా మంగళవారం ప్రమాణ స్వీకాం చేశారు. రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ గంగా ప్రసాద్ సంగ్మాతో ప్రమాణం చేయించారు. ఆయనతో పా టు మరో 11 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్, బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్, బిజెపి జాతీయ అధికార ప్రతినిధి నలిన్ కోహ్లీ హాజరయ్యారు.అయితే సంగ్మా ప్రస్తుతం తురా పార్లమెంట్ నియోజకవర్గం నుంచి లోక్‌సభ సభ్యులుగా ఉన్నారు. 60 స్థానాలు ఉన్న రాష్ట్ర అసెంబ్లీలో తమకు 34 మంది ఎంఎల్‌ఎల మద్దతు ఉందని, అందువల్ల రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ ఎన్‌పిపి అధ్యక్షుడు ఆదివారం గవర్నర్‌ను కలిసిన విషయం తెలిసిందే.తమకు ఎన్‌పిపి నుంచి19 మంది ఎంఎల్‌ఎలు, యునైటెడ్ డెమక్రటిక్ పార్టీ (యుడిపి) నుంచి ఆరుగురు, పీపుల్స్ డెమక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) నుంచి నలుగురు, హిల్ స్టేట్ పీపుల్స్ డెమక్రటిక్ పార్టీ నుంచి ఇద్దరు, బిజెపి నుంచి ఇద్దరు, మరో ఇద్దరు స్వతంత్రుల మద్దతు ఉన్నట్లు ఒక లేఖను సంగ్మ గవర్నర్‌కు అందజేశారు. కాగా, రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద పార్టీగా అవతరించినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పా టు చేయడంలో విఫలమైంది.

రెండో రోజూ టిఆర్‌ఎస్ నిరసన

- విభజన హామీలు.. రిజర్వేషన్ల అమలు అధికారం రాష్ట్రాలకు అప్పగించాలని డిమాండ్
- పిఎన్‌బిపై కాంగ్రెస్, టిఎంసి నిరసన



మన తెలంగాణ/న్యూఢిల్లీ: రిజర్వేషన్ల అంశంతో పాటు విభజన హామీలు వెంటనే అమలు చేయాలని రెండవరోజు కూడా టిఆర్‌ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. ఎపికి ప్రత్యేక హోదా కోసం టిడిపి, వైసిపి సభ్యులు, పిఎన్‌బి కుంభకోణంపై కాంగ్రెస్, టిఎంసి సభ్యుల నిరసన వ్యక్తం చేశారు. వివిధ బ్యాంకుల్లో చోటు చేసుకున్న కుంభకోణాలపై చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. విపక్ష సభ్యులంతా స్పీకర్ వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన తెలపడంతో సభకు ఆటంకం కలిగింది. దీంతో సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించారు. లోక్‌సభలో టిఆర్‌ఎస్ ఎంపిలు ఆందోళనకు దిగారు. సభ ప్రారంభమైన వెంబడే టిఆర్‌ఎస్ ఎంపీలు.. రిజర్వేషన్ల అమలు రాష్ట్రాలకే అప్పగించాలంటూ నినదిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. విభజన హామీలపై టిడిపి ఎంపిలు నిరసన వ్యక్తం చేశారు. ఎంపిలందరూ స్పీకర్ పోడియం చుట్టుముట్టారు.దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేస్తున్న ట్లు స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభం కంటే ముందు గాంధీ విగ్రహం వద్ద టిఆర్‌ఎస్ ఎంపి లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపి కవిత మాట్లాడుతూ రాష్ట్రాలలో ఉండే అంశాలపై హక్కు రాష్ట్రాలకే ఉండాలని టిఆర్‌ఎస్ పార్టీ చాలా రోజుల నుండి వాదిస్తున్నదని పేర్కొన్నారు. విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లను పెం చుకునే అంశాన్ని రాష్ట్రాలకే వదిలి పెట్టాలని గత నాలుగు సంవత్సరాలుగా మాపార్టీ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేసి పంపిన తీర్మానంపై కేంద్ర స్పందన లేకపోవడం విడ్డూరం అన్నారు. తమిళనాడులో 69శాతం, మహారాష్ట్రలో 52శాతం, హర్యానాలో 65 శాతం పైగా దేశ వ్యాప్తంగా రకరకాలుగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని, అలాంటప్పుడు తెలంగాణలో అమలు చేయడానికి కేంద్రానికి అభ్యంతరం ఏంటని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ అవసరాలకు అనుగుణంగా రిజర్వేషన్లు ఇచ్చుకునే అధికారం కేంద్రప్రభుత్వం కల్పించాలని కవిత కోరారు. అనంతరం ఎంపి బూరన ర్సయ్య గౌడ్ మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు ఉన్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. దేశంలో సమాఖ్య విధానం ఉండాలన్న మోడీ, దేశ వ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ విధానాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను అమలు చేయడం కేంద్ర ప్రభుత్వానికి ఇష్టం లేదని విమర్శించారు. అధికార, అహంభావ ధోరణితో వ్యవహరిస్తున్న కేంద్రప్రభు త్వాం ఫెడరల్ స్ఫూర్తిని కాలరాస్తుందని అన్నా రు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అన్న కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాల విషయంలో ఒక విధానాన్ని, మిగిలిన రాష్ట్రాల విషయంలో మరొక విధానాన్ని అవలంబిస్తుందని దుయ్యబట్టారు. తమకు ఓటు వేస్తే ఒక విధానం, వేయ్యకపోతే మరొక విధానం అన్నట్లుగా కేంద్రం వ్యవహరిస్తుందని అన్నారు. 50శాతం రిజర్వేషన్లు మించరాదన్న సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో ఆటలాడుకుంటున్నదని ఎంపి సీతారాం నాయక్ విమర్శించారు. తాజా కేంద్ర ప్రభుత్వం వైఖరి చూస్తుంటే రానున్న రోజులలో ప్రత్యేక దక్షిణ భారతదేశం డిమాండ్ ఊపందుకుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై బిజెపి సవతితల్లి ప్రేయ చూపిస్తుందని ఆయన విమర్శించారు.



పిఎన్‌బి కుంభకోణంలో నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారంనాడు పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ నాయకత్వంలో నిరసన

విమానం కూలి 32మంది మృతి



మాస్కో: సిరియాలోని విమాన స్థావరంలో మంగళవారం రష్యా మిలిటరీ కార్గో విమానం దిగుతున్నప్పుడు కూలిపోయింది. దాంట్లో ఉన్న మొత్తం 32 మంది మృతి చెందారని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. 26 మంది ప్రయాణికులు,ఆరుగురు విమాన సిబ్బంది ఉన్న ఎఎన్–26 విమానం రన్‌వేకు కేవలం 500 మీటర్ల(1600 అడుగుల) ఎత్తులో ఉండగా కూలిపోయింది. సాంకేతిక లోపం కారణంగానే ఆ విమానం కూలిపోయిందని మిలిటరీ నిందించింది. సిరియా అధ్యక్షుడు బషర్ అస్సద్‌కు కీలక మిత్ర దేశమైన రష్యా, సిరియాలోని హెమీమీమ్ మిలిటరీ స్థావరాన్ని లీజుకు తీసుకుంది. కార్గో విమానంను తిరుగుబాటుదారులు కూల్చలేదని రష్యా మిలిటరీ స్పష్టం చేసింది. అయితే విమాన కూలిన ఘటనపై పూర్తి దర్యాప్తును నిర్వాహిస్తామని పేర్కొంది. విమానం కూలి మరణించిన వారి కుటుంబాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్ సంతాపాన్ని ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ విలేకరులకు తెలిపారు. విమానం కూలడంపై రక్షణ మంత్రి సెర్గీ షోయిగు అధ్యక్షుడు పుతిన్‌కు క్లుప్తంగా వివరించారని కూడా ఆయన తెలిపారు. సిరియాలో కూలిని రష్యా మిలిటరీ విమానాల్లో ఇది రెండోది. గత నెల ఉత్తర ఇడ్‌లిబ్ ప్రాంతంలో పోర్టబుల్ ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ దాడికి సు–25 జెట్ విమానం కూలింది. తాజాగా కూలిన అంతోనోవ్ ఎఎన్–26 రెండు ఇంజిన్లు ఉండే రవాణా విమానం. దీనిని 1960 దశకం చివర్లో సోవియట్ యూనియన్‌లో డిజైన్ చేశారు.



బిజెపిది 'సైద్ధాంతిక విజయం': మోడీ

న్యూఢిల్లీ : త్రిపురలో వామపక్ష కూటమిపై బిజెపి సాధించిన గెలుపును 'సైద్ధాంతిక విజయం'గా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభివర్ణించారు. ఎన్నికల్లో సాధించిన ఈ విజయాన్ని నిలబెట్టుకునేందుకు పార్టీ శ్రేణులు మరింతగా కృషి చేయాలని సూచించారు. బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశం మంగళవారం ఇక్కడ జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగించారు. సమావేశానంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంత్ కుమార్ విలేకరులకు వివరించారు. ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, నాగాలాండ్, మేఘాలయలో బిజెపి స్ఫూర్తిదాయకమైన విజయాలను సాధించిందని మోడీ అన్నారు. త్రిపుర చిన్న రాష్ట్రమని, ఇందులో రెండు లోక్‌సభ నియోజకవర్గాలే ఉన్నాయని అయినా ఇక్కడ సాధించిన విజయం కీలకమైనదని చెప్పారు. 25 సంవత్సరాలకు పైగా వామపక్ష పాలనకు ప్రజలు విసుగు చెందారని, మార్పును కోరుకున్నారని అన్నారు. త్రిపుర ఎన్నికల కంటే ముందుకు కేరళలో బిజెపి కేవలం ఒక్క అసెంబ్లీ స్థానాన్ని మాత్రమే గెల్చుకున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. వామపక్ష రాజకీయాలు హింస, ద్వేషపూరితం కారణంగా ప్రజలను తిరస్కరించారని చెప్పారు. ఈ మూడు రాష్ట్రాల్లో అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని మోడీ వివరించారు. త్రిపురలో రాజకీయ హింసలో ప్రాణాలు కోల్పోయిన బిజెపి కార్యకర్తలకు మోడీ నివాళులర్పించారు.

త్వరలో లోక్‌పాల్‌ను నియమిస్తాం

న్యూఢిల్లీ: లోక్‌పాల్ నియామకం కోసం ఎంపిక కమిటీ మార్చి1న సమావేశమైనట్లు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. లోక్‌పాల్ ఎంపిక కమిటీలో ప్రముఖ న్యాయవేత్త పిపి రావు మృతితో ఏర్పడిన ఖాళీని సాధ్యమైనంత త్వరగా భర్తీ చేయనున్నట్లు జస్టిస్ రంజన్ గొగోయ్, ఆర్ భానుమతిలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనానికి అటార్నీ జనరల్ కె కె వేణుగోపాల్ తెలిపారు. ఈ అంశంపై తదుపరి విచారణను ఏప్రిల్ 17న విచారించనున్నట్లు ధర్మాసనం తెలిపింది. గత ఏడాది ఏప్రిల్ 27న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా లోక్‌పాల్‌ను నియమించకపోవడంపై ఓ ఎన్జీవో దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం విచారణకు స్వీకరించింది.

మహిళా ప్రిన్సిపాల్ కాల్చివేత

న్యూఢిల్లీ: ఔటర్ ఢిల్లీలో స్కూల్ భవనం లోపల ఓ మహిళా ప్రిన్సిపాల్‌ను దుండగులు కాల్చి చంపారు. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల లోపే హర్యానాలోని జజ్జర్ జిల్లా బద్సాలో ఆమె సోదరుడి శవం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఘుమన్ హెరా గ్రామంలోని రచన పబ్లిక్ స్కూలు ప్రిన్సిపాల్ అనితా యాదవ్‌ను ముగ్గురు దుండగులు కాల్చి చంపారని, వారు ఆమె భర్త వ్యాపార భాగస్వామి నవీన్ యాదవ్‌కు సంబంధించిన వారై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆస్తి తగాదాలే హత్యకు కారణమని తెలిపారు. సోమవారం రాత్రి ఘటన జరగడంతో స్కూల్లో పిల్లలెవరూ లేరని పోలీసులు తెలిపారు. మృతురాలి సోదరుడు జై కిషన్ మరణం కూడా ఈ కేసుతో సంబంధం ఉంచొచ్చని, హత్య కన్నా ముందు ఆయన కిడ్నాప్‌నకు గురయ్యారా అనే కోణంలో విచారణ జరుపుతున్నామని తెలిపారు. అదే పాఠశాల భవనంలోని తన ఇంట్లో ఉన్న అనిత దగ్గరకు వచ్చిన దుండగులు ఆస్తికి సంబంధించి ఆమెతో కొద్దిసేపు చర్చించారని, అనంతరం కాల్పులకు పాల్పడ్డారని డిప్యూటీ పోలీస్ కమిషనర్ శిబేష్ సింగ్ తెలిపారు.

మరి మూడు రోజుల కస్టడీకి కార్తి

న్యూఢిల్లీ: ఐఎన్‌ఎక్స్ మీడియా అవినీతి కేసులో నిందితుడైన కార్తీ చిదంబరాన్ని మంగళవారం మరి మూడు రోజుల పాటు సిబిఐ కస్టడీకిచ్చింది ఢిల్లీ కోర్టు. అతడి బెయిల్ వినతి వాదనలను మార్చి 9న విచారించనుంది. ఈ కేసులో కొత్త అంశాలు వెల్లడైనందున ప్రశ్నించేందుకు మరి తొమ్మిది రోజులు కావాలని సిబిఐ కోర్టుకు తెలిపింది. కార్తీ చిదంబరం ఐదు రోజుల కస్టడీ మంగళవారం ముగిసింది. గత నాలుగు రోజుల దర్యాప్తులో తగినంత పురోభివృద్ధి సాధించామని, అయితే అతడు సహకరించడంలేదని, తన ఫోన్ పాస్‌వర్డ్‌లను వెల్లడించడంలేదని, ఏ ప్రశ్న అడిగినా తనని రాజకీయంగా బలి చేస్తున్నారని సమాధానం ఇస్తున్నాడని సిబిఐ చెప్పింది. అతడిని ముంబయిలోని బైకులా కారాగారానికి తీసుకెళ్లి ఇంద్రాణి ముఖర్జీతో ముఖాముఖిగా ప్రశ్నించామని, ఐఎన్‌ఎక్స్ మీడియా ప్రమోటర్లలో అప్పుడామె కూడా ఒకరని, ఆమె వాంగ్మూలం కూడా ఒక సాక్ష్యమేనని సిబిఐ తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్(ఎఎస్‌జి) తుషార్ మెహతా ప్రత్యేక జడ్జి సునీల్ రానాకు చెప్పారు. కార్తి దరఖాస్తుకు వివరాలతో సమాధానం ఇవ్వడానికి సిబిఐకి రెండు వారాల సమయం కావాలని కూడా అన్నారు.

రోడ్డు ప్రమాదంలో 30మంది మృతి

భావ్‌నగర్: గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. మంగళవారం ఉదయం భావ్‌నగర్ జిల్లాకు సమీపంలో పెళ్లి బృందాన్ని తరలిస్తున్న ట్రక్కు వంతెన పై నుంచి కింద పడటంతో 30 మంది మృతి చెందారు. అనేక మందికి గాయాలయ్యాయని, ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు రాష్ట్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రదీప్ సిన్హా జడేజా తెలిపారు. మృతుల్లో నలుగురు పిల్లలు, ఎనిమిది మంది మహిళలున్నారని తెలిపారు. గాయపడ్డవారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. బొటాడ్ జిల్లాలో జరిగే వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు 60 మందితో వెళ్తున్న ట్రక్కు ప్రమాదానికి గురయినట్లు భావ్‌నగర్ ఇంచార్జి ఎస్‌పి ఐఎం సయీద్ తెలిపారు. ముందున్న వాహనాన్ని దాటే క్రమంలో ఘటన చోటు చేసుకుందన్నారు. ప్రమాద వివరాలను హోంశాఖ మంత్రి అసెంబ్లీలో వెల్లడించారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి విజయ్ రూపానీలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చాలా దురదృష్టకరమైన ఘటన అని, గాయపడ్డపడ్డవారు త్వరగా కోలుకోవాలని మోడీ ట్వీట్ చేసినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. మృతుల వారసులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా విడుదల చేశారు.



విపక్ష పార్టీలకు 13న సోనియా విందు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అన్ని ప్రతిపక్ష పార్టీలకు ఈనెల 13న విందు ఇవ్వనున్నారు. ఈ మేరకు అన్ని పార్టీల నాయకులను ఆమె ఆహ్వానించారు. బిజెపికి వ్యతిరేకంగా ఐక్య కూటమిని ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే సోనియా ఈ విందును ఏర్పా టు చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటులో వివిధ అంశాలపై ప్రతిపక్ష పార్టీలన్నీ ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగుతున్న తరుణంలో 2019 లోక్‌సభ ఎన్నికల కంటే ముందు ప్రతిపక్షాన్ని మరింత పటిష్టం చేసేందుకు, ఐక్య కూటమికి అంకురార్పణ చేసేందుకు గాను ఆమె ఈ అడుగు వేస్తున్నట్టు పార్టీకి చెందిన ఓ నేత తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు మూడో ఫ్రంట్‌ను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించిన నేపథ్యం లో బిజెపి, కాంగ్రెసేతర కూటములు అనే అంశాలు తెరపైకి వచ్చాయి. ఇలాంటి తరుణంలోనే సోనియా నుంచి ప్రతిపక్షాలకు విందుకు ఆహ్వానాలు అందడం గమనార్హం. సోనియా విందుతో పార్లమెంటు బయట, లోపల బిజెపిని వ్యతిరేకించే పార్టీలన్నీ ఒక చోట చేరుతున్నాయన్న సంకేతాలు వస్తున్నాయి. 'ఇది కేవలం విందు మాత్రమే కాదు, బిజెపి పాలనకు వ్యతిరేకంగా ఐక్య కూటమిగా ఏర్పడేందుకు ఆసక్తి చూపే పార్టీలన్నీ ఒక చోట చేరే వేదిక' అని ఓ సీనియర్ నాయకుడు పేర్కొన్నారు. ఆహ్వానాలు అందుకున్న వారంతా విందుకు హాజరవుతారని తెలిపారు. తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ సహా ప్రతిపక్ష నాయకులతో కలిసేందుకు సోనియా గాంధీ ఎంతో ఆసక్తితో ఉన్నారని పేర్కొన్నారు. పార్లమెం టు బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలన్నీ సభలోను, బయట నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. వివిధ అంశాలపై పార్లమెంటులో టిఆర్‌ఎస్, టిడిపి, ఎస్‌పి, బిఎస్‌పి, టిఎంసి, వామపక్షాలు, డిఎంకెతో పాటు ఇతర అన్ని పక్షాలు మం చి సమన్వయంతో వ్యవహరిస్తున్నాయని టిఎంసి నేత డెరిక్ తెలిపారు.

గాంధీ హత్య కేసు మళ్లీ తెరవం

న్యూఢిల్లీ: మహాత్మా గాంధీ హత్య కేసును మళ్లీ తెరవడం లేదా ఆ కేసు తీర్పును సరిచేయడం వంటివి చేయబోమని సుప్రీంకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. తీర్పును ఇన్నాళ్లు ఆపి ఉంచిన సుప్రీంకోర్టు సెంటిమెంట్లను కాక చట్టపరమైన సాక్ష్యాలనే నమ్ముతామని పేర్కొంది. గాంధీ హత్యను తిరిగి దర్యాప్తు చేయాలని, చారిత్రకమైన ఆ కేసులో చాలా కవరప్ చేశారని ముంబయికి చెందిన పిటిషనర్ డాక్టర్ పంకజ్ ఫడ్నవీస్ డిమాండ్ చేశారు.ఆయన మూడు తూటాల సిద్ధాంతాన్ని ప్రశ్నించారు.నాలుగో తూటాను ఎవరు పేల్చారని ప్రశ్నించారు. నాలుగో తూటాను నాథురామ్ గాడ్సే కాక మరో వ్యక్తి కాల్చి ఉండాలని వాదించారు. అకాడమిక్ పరిశోధన ప్రకారమే మళ్లీ దర్యాప్తు చేయాలని కోరుతున్నారే తప్ప ఎన్నో ఏళ్లు గడిచిపోయిన కేసులో చట్టపరమై ఇతర సాక్ష్యాలు లేవని కోర్టు పేర్కొంది.



ఎపి, కర్నాటకలో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ఉందిగా? : రావుల

మన తెలంగాణ/ హైదరాబాద్ : రాష్ట్రంలో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు రాజ్యాంగం ఒప్పుకోవడం లేదని చెబుతున్నారని, ప్రస్తుతం ఎపిలో, కర్నాటకలో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి ఎపిలోనూ వ్యవసాయ శాఖ మంత్రిగా కన్నా లక్ష్మీ నారాయణ ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించుకోవాలని సూచించారు. ఎన్‌టిఆర్ భవన్‌లో రావుల చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడారు. ధనిక రాష్ట్రమని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ గత నెల రోజులుగా ఆర్థిక ఆంక్షలను ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఆసరా పింఛన్లు, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలకు నిధులు ఆగిపోయాయన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేయడం కోసమే కొత్త కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా అప్పులు తీసుకుని ప్రజలపై భారం మోపాలని చూస్తున్నారని, ఇప్పటివరకు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌ల ద్వారా ఖర్చు చేసిన రూ. 5 లక్షల కోట్లను ఏయే రంగాలకు ఎంత మొత్తంలో ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం తీసుకున్న అప్పులు, బడ్జెట్‌లో ఖర్చులు చెప్పాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మమతకే కెసిఆర్ ఫోన్ చేశారు

మన తెలంగాణ/ హైదరాబాద్: పశ్చిమ బెంగాల్ సిఎం మమత బెనర్జీ తనకు ఫోన్ చేసినట్టు సిఎం కెసిఆర్ తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని, కెసిఆర్ స్వయంగా మమతబెనర్జీకి ఫోన్ చేసి మరీ మీ టెంట్‌లో చేరుతానన్నట్లు అక్కడి ప్రముఖ పత్రికలో ప్రచురితమైనదని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేశ్‌రెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం బిజెపినేత సుధాకర్‌శర్మతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అవినీతిపరులతో థర్డ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. సిఎం కెసిఆర్ మాయ మాటలు జిమ్మిక్కులు ప్రజలు విశ్వసించబోరన్నారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలో నాలుగు వేల మంది రైతులు ఆత్మహత్యలుచేసుకుంటే పట్టించుకోని కెసిఆర్ ఒక ఢిల్లీకి పోయి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. ఇంటింటికీ నీటి పేరుతో ప్రభుత్వం రూ.900 కోట్లతో చేపట్టాల్సిన పనిని, సిఎం రూ.40వేల కోట్లు ఖర్చుచేస్తోందని ఆరోపించారు.

ఎంవి యాక్ట్‌పై ఆర్‌టిసి సంఘాలు నిరసన



మన తెలంగాణ / హైదరాబాద్ : ప్రజా రవాణ సంస్థలకు నష్టం చేసే విధంగా ఉన్న మోటారు వాహనాల చట్టం సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని పలు ఆర్‌టిసి కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంవి యాక్ట్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఆర్‌టిసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా బస్ డిపోల వద్ద ధర్నాలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని, ప్రజా రవాణ సంస్థలను కాపాడాలని ధర్నాలలో పాల్గొన్న ఆర్‌టిసి కార్మికులు నినాదాలు చేశారు. రాష్ట్రంలోని వివిధ బస్ డిపోల వద్ద జరిగిన ధర్నాలలో ఆర్‌టిసి కార్మిక సంఘాల నాయకులు ఎస్.బాబు, కె.రాజిరెడ్డి, సాంబయ్య (ఎంప్లాయీస్ యూనియన్), వి.ఎస్.రావు (ఎస్‌డబ్ల్యుఎఫ్), జి.అబ్రహం (ఎస్‌డబ్ల్యుయు), బి.యాదగిరి (టిఎస్‌ఆర్‌టిసి కార్మిక పరిషత్), కె.వాసుదేవ రావు (ఆర్‌టిసి సూపర్ వైజర్స్ అసోసియేషన్) పాల్గొన్నారు. ఈ నెల నిర్వహించతలపెట్టిన 20న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలన్నారు. బస్‌భవన్ వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి ఎస్‌డబ్ల్యుఫ్ ప్రధాన కార్యదర్శి వి. ఎస్. రావు మాట్లాడుతూ కేంద్రం రోడ్డు రవాణ సంస్థ, రవాణ రంగాన్ని నిర్వీర్యానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు.

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో కార్మిక సంఘాల నాయకులు బి.వెంకటేష్ (ఎఐటియుసి), జి.మల్లేష్ (ఐఎన్‌టియుసి), పి.శ్రీకాంత్ (సిఐటియు), ఎ.నరేందర్ (ఐఎఫ్‌టియు), కె.నర్సింగ్‌రావు (టిఎన్‌టియుసి), వి.కిరణ్ (ఐఎఫ్‌టియు) పాల్గొన్నారు. బి.వెంకటేశం మాట్లాడుతూ ఎంవి యాక్ట్ సవరణ బిల్లు రవాణ రంగంలోని కార్మికుల జీవితాలను రోడ్డున పడేసే విధంగా ఉందని విమర్శించారు. రాజ్యసభలో బిల్లు చర్చకు వస్తే రాష్ట్రానికి చెందిన ఎంపిలు తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు.

సంఘ్ ఫాసిస్ట్ ధోరణికి అద్దం: చాడ

మన తెలంగాణ / హైదరాబాద్ : ఈశాన్య భారతంలో ప్రగతిశీల శక్తుల నిలయంగా ఉన్న త్రిపుర రాష్ట్రంలో లెనిన్ విగ్రహాన్ని కూల్చడం సంఘ్‌పరివార్ శక్తుల ఫాసిస్టు ధోరణికి అద్దం పడుతున్నదని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి విమర్శించారు. లెనిన్ విగ్రహాన్ని కూల్చివేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లెనిన్ విగ్రహాన్ని కూల్చడాన్ని నిరసిస్తూ వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర, ప్రగతిశీలవాదులు బుధవారం తెలంగాణ వ్యాపితంగా నిరసన దినం పాటించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. లెనిన్ విగ్రహాన్ని కూల్చివేయడాన్ని ఖండించే బదులు, విదేశీయుల విగ్రహాలు దేశంలో అవసరం లేదని, కేంద్ర హోంశాఖ మంత్రి ప్రకటించడం అవివేకం, బాధ్యతా రాహిత్యమన్నారు.

ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ను ఎత్తివేయండి

మన తెలంగాణ/ హైదరాబాద్: విదేశీ విద్యను అభ్యసించేందుకు మహాత్మా జ్యోతిభా పూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తుదారులందరికీ స్కాలర్‌షిప్‌ను మంజూరు చేయాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ బిసి సంక్షేమ శాఖ మంత్రి జోగురామన్నను కోరారు. ఈ మేరకు సచివాలయంలో మంగళవారం జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంత్రి జోగురామన్నకు వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా జాజులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సంతృప్తస్థాయిలో అర్హులైనవారందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. గత సంవత్సరం ఈ పథకంపై సరైన అవగాహన లేకపోవడంతో కేవలం 150 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈ పథకానికి అభ్యర్థుల పరిమితిని ఎత్తివేయాలని కోరారు. అందుకు మంత్రి జోగురామన్న సానుకూలంగా స్పందించినట్ల జాజుల తెలిపారు.

నగల భారీ చోరీ

(మొదటిపేజీ తరువాయి)

21 మంది పనివారు నగలను తయారు చేస్తున్నారు. కత్తులు, తుపాకులతో వచ్చిన అగంతకులు వారిని బెదిరించి ఒక్కొక్కరి చేతులు, కాళ్ళు కట్టేశారు. నోటికి ప్లాస్టర్ అంటించారు. ఇంతలో జైనల ఆలం అనే వ్యక్తి వచ్చి తయారీ కేంద్రం తలుపు తట్టాడు. అతనిని సైతం గదిలో బంధించి అరిస్తే చంపేస్తామని బెదిరించారు. దాదాపు గంటా ఇరువై నిమిషాల పాటు అక్కడే ఉండి ఆ గదిలో ఉన్న త్రిజోరీని బద్దలు కొట్టేందుకు యత్నించి విఫలమైయ్యారు. ఆగ్రహంతో దానిని తలకిందుల పడేశారు. అందులో దాచిన ఐదు కిలోల బంగారు నగలను దోచుకున్నారు. యథావిధిగా నడుచుకుంటూ వెళ్లారు. పోతూపోతూ ఆ గదిలో ఉన్న సీసీకెమెరాలను, ఫూటేజీలను ఎత్తుకుపోయారు. నిందితులంతా మాస్కు ధరించి ఉన్నారని, వీపుకు కళాశాల బ్యాగులు ధరించి ఉన్నారని, రెండు తుపాకులు, కత్తులతో వచ్చినట్లు అందులో పనిచేస్తున్న ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. కేంద్రం నిర్వాహకులు వెంటనే విషయాన్ని చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేయటంతో వారు ఒక్కసారిగా అప్రమత్తమైయ్యారు. విషయం తెలుసుకున్న డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ అంజయ్య, ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, టాస్క్‌ఫోర్స్ పోలీసులు, డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీమ్స్ రంగంలోకి దిగి సంఘటనపై బాధితుల నుంచి సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ దుకాణంలో 21 మంది పనిచేస్తున్నా ఒక్కరు కూడా అగంతకులను ప్రతిఘటించలేదని, సుమారు గంటకుపైగా అగంతకులు అక్కడే ఉన్నారని, నిజమైన దోపిడీ దొంగలైతే 20–30 నిమిషాలకు ఎక్కువగా ఉండరని, దీని వెనుక పాతనేరస్థులెవరైనా ఉన్నారా, కేంద్రంలో పని చేసే వారి హస్తం ఏమైనా ఉందా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే అగంతకులను పట్టుకొని తీరుతామని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపామని, తనిఖీలు ముమ్మరం చేసినట్లు వెల్లడించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ప్రియురాలిని చంపి పాతిపెట్టాడు

ఆపై మరో పెళ్లి ● యాదాద్రి భువనగిరి జిల్లాలో దారుణం



మన తెలంగాణ/ మోత్కూరు : ప్రేమ పేరుతో మోసపోయిన ఓ యువతి ప్రియుడి చేతిలో దారుణ హత్యకు గురైన సంఘటన మంగళవారం సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని బుజిలాపురం గ్రామంలో వెలుగు చూసింది. పోలీసులు, గ్రామస్తులు, మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మోత్కూరు మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి భార్గవి(23) ఆత్మకూరు(ఎం)లో వినాయక ఆస్పత్రిలో రిసెప్షనిస్టుగా విధులు నిర్వహిస్తుంది. అదే మండ లంలోని బుజిలాపురం గ్రామానికి చెందిన కాసగాని నరేందర్‌గౌడ్ అలియాస్ నందు గతంలో వినాయక ఆస్పత్రిలో అంబులెన్సు డ్రైవర్‌గా పని చేశాడు. అంబులెన్సు డ్రైవర్‌గా పని చేస్తున్న సమయంలో నరేందర్‌తో భార్గవికి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. దీంతో గత 5సంవత్సరాలుగా ఇరువురి మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తుంది. కాగా నరేందర్‌కు జనగాం జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఓ యువతితో పెళ్ళి కుదిరింది. పెళ్ళి కుదిరి న విషయం తెలిసిన భార్గవి నరేందర్‌ను నిలదీయడంతో పెళ్ళికి ముందురోజు భార్గవిని తన వ్యవసాయ బావివద్ద కు తీసుకెళ్లి మాయ మాటలు చెప్పి బండ రాయికి మోది దారుణంగా హత మార్చి, అక్కడే పూడ్చిపెట్టి నరేందర్ ఇంటికి వెళ్లి పెళ్లికి సిద్ధమయ్యాడు. తన కూతురు భార్గవి విధులకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో తండ్రి ల క్ష్మ య్య తెలిసిన వారి వద్ద వెతికాడు. కూతురు ఆచూకి లభ్యం కాకపోవడంతో ఆత్మకూరు(ఎం) పోలీసు స్టేషన్ లో సోమవారం ఫిర్యాదు చేశాడు. అనుమానంతో నరేందర్‌ను అదుపులోకి తీసుకొని విచారించడంతో భార్గవిని హత్యచేసి పూడ్చిపెట్టినట్లు ఒప్పుకున్నాడు. దీంతో మోత్కూరు, ఆత్మకూరు ఎస్ఐలు యం. సత్యనారాయణ, యాదగిరిలు తమ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసారు. అనంతరం చౌటుప్పల్ ఏసిపి రమేశ్ రామన్నపేట





సిఐ శ్రీని వాస్ సంఘటన స్థలాన్ని పరిశీలించా రు. రామన్నపేట ఏరియా ఆసుపత్రికి పోస్టు మార్టం ని మిత్తం మృతదేహాన్ని తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైతుల బతుకు మార్కెట్ కాపలా అయింది

- **మానుకోటలో రైతాంగ, నిరుద్యోగ సదస్సులో ప్రొఫెసర్ కోదండరాం**
- **భారీగా హాజరైన విద్యార్థి, యువకులు**



మనతెలంగాణ/ మహబూబాబాద్ ప్రతినిధి: అమరుల ప్రాణత్యాగాల పునాదులపై తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం తోవ చూపించారని ముఖ్యమంత్రి కెసిఆర్‌పై జెఏసి రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం నిప్పులు చెరిగారు. మంగళవారం స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఫంక్షన్ హాలులో జెఏసి జిల్లా చైర్మన్ డోలి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన రైతాంగ నిరుద్యోగ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాలడుతూ మహబూబాబాద్ జిల్లాలో చిన్నపాటి పరిశ్రమలు కూడా లేవని, కేవలం వ్యవసాయంపై మాత్రమే జీవనాధారంగా బ్రతుకుతున్న గిరిజన, బడుగు, బలహీన కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని, తెలంగాణ ఉద్యమంలో మానుకోటకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ నాలుగు సంవత్సరాల్లో జిల్లాలో 85 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆ కుటుంబాలు రోడ్డున పడితే, కాలేజీల్లో చదివే పిల్లలకు ఫీజులు కట్టలేక, పుస్తకాలు కొనలేక, చదువుకోసం ఆ కుటుంబాలు పడుతున్న ఆవేదన అంతా ఇంతా కాదని ఇదంతా చూస్తూ కనీసం సెక్రటేరియట్‌కు కూడా రాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన సాగిస్తున్నారని కనీసం అధికార పార్టీ ఎమ్మెల్యేలుకు కూడా ఆయనను చూసే అవకాశంలేదన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దింపుతూ ప్రాజెక్టుల పేరుతో 40శాతం పనులు చేసి 60శాతం నిధులు మింగుతున్నారని ఆయన ఆరోపించారు. ఎక్కడకు వెళ్ళినా రైతులకు రూ.4వేలు వద్దంటున్నారని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారని ఆయన అన్నారు. నేటి రాజకీయాల్లో మార్పులు రావాలంటే ఉద్యమాలతో మాత్రమే సాధ్యమని ఆదిశగా జెఏసి ఆధ్వర్యంలో రైతాంగ నిరుద్యోగ సదస్సులు ఏర్పాటు చేసి రైతులు, విద్యార్థులు, యువతను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. సదస్సుకు విచ్చేసిన కోదండరాంకు జెఏసి నాయకులు ఎండ్లబండిలో ధాన్యం తీసుకువెళుతున్న రైతు బొమ్మను బహూకరించారు. ఈ సదస్సులో జెఏసి కోచైర్మన్ ప్రొఫెసర్ ఇటుకాల పురుషోత్తం, రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు అంబటి శ్రీను, రాష్ట్ర కోకన్వీనర్ బైరి రమేష్, బిక్షపతి, కలువకొలను ప్రవీణ్‌రాజు, గౌని ఐలయ్య, జైసింగ్ రాథోడ్, గుగ్గిళ్ళ పీరయ్య, హరినాయక్, చుంచు శ్రీశైలం, భీమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యలో సీట్ల పెంపు

మన తెలంగాణ / హైదరాబాద్: తెలంగాణ వైద్య విద్యలో మరో 27 సీట్లు పెరిగాయి. పీజీ విద్యలో ఈ సీట్లను పెంచుతూ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చొరవతో ప్రభుత్వ ఆసుప్రతిలో సదుపాయాల కల్పనతో పాటు ఆధునీకరణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నారు. దీనివల్ల మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి తెలిపారు. సీట్ల పెంపునకు సంబంధించి అనుమతిస్తూ లేఖ మంగళవారం లేఖ రాసింది. విభాగాల వారీగా పెరిగిన వైద్య సీట్ల వివరాలు ఇలా ఉన్నాయి. గాంధీ అనెస్తిషియా విభాగంలో రెండు, ఛాతి విభాగంలో మరో సీటు, కాకతీయ మెడికల్ కాలేజీలో చర్మ వ్యాధులలో ఒకటి, స్త్రీ చికిత్సలో ఐదు, రేడియాలజీలో మూడు, ఈఎన్‌టిలో ఒకటి, కంటి విభాగంలో మరొక సీటును పెంచారు. నిమ్స్‌లో మత్తు విభాగంలో ఆరు సీట్లు, ఉస్మానియాలో స్త్రీ వ్యాధుల విభాగంలో నాలుగు సీట్లు, ఈఎన్‌టిలో మూడు సీట్లను పెంచారు.

15.239 కిలోల బంగారం పట్టివేత



మనతెలంగాణ/ సిటీబ్యూరో : జ్యువెల్లరీ వ్యాపారులు ప్రభుత్వానికి పన్నులు ఎగవేస్తూ తమ వ్యాపారాలను యదేచ్చగా చేసుకుంటున్నారనేది ఇప్పటి వరకు రహస్యం. ఇప్పుడు నగర పోలీసులు పట్టుకున్న నిందితులతో అది బహిర్గతమైంది. ప్రభుత్వానికి పన్నులు చెల్లించాల్సి వస్తుందని అక్రమంగా బంగారాన్ని రవాణా చేస్తూ ఇద్ద రు నిందితులు పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుండి సరైన రశీదులు లేకుండా ఉన్న 15.239 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో పోలీసు కమిషనర్ వివి శ్రీనివాస్‌రావు ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నగరంలోని రామాంతాపూర్ ప్రాం తానికి చెందిన వైష్ణవ్ మనోజ్ కుమార్ (42), బహదూర్‌పురాకు చెందిన ప్రదీప్ అగర్వాల్(23)లు ఇద్దరు ఉర్దూషరీఫ్ చార్‌కమాన్ ప్రాంతంలోని యశస్వి అగర్వాల్ (30)కు చెందిన రాజారామ్ జ్యువెల్స్‌లో పనిచేస్తున్నారు. మనోజ్, ప్రదీప్‌లు ఇద్దరూ కలిసి 15 కిలోల బంగారాన్ని తీసుకుని వెళ్తున్నారు. కాగా శాలిబండ పోలీసు ఇన్‌స్పెక్టర్ లింగయ్య తన బృందంతో అలియాబాద్‌లో నాకాబందీ చేపడుతూ వాహనాల తనిఖీలను నిర్వహిస్తున్నారు. అయితే, ఇద్దరు వ్యక్తులున్న ఒక ఆటో పోలీసుల వద్ద ఆపకుండా వెళ్ళిపోయింది. ఇది గమనించిన లింగయ్య చాంద్రాయణగుట్ట పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు తనిఖీలు మొదలుపెట్టారు. అప్పుడు ఆలియాబాద్‌లో నిలుపకుండా వచ్చిన ఆటోను పోలీసులు పట్టుకుని తనిఖీ చేపట్టగా ఈ బంగారం దొరికింది. నిందితులైన మనోజ్, ప్రదీప్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా... రాజారామ్ జ్యువెల్స్‌కు చెందిన బంగారమని తెలిపారు. దీంతో ఆ సంస్థ యజమాని యశస్వి అగర్వాల్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా జోయ్‌అలుకాస్ వంటి సంస్థలు రాజారామ్ జ్యువెల్స్ వద్ద నగలను తయారు చేయించుకుంటారని తేలింది. దీంతో ఆదాయపుపన్ను శాఖ అధికారులకు నగర పోలీసు కమిషనర్ శ్రీనివాస్‌రావు సమాచారమందించారు. వారు వీరి వద్దవున్న బంగారాన్ని తీసుకుని అన్నిరకాల విచారణ చేపట్టి తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. నిందితులను పట్టుకున్న ఇన్‌స్పెక్టర్ లింగయ్య, ప్రకాశ్‌రెడ్డిలను, వారి బృందాన్ని కమిషనర్ అభినందించారు.

కనీస మట్టాలు కాపాడండి

(మొదటిపేజీ తరువాయి)

మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం తెలంగాణ 24.467 టిఎంసిలు, ఆంధ్రప్రదేశ్ 9.303 టిఎంసిలను ఈ నెల వరకు వాడుకోవచ్చని, అదే సమయంలో శ్రీశైలం ప్రాజెక్టు నీటి మట్టాన్ని కనీసంగా 834 అడుగులు, నాగార్జునసాగర్‌లో 520 అడుగులు ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఈ నెల 20వ తేదీ తర్వాత నాగార్జునసాగర్‌లో 515 అడుగుల వరకూ వెళ్ళవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుత సాగునీటి సంవత్సరం (2017 జూన్ నుంచి 2018 మే వరకు) కృష్ణా జలాలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు 34:66 నిష్పత్తిలో పంచుకోవాలని రెండు రాష్ట్రాలు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశాయని, మైనర్ ఇరిగేషన్, గోదావరి నది నుంచి మళ్ళించే నీరు ఈ లెక్కల్లోకి రాదని బోర్డు సభ్య కార్యదర్శి పరమేశం ఆ లేఖలో గుర్తు చేశారు. ఈ ఏడాది మే చివరి వరకు కనీసంగా 46 టిఎంసిల నీరు అవసరమవుతుందని తెలంగాణ ఇంజనీర్ ఇన్ ఛీఫ్, 30.38 టిఎంసిలు అవసరమవుతుందని ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తి చేశాయని పేర్కొన్నారు. మార్చి నెల చివరి వరకు పరిగణనలోకి తీసుకుంటే 19 టిఎంసిలు అవసరమవుతుందని తెలంగాణ, 26.38 టిఎంసిలు అవసరమవుతుందని ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తి చేశాయని, కానీ ఫిబ్రవరి 28 నాటికి శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లలో కేవలం 33.77 టిఎంసిలు మాత్రమే ఉన్నందున ఈ రెండింటి మొత్తం అవసరమైన 45.38 టిఎంసిలు ఇవ్వడం సాధ్యం కాదని పరమేశం గుర్తుచేశారు. అందువల్లనే రెండు రిజర్వాయర్లలో ఉన్న నీటిని 34:66 నిష్పత్తిలో రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేయడానికి రెండు రాష్ట్రాలూ ఒప్పుకున్నాయని, గత సమావేశంలో చేసిన నిర్ణయం మేరకు వాడుకున్న తర్వాత మిగిలిన వాటాను కలుపుకుంటే ఇప్పుడు తెలంగాణ 24.467 టిఎంసిలను, ఆంధ్రప్రదేశ్ 9.303 టిఎంసిలను వినియోగించుకోవాలని స్పష్టం చేశారు.

రెండు రాష్ట్రాల మధ్య అంగీకారంతోనే ఈ ఉత్తర్వులను జారీ చేస్తున్నందువల్ల రెండు రిజర్వాయర్ల నుంచి నీటి విడుదల సమయంలో వాటివాటి ప్రాధాన్యతలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నాగార్జునసాగర్‌కు విడుదల చేయాల్సిన నీటిని కుడి విద్యుత్ ఉత్పత్తి కేంద్రంనుంచి విడుదల చేయాలని, ఫలితంగా విద్యుత్ అవసరంతో పాటు నీటి విడుదల కూడా సాకారమవుతుందని పేర్కొన్నారు. ఒకవేళ విద్యుత్ ఉత్పత్తి అవసరం లేదని భావించినట్లయితే స్లూయిజ్ గేట్ల ద్వారా విడుదల చేయాలని పేర్కొన్నారు. తప్పనిసరిగా శ్రీశైలం రిజర్వాయర్ నీటి మట్టం ఈ నెల 20వ తేదీ వరకు 834 అడుగులు, నాగార్జునసాగర్‌లో 520 అడుగులు ఉండేలా చూడాలని, ఆ తర్వాత నాగార్జునసాగర్‌లో 515 అడుగులు ఉండేలా చూసుకోవాలని, ఈ మేరకు రెండు రాష్ట్రాల ప్రాజెక్టుల ఛీఫ్ ఇంజనీర్లు సమన్వయం చేసుకోవాలని పరమేశం సూచించారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు నీటి విడుదల సమయంలో తెలంగాణ అవసరాలను కూడా సమన్వయం చేసి నీటి వృథాను అరికట్టేలా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఏ ఉద్దేశం కొరకు ఈ రెండు రాష్ట్రాలు నీటిని కోరుకుంటున్నాయో వీలైనంతవరకు ఆ అవసరాలకే వినియోగించేలా చూసుకోవాలని సూచించారు. ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న నీరు, చేరుకుంటున్న నీటి వివరాలను రెండు రాష్ట్ర ప్రభుత్వాలూ సంయుక్తగా బోర్డుకు నివేదించాలని స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వులు రెండు రాష్ట్రాల సమ్మతితో వెలువరిస్తున్నందున అక్షరాలా అమలయ్యే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు.

సీనియర్లు ఢిల్లీకి

(మొదటిపేజీ తరువాయి)

క్రియాశీలక పాత్ర పోషిస్తున్న సమయంలో గరిష్ట సంఖ్యలో ఎంపిలు ఉండడం చాలా అవసరమని భావిస్తున్నారు. అందువల్లనే ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్న సీనియర్ నేతలు కడియం శ్రీహరి, హరీశ్‌రావు, ఈటల రాజేందర్, తుమ్మల నాగేశ్వరరావు, తలసాని శ్రీనివాస యాదవ్, పట్నం మహేందర్‌రెడ్డి లాంటివారందరినీ లోక్‌సభకు పంపాలని భావిస్తున్నట్లు తెలిసింది. వీరంతా సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉండడంతో పాటు జిల్లా వ్యాప్తంగా గణనీయమైన పలుకుబడి, ప్రజాదరణ కలిగినవారు అనేది బలం చేకూరుస్తోంది. ప్రస్తుతం ఈ మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల లోక్‌సభ నియోజకర్గాల నుంచే పోటీ చేయించాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. జాతీయ రాజకీయాలపై దృష్టి పెట్టినందువల్ల ఈసారి కెసిఆర్ లోక్‌సభకు కూడా పోటీ చేసే అవకాశం ఉంది. రాజకీయ ప్రస్థానానికి వేదికగా నిలిచిన సిద్ధిపేట నుంచి అసెంబ్లీకి, మెదక్ లోక్‌సభ నుంచి ఈసారి పోటీ చేయనున్నట్లు పార్టీ వర్గాలు సూచనప్రాయంగా తెలిపాయి. మహబూబాబాద్, ఆదిలాబాద్, జహీరాబాద్, పెద్దపల్లి, ఖమ్మం తదితర లోక్‌సభ స్థానాల్లో ఈసారి సీనియర్లకు టిక్కెట్లు దక్కనున్నాయి. ఒకవేళ లోక్‌సభకు వెళ్ళడానికి యిష్టం లేనట్లయితే వీలైనంత వరకు పార్టీ ప్రయోజనాల దృష్ట్యా తప్పదని అర్థం చేయించడంతో పాటు కుదరని పక్షంలో అసెంబ్లీకి పోటీ చేయించే చర్చలు జరుగుతున్నాయి. సుమన్, నగేష్, మల్లారెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లాంటి చాలామంది ఈసారి అసెంబ్లీకి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతుండడం కొంత కలిసొచ్చినట్లయింది. ఈ మార్పు భవిష్యత్తులో 'కేంద్రానికి కెసిఆర్, రాష్ట్రానికి కెటిఆర్' అనే పరోక్ష సంకేతం ఇవ్వడానికి, యువకుడైన కెటిఆర్ నాయకత్వంలో యువకులు ఉత్సాహంగా పనిచేసే వీలు కలుగుతుందని పార్టీలో సీనియర్ నాయకులు చాలా మంది అభిప్రాయపడుతున్నారు. నిజానికి సీనియర్‌లు ఈసారి లోక్‌సభకు వెళ్తారని గత కొంతకాలంగా పార్టీలో అంతర్గతంగా ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ పార్టీలోనే చాలా మంది నేతలు పెద్దగా పట్టించుకోలేదు. జాతీయ రాజకీయాల్లో కెసిఆర్ కీలక భూమిక పోషిస్తారన్న స్పష్టత అప్పటికి లేకపోవడం కారణం కావచ్చు. ఇప్పుడు కెసిఆర్ భవిష్యత్ రాజకీయ వ్యూహం వెల్లడికావడంతో అవి నిజమేనన్న అభిప్రాయం కలుగుతోంది. రాష్ట్రంలో ఇప్పటికే ఒక మేరకు పార్టీపరంగా గట్టి పునాది పడినందువల్ల సీనియర్ నేతల అవసరం సమీప భవిష్యత్తులో కేంద్ర స్థాయిలో అవసరమవుతుందని కెసిఆర్ భావిస్తున్నారు. ఒకవేళ లోక్‌సభకు వెళ్ళడానికి సీనియర్ నాయకులు సుముఖంగా లేనట్లయితే వారి కుటుంబం సభ్యులకు అసెంబ్లీ అవకాశాలను కల్పించాలన్న ప్రతిపాదన కూడా పార్టీలో ఉంది. అందులో భాగమే ఈటల రాజేందర్ భార్య జమున, కడియం శ్రీహరి కుమార్తె, రెడ్యానాయక్ కుమార్తె, తలసాని కుమారుడు లాంటి దాదాపు పదిహేను మంది పేర్లు వెలుగులోకి రావడం. మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్‌ను సికింద్రాబాద్ లోక్‌సభ నుంచి పోటీ చేయించాలన్న ఆలోచన కూడా ఉంది. ఇప్పటికే అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల్లో పార్టీ బలం, బలహీనతలతో పాటు ఎంఎల్‌ఏలు, ఎంపిల గెలుకుకు అనుకూల, ప్రతికూల అంశాలను సర్వేల ద్వారా తెలుసుకుంటున్నారు. బలహీనత ఉన్నట్లయితే దానికి కారణం ఏంటి, అది పార్టీపైన ఎలాంటి ప్రభావం చూపుతుంది... తదితర అంశాలపై కూడా లోతుగా విశ్లేషణ జరుగుతోంది. ఇంటెలిజెన్స్ సర్వే నివేదికలతో పాటు రెండు ప్రైవేటు సంస్థల ద్వారా కూడా గత కొంత కాలంగా నిరంతర సర్వేలు జరుగుతున్నాయి. ఈసారి లోక్‌సభకు పంపాలనుకుంటున్న సీనియర్ నేతలంతా దాదాపు గెలిచేవారేనన్న అభిప్రాయం పార్టీలో నెలకొంది.



రైతు బాంధవుడు కెసిఆర్

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ టిఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కెసిఆర్ ప్రగతి సభకు మంత్రి కెటిఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 2019 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ముఖద్వారమైన కోదాడ నియోజకవర్గం నుండే విజయయాత్ర ప్రారంభం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క వాగ్దానాన్ని కూడా గత పాలకులు అమలు చేయలేక పోయారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు బస్సుయాత్ర పేరుతో మోసం చేసేందుకు వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో టిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పరచి నాలుగు సంవత్సరాలు పూర్తి కాకముందే ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని ఆయన తెలిపారు. ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడమే కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, వసతిగృహాలకు సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని, గిరిజన తండాలలో ఆడపిల్లలను అమ్ముకుంటున్న సంఘటనలు చూసి చలించిపోయి వారిని అదుకునేందుకు కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ వంటి పథకాలను తీసుకువచ్చారన్నారు. గత పాలకులు 200 రూపాయిల పెన్షన్ ఇస్తే తమ ప్రభుత్వం రూ. 1500 ఇస్తోందన్నారు. అదే విధంగా 35 లక్షల రైతు కుటుంబాలకు రుణ మాఫీ చేసినట్లు కెటిఆర్ వెల్లడించారు. 72 లక్షల రైతు కుటుంబాలకు 5 లక్షల రూపాయిల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. కోదాడ పురపాలక సంఘ అభివృద్ధికి రెండు దఫాలుగా రూ. 50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి కెటిఆర్ సభాముఖంగా ప్రకటించారు. కార్యక్రమంలో మరో మంత్రి జగదీష్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఏ దేశంలో లేని అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ప్రభు త్వ వైద్యశాలల్లో ప్రసూతి అయిన మహిళలకు రూ.12 వేలు, పిల్లకు కెసిఆర్ కిట్లు ఇస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, రాష్ట్ర చీఫ్‌విప్ సునీతమహేందర్‌రెడ్డి, ఎంఎల్‌ఏలు కుసుగుంట్ల ప్రభాకర్, గాదరి కిశోర్, వేముల వీరేశం, నల్లబోతు భాస్కర్, ఎమ్మెల్సీలు పల్లారాజేశ్వర్‌రెడ్డి, కర్నె ప్రభాకర్, పూలరవీందర్ పాల్గొన్నారు.

వార్నర్ పదవికి ఢోకా లేదు: లెహమాన్



దర్బన్: దక్షిణాఫ్రికాతో జరిగే టెస్టు సిరీస్‌లో డేవిడ్ వార్నర్ వైస్ కెప్టెన్‌గా కొనసాగుతాడని ఆస్ట్రేలియా ప్రధాన కోచ్ డారెన్ లెహమాన్ స్పష్టం చేశాడు. దక్షిణాఫ్రికా వికెట్ కీపర్ డికాక్‌తో గొడవ నేపథ్యంలో వార్నర్‌ను వైస్ కెప్టెన్సీ తొలగిస్తారనే వార్తలు వచ్చిన నేపథ్యంలో లెహమాన్ స్పందించాడు. ఈ గొడవలో వార్నర్ తప్పేమిలేదన్నాడు. డికాక్ అసభ్య పదజాలం ఉపయోగించడం వల్లే పరిస్థితి చేయి దాటిందన్నాడు. చాలా సేపటి వరకు సహనంతో వ్యహరించిన వార్నర్‌ను డికాక్ మరింత వేధింపులకు గురి చేశాడన్నాడు. అంతేగాక వార్నర్ కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని లెహమాన్ అన్నాడు. దీంతో ఓపిక నశించిన వార్నర్ ఘర్షణకు దిగాడని వివరించాడు. కాగా, ఈ విషయంపై తాము జరిపిన విచారణలో వార్నర్ నిర్దోషి అని తేలిందన్నాడు. దీంతో అతనిపై ఎటువంటి క్రమశిక్షణ చర్యలు ఉండవని ప్రకటించాడు. సిరీస్‌లో మిగిలిన టెస్టులకు కూడా వార్నర్ వైస్ కెప్టెన్‌గా ఉంటాడని స్పష్టం చేశాడు. ఈ విషయమై వచ్చిన వార్తల్లో నిజం లేదని లెహమాన్ పేర్కొన్నాడు.

భారత మహిళలకు రెండో విజయం

- కొరియాతో హాకీ సిరీస్

ఇన్‌చియాన్: దక్షిణ కొరియాతో జరుగుతున్న హాకీ సిరీస్‌లో భారత మహిళా జట్టు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. మంగళవారం ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో భారత్ 3–2 గోల్స్ తేడాతో ఆతిథ్య కొరియాను ఓడించింది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2–0 ఆధిక్యాన్ని అందుకుంది. ఆట ప్రారంభం నుంచే భారత్ దూకుడుగా ఆడింది. ఆరో నిమిషంలో పూనమ్ రాణి భారత్‌కు మొదటి గోల్ సాధించి పెట్టింది. అయితే ఈ ఆనందం ఎక్కువ సేపు నిలువలేదు. పదో నిమిషంలో యూరిమ్ లీ కొరియాకు తొలి గోల్ అందించింది. దీంతో స్కోరు 1–1తో సమమైంది. తర్వాత రెండు జట్లు గోల్స్ కోసం తీవ్రంగా పోరాడాయి. ఎట్టకేలకు భారత్ ప్రయత్నం ఫలించింది. 27వ నిమిషంలో భారత కెప్టెన్ రాణి రాంపాల్ జట్టుకు రెండో గోల్ అందించింది. కాగా, ద్వితీయార్ధం ప్రారంభంలోనే జుంగియాన్ సియో గోల్ చేసి స్కోరును మళ్లీ స్కోరు చేసింది. కాగా తర్వాతి నిమిషంలోనే గుర్జిత్ కౌర్ భారత్‌కు మూడో గోల్ సాధించి పెట్టింది. ఈ ఆధిక్యాన్ని చివరి వరకు కాపాడు కోవడంలో సఫలమైన భారత్ విజయాన్ని అందుకుంది. మరోవైపు కొరియా కూడా స్కోరును సమం చేసేందుకు తీవ్రంగా పోరాడినా ఫలితం లేకుండా పోయింది.



'మను'కు రెండో స్వర్ణం

- మిక్స్‌డ్‌లో ప్రకాశ్‌తో కలిసి పసిడి పతకం
- ప్రపంచ కప్ షూటింగ్



న్యూఢిల్లీ: మెక్సికోలో జరుగుతున్న సీనియర్ షూటింగ్ ప్రపంచకప్‌లో భారత యువ షూటర్ మను బాకర్ మరో పసిడి పతకం గెలుచుకొని పెను ప్రకంపనలు సృష్టించింది. ఇప్పటికే మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో స్వర్ణం గెలిచి చరిత్ర సృష్టించిన మను మిక్స్‌డ్ విభాగంలో పసిడి సాధించింది. భారత ఆటగాడు ఓం ప్రకాశ్ మితర్వాల్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్‌లో బరిలోకి దిగిన మను స్వర్ణంతో మెరిసింది. ఈ ప్రపంచకప్ షూటింగ్‌లో మను సాధించిన రెండో పసిడి పతకం కావడం విశేషం. మిక్స్‌డ్ విభాగంలో మను–మితర్వాల్ జోడీ 476.1 పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. అసాధారణ ఆటతో చెలరేగిన భారత జంట అగ్రస్థానాన్ని దక్కించుకుంది. మరోవైపు జర్మనీ జంటకు రజతం, ఫ్రాన్స్ జోడీకి కాంస్య పతకం దక్కింది. కాగా, 16 ఏళ్ల మను మహిళల వ్యక్తిగత 10 మీటర్ల విభాగంలో స్వర్ణం గెలిచి సంచలనం సృష్టించింది. ఇంత చిన్న వయసులో ప్రపంచకప్‌లో పతకం నెగ్గిన తొలి భారత షూటర్‌గా రికార్డు నెలకొల్పింది. తాజాగా మరో స్వర్ణం తన ఖాతాలో జమ చేసుకుని తన ఆనందాన్ని రెట్టింపు చేసుకుంది. ఈ సందర్భంగా మను మాట్లాడుతూ ప్రపంచకప్‌లో వరుసగా రెండు స్వర్ణాలు సాధించడ కొత్త అనుభూతిని ఇచ్చిందని చెప్పింది. భవిష్యత్తులో మరింత మెరుగ్గా రాణించేందుకు ఈ పతకాలు దోహదం చేస్తాయనే నమ్మకాన్ని మను వ్యక్తం చేసింది. ఇదిలావుండగా ఈ ప్రపంచకప్‌లో భారత షూటర్ల హవా నడుస్తోంది. ఇప్పటికే భారత్ ఈ నాలుగు స్వర్ణాలతో సహా ఏడు పతకాలు గెలిచి అగ్రస్థానంలో కొనసాగుతోంది.

లంక ఘన విజయం

ధావన్ మెరుపులు వృథా, తొలి మ్యాచ్‌లో భారత్ ఓటమి, ముక్కోణపు టి-20 టోర్నీ



కొలంబో: ముక్కోణపు ట్వంటీ–20 టోర్నమెంట్‌లో ఆతిథ్య శ్రీలంక జట్టు శుభారంభం చేసింది. మంగళవారం జరిగిన తొలి మ్యాచ్‌లో శ్రీలంక ఐదు వికెట్ల తేడాతో టీమిండియాను చిత్తు చేసింది. సీనియర్లు లేకుండా బరిలోకి దిగిన భారత్ ఆశించిన స్థాయిలో రాణించలేక ఓటమి చవిచూసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన లంక మరో 9 బంతులు మిగిలివుండగానే ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. భారీ లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన లంక ప్రారంభం నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లు దనుష్క గుణతిలక రెండు సిక్స్‌లు ఒక ఫోర్‌తో 19, కుశాల్ మెండిస్ రెండు ఫోర్లతో 11 పరుగులు చేసి మెరుగైన ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ ఔటైనా కుశాల్ పెరీరా అద్భుత బ్యాటింగ్‌తో జట్టుకు అండగా నిలిచాడు. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగిన కుశాల్ పరుగుల వర్షం కురిపించాడు. భారీ సిక్సర్లు, ఫోర్లతో భారత బౌలర్లను ఉతికి ఆరేశాడు. చెలరేగి ఆడిన కుశాల్ 37 బంతుల్లోనే ఆరు ఫోర్లు, మరో నాలుగు సిక్సర్లతో 66 పరుగులు చేశాడు. చివర్లో తిసార పెరీరా రెండు ఫోర్లు, ఒక సిక్స్‌తో పది బంతుల్లోనే 22 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో లంక ఘన విజయాన్ని అందుకుంది.

స్కోరుబోర్డు:

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (సి) జీవన్ మెండిస్ (బి) చమీరా 0, శిఖర్ ధావన్ (సి) తిసారా పెరీరా (బి) గుణతిలక 90, సురేశ్ రైనా (బి) నువాన్ ప్రదీప్ 1, మనీష్ పాండ (సి) గుణతిలక (బి) జీవన్ మెండిస్ 37, రిషబ్ పంత్ (సి) ప్రదీప్ (బి) చమీరా 23, దినేష్ కార్తీక్ నాటౌట్ 13, ఎక్స్‌ట్రాలు 13, మొత్తం 20 ఓవర్లలో 174/5.

బౌలింగ్: దుష్మంతా చమీరా 4–0–33–2, నువాన్ ప్రదీప్ 3–0–38–1, అకిల ధనంజయ 4–0–37–0, తిసారా పెరీరా 3–0–25–0, జీవన్ మెండిస్ 3–0–21–1, దనుష్క గుణతిలక 3–0–16–1.

శ్రీలంక ఇన్నింగ్స్: దనుష్క గుణతిలక (సి) రిషబ్ (బి) ఉనద్కట్ 19, కుశాల్ మెండిస్ (సి) ధావన్ (బి) వాషింగ్టన్ 11, కుశాల్ పెరీరా (స్టంప్డ్) కార్తీక్ (బి) వాషింగ్టన్ 66, దినేష్ చండీమల్ (బి) చాహల్ 14, ఉపుల్ తరంగ (బి) చాహల్ 17, దాసున్ శనక నాటౌట్ 15, తిసారా పెరీరా నాటౌట్ 22, ఎక్స్‌ట్రాలు 11, మొత్తం 18.3 ఓవర్లలో 175/5.

బౌలింగ్: జైదేవ్ ఉనద్కట్ 3–0–35–1, వాషింగ్టన్ సుందర్ 4–0–28–2, శార్దూల్ ఠాకూర్ 3.3–0–42–0, చాహల్ 4–0–37–2, విజయ్ శంకర్ 2–0–14–0.




ధావన్ మెరుపులు..

అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌కు ప్రారంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్‌గా వచ్చిన కెప్టెన్ రోహిత్ శర్మ (0) ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. తర్వాత వచ్చిన సీనియర్ ఆటగాడు రైనా (1) కూడా నిరాశ పరిచాడు. దీంతో భారత్ 9 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో ఇన్నింగ్స్‌ను కుదుట పరిచే బాధ్యతను ధావన్ తనపై వేసుకున్నాడు. అతనికి మనీష్ పాండే అండగా నిలిచాడు. లంక బౌలర్లపై ఎదురు దాడికి దిగిన ధావన్ ఫోర్లు, సిక్సర్లతో చెలరేగిపోయాడు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన ధావన్ 49 బంతుల్లోనే ఆరు ఫోర్లు, మరో ఆరు సిక్సర్లతో 90 పరుగులు చేసి ఔటయ్యాడు. మనీష్ పాండే (37), రిషబ్ పంత్ (23), దినేష్ కార్తీక్ (13) రాణించడంతో భారత్ స్కోరు 174కు చేరింది.

భారత్ ఫైనల్ ఆశలు గల్లంతు

- ఆస్ట్రేలియా చేతిలో ఓటమి, సుల్తాన్ అజ్లాన్‌షా హాకీ



ఇఫో(మలేసియా): ఇక్కడ జరుగుతున్న సుల్తాన్ అజ్లాన్ షా కప్ హాకీ టోర్నమెంట్‌లో భారత్ మరో ఓటమి చవిచూసింది. మంగళవారం జరిగిన మూడో మ్యాచ్‌లో భారత్ 2–4 గోల్స్ తేడాతో అగ్రశ్రేణి జట్టు ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలైంది. ఈ టోర్నమెంట్‌లో భారత్‌కు ఇది రెండో ఓటమి. తొలి మ్యాచ్‌లో అర్జెంటీనా చేతిలో ఓటమి పాలుకాగా, ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌ను డ్రాతో సరిపెట్టుకొంది. కాగా, ఈ ఓటమితో భారత్ టైటిల్ రేసు నుంచి నిష్క్రమించింది. ట్రోఫీ రేసులో నిలువాలంటే కచ్చితంగా నెగ్గాల్సిన మ్యాచ్‌లో భారత్‌కు ఓటమి తప్పలేదు. దీంతో ఫైనల్ ఆశలు నీరుగారాయి. ప్రారంభం నుంచే ఆస్ట్రేలియా దూకుడైన ఆటతో భారత్‌ను హడలెత్తించింది. పదేపదే భారత గోల్ పోస్ట్‌పై దాడులు చేస్తూ గోల్ కోసం ప్రయత్నించింది. 28వ నిమిషంలో మార్క్ నోవెల్స్ ఆస్ట్రేలియాకు మొదటి గోల్ అందించాడు. ప్రథమార్ధంలో ఆస్ట్రేలియా 1–0 ఆధిక్యంలో నిలిచింది. ద్వితీయార్ధంలో మరింత చెలరేగి ఆడిన కంగారూలు మూడు గోల్స్ సాధించారు. 35వ నిమిషంలో అరన్ జల్వెస్కి, 38వ నిమిషంలో డానియల్ బిలే గోల్స్ సాధించారు. మరో రెండు నిమిషాల తర్వాత బ్లేక్ గోవర్స్ ఆస్ట్రేలియా తరపున నాలుగో గోల్ సాధించాడు. కాగా, భారత్ తర్వాత తన దూకుడును పెంచింది. రమన్‌దీప్ ఇంగ్ 52, 53వ నిమిషాల్లో వెంటవెంటనే రెండు గోల్స్ సాధించాడు. అయితే మిగతావారు విఫలం కావడంతో భారత్‌కు ఓటమి తప్పలేదు.

జొకోవిచ్‌కు అంత సులువుకాదు: బోరిస్ బేకర్



మాడ్రిడ్: వరుస గాయాలతో సతమతమవుతున్న సెర్బియా దిగ్గజం నొవాక్ జొకోవిచ్ మళ్లీ కోలుకొని ప్రపంచ టెన్నిస్ శాసించడం అంత సులువుకాదని అతని మాజీ ప్రధాన కోచ్ బోరిస్ బేకర్ అభిప్రాయపడ్డాడు. గాయాలు వెంటాడడంతో గతంలో స్విస్ స్టార్ రోజర్ ఫెదరర్, స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్‌లు చాలా కాలం వరకు అంతర్జాతీయ టెన్నిస్‌కు దూరమయ్యారన్నాడు. అయితే ఫెదరర్, నాదల్‌లు గాయాల నుంచి కోలుకొని మళ్లీ ప్రపంచ టెన్నిస్‌లో అగ్రపథంలో దూసుకెళ్లిన విషయాన్ని బేకర్ గుర్తు చేశాడు. కిందటి ఏడాది ఫెదరర్, నాదల్‌లు రెండేసి గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ గెలుచుకోవడమే వారి అంకిత భావానికి నిదర్శనమన్నాడు. అయితే వారిలా జకోవిచ్ మళ్లీ టెన్నిస్‌లో మునుపటి వైభవం సాధించడం దాదాపు అసాధ్యమని బేకర్ జోస్యం చెప్పాడు. అయితే పోరాటానికి మరో పేరుగా చెప్పుకునే నొవాక్‌ను తక్కువ అంచనా వేయడం కూడా పొరపాటే అవుతుందన్నాడు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనన్నాడు. కానీ, సవాళ్లను ఎదుర్కొవడంలో తన దృష్టిలో ఫెదరర్, నాదల్‌లకే ప్రథమ స్థానం ఉంటుందన్నాడు. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగడం వీరిద్దరికే సాధ్యమని బేకర్ స్పష్టం చేశాడు.



గేల్, హెత్మియార్ శతకాలు

- విండీస్ శుభారంభం, అఫ్గాన్‌కు జింబాబ్వే షాక్
- ప్రపంచకప్ క్వాలిఫయింగ్ పోటీలు

హరారే: ప్రపంచకప్ క్వాలిఫయింగ్ పోటీల్లో విండీస్ శుభారంభం చేసింది. మరోవైపు అఫ్గానిస్థాన్ వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో అఫ్గాన్‌కు ఓటమి తప్పలేదు. మరోవైపు స్కాట్లాండ్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. శివమెత్తిన గేల్, హెత్మియార్ యునైటెడ్ అరబ్ ఎమిరెట్స్ (యూఎఇ)తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన విండీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్ క్రిస్ గేల్ (123), వన్‌డౌన్‌లో వచ్చిన షిమ్రోన్ హెత్మియార్ (127) శతకాలతో కదం తొక్కడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన విండీస్ 50 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన యూఎఇ నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 297 పరుగులు చేసి ఓటమి పాలైంది. స్టార్ ఆటగాడు రమీజ్ షాజాద్ అద్భుత సెంచరీతో పోరాడినా జట్టును గెలిపించలేక పోయాడు. కీలక ఇన్నింగ్స్ ఆడిన రమీజ్ 107 బంతుల్లో 9ఫోర్లు, మరో 4 సిక్సర్లతో 112 పరుగులు చేశాడు. ఓపెనర్ చిరాగ్ (38), షైమాన్ అన్వర్ (64), అమీర్ ముష్తి (45) కూడా రాణించడంతో యూఎఇ విజయం కోసం చివరి వరకు పోరాడింది. అయితే విండీస్ బౌలర్లు కీలక సమయంలో పొదుపుగా బౌలింగ్ చేయడంతో యూఎఇకు ఓటమి తప్పలేదు. అంతకు ముందు టాస్ గెలిచిన విండీస్‌కు ఓపెనర్లు గేల్, ఎవిన్ లెవిస్ శుభారంభం అందించారు. ముఖ్యం గా గేల్ ప్రత్యర్థి బౌలర్లను హడలెత్తిస్తూ ముందుకు సాగాడు. ప్రారంభం నుంచే గేల్ విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. గేల్ దూకుడుగా ఆడడంతో స్కోరు వేగంగా పరిగెత్తింది. మరోవైపు సమన్వయంతో బ్యాటింగ్ చేసిన లెవిస్ 31 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ క్రమంలో తొలి వికెట్‌కు 88 పరుగులు జోడించారు. మరోవైపు తర్వాత వచ్చిన షిమ్రోన్ హెత్మియార్ అండతో గేల్ మరింత చెలరేగిపోయాడు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన గేల్ 91 బంతుల్లోనే 11 భారీ సిక్సర్లు, మరో ఏడు బౌండరీలతో 123 పరుగులు చేసి వెనుదిరిగాడు. కాగా, హెత్మియార్ కూడా కీలక ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టిన హెత్మియార్ 93 బంతుల్లో 14 ఫోర్లు, మరో నాలుగు సిక్సర్లతో 127 పరుగులు చేశాడు. చివర్లో వికెట్ కీపర్ షాయ్ హోప్ వేగంగా 35 పరుగులు సాధించాడు. దీంతో విండీస్ స్కోరు 357కు చేరింది. హెత్మియార్‌కు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది.

జింబాబ్వే ఉత్కంఠ గెలుపు

బులవాయోలో జరిగిన మరో మ్యాచ్‌లో జింబాబ్వే రెండు పరుగుల తేడాతో అఫ్గానిస్థాన్‌పై సంచలన విజయాన్ని సాధించింది. గ్రూప్–బిలో భాగంగా జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 196 పరుగులకే ఆలౌటైంది. తర్వాత స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన అఫ్గాన్‌ను జింబాబ్వే బౌలర్లు 194 పరుగులకే పరిమితం చేసి జట్టుకు సంచలన విజయాన్ని అందించారు. ఊరిస్తున్న లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన అఫ్గాన్‌కు ప్రారంభం నుంచే కష్టాలు మొదలయ్యాయి. ప్రత్యర్థి బౌలర్లు వరుసగా వికెట్లు తీస్తూ అఫ్గాన్‌ను ఒత్తిడికి గురి చేశారు. ఒకవైపు వికెట్లు పడుతున్నా రహెమత్ షా పోరాటం కొనసాగించాడు. అతనికి మహ్మద్ నబి జత కలవడంతో అఫ్గాన్ లక్ష్యం దిశగా సాగింది. వీరిద్దరూ జింబాబ్వే బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగారు. దీంతో అఫ్గాన్ గెలుపు అవకాశాలు చిగురించాయి. కాగా కుదురుగా ఆడుతున్న రహెమత్ షా (69), నబి (51) వెంటవెంటనే పెవిలియన్ చేరాడంతో అఫ్గాన్ కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయి. జింబాబ్వే బౌలర్లు వరుసగా వికెట్లు తీసి జట్టుకు సంచలన విజయాన్ని అందించారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వేను వికెట్ కీపర్ బ్రాండెన్ టైలర్ (89), సికందర్ రజా (60) ఆదుకున్నారు. మరో మ్యాచ్‌లో స్కాట్లాండ్ 4వికెట్ల తేడాతో హాంకాంగ్‌ను ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ 91 పరుగులకు ఆలౌటైంది. ఈ లక్ష్యాన్ని స్కాట్లాండ్ ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది.



Printed and published by K Sreenivas Reddy, Printed at M/s. JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, D-75 & C-52, Industrial Estate (APIE), Balanagar-500037, R.R.Dist., TELANGANA and Published from H.No.12-1-493/VA, Giriprasad Bhavan,Opp:Rajiv Swagruha Offices Complex, Bandlaguda Main Road, Nagole, R.R. Dist. and owned by M/s. Moveon Media Private Limited, **Editor: K. Sreenivas Reddy,** RNI Regn. No.TELTEL/2012/42234, Phone No/Fax:040-27655666, e-mail : editor@manatelangana.org.